తెలుగు మెఱుగులు
గ్రంథకర్త
శ్రీ వేటూరి ప్రభాకరశాస్త్రి
వెల రు 2/- తపాలాఖర్చులు 0 7 0
ఆంధ్రగ్రంథమాల,
నం.7, తంబుచెట్టివీది, మద్రాసు.

ఆంధ్రపత్రిక

"ఆంధ్రవాణి"
అభ్యుదయ వారపత్రిక
జనవరి 26-వ తేదీనుండి వెలువడును
ప్రకాశకులు వై శివశంకర్, M A
సంపాదకులు A C రెడ్డి, M A
అన్ని కేంద్రములనుండి
ఏజంట్లు కావలెను
వివరములకు శాఖాముద్రణకర్తకు వ్రాయండి,
జి టి మదరాసు

The Andhra Patrika, Madras. } Regd No M 1118 Vol. 36 No 285 WEDNESDAY 18th JANUARY 1950 వెల ఒకఅణా { Founder: K.NageswaraRao

317646

ఐక్యరాజ్యసమితి ఉపసంఘ సమావేశాలనుంచి రష్యా నిష్క్రమణ

ఈ జిప్టులో సాంఘిక అభివృద్ధికి సంస్కరణలు

పార్లమెంటులో ఫరూక్ వివరణ: త్వరలోనే సైనికశాసనం సమాప్తి:

కైరో, జనవరి 16 కొత్తగా ఎన్నికైన ఈజిప్టు శాసనసభలో ఫరూక్ రాజు ఈవేళ ప్రారంభోపన్యాసం చేసూ, నూతన వాఫడ్ ప్రభుత్వం పెట్టుకొన్న భవిష్యత్కార్యక్రమాన్ని స్థూలంగా సూచించెను పాలస్తీనా పోరాటం ఆరంభమైన వెంటనే ఈజిప్టులో "ముట్టడి పరిస్థితి" ఏర్పడినట్లుగా ప్రకటించబడింది, ఈ ముట్టడి పరిస్థితిని వెంటనే తొలగించడం అవుతుందని రాజుగారు తమ ఉపన్యాసంలో చెప్పిరి.

వాఫడ్ ప్రభుత్వం ఇదివరకే నిష్ప్రయోజనమని తలపెట్టినంతి బ్రహ్మాండమైన సామాజిక సంస్కరణల కార్యక్రమాన్ని పెట్టుకున్నదని రాజుగారి ఉపన్యాసంవల్ల విదితం అవుతున్నది.

ముట్టడి పరిస్థితి తొలగిపోయినట్లు ప్రకటిస్తూ త్వరలోనే శాసనం తయారు చేయబడుతుందనీ, ఈ లోగానే మిలిటరీ శాసనంక్రింద నిర్బంధితులైన వారినందరిని క్రమంగా విడిచిపెడుతుం అవుతుందనీ, రాజుగారు చెప్పిరి

సైతో లోయలోని ఇరు పార్శ్వాలనుండి విదేశసైన్యాలను ఖాళీచేయించి, సూయజ్ ఛత్రంక్రింద రెంటినీ ఏకీకరించడానికి నూతన ప్రభుత్వం కృతనిశ్చయమైనదని ఫరూక్ ఉద్ఘాటించెను

సూడాన్ నుండి బ్రిటిష్ సైన్యాలను ఉపసంహరింపజేయడానికి నూతన ప్రభు

(3 వ పేజీ చూడుడు)

కాశ్మీర్ యుద్ధవిరమణ సరిహద్దులు

న్యూఢిల్లీ, జనవరి 16 కాశ్మీర్ యుద్ధరంగంలోని కాల్పోరీవిభాగంలో హంబార్ నుంచి త్రుటీ వరకు యుద్ధవిరమణ పరిహద్దులను నిరయించే నిమిత్తం స్తంభాలను పాతటానికి నిశ్చయించబడినది. 12-వ తేదీన స్థానికసేనానులు కలిసి జరిపిన సమావేశంలో ఈనిర్ణయం చేయబడినది

జాతీయ చైనా ప్రతినిధులను బహిష్కరిస్తే నేగాని పాల్గొనమని ప్రకటన

ఉపగ్రహ రాజ్యాలైన జెకోస్లోవాకియా పోలెండు సభ్యుల సానుభూతి నిర్గమనం

లేక్ సక్సెస్, జనవరి 16 చైనా జాతీయప్రభుత్వ ప్రతినిధులను బహిష్కరిస్తేగాని తాము కమిటీ సమావేశాలకు హాజరుకామని చెబుతూ, రష్యన్ ప్రతినిధులు ఈవేళ ఐక్యరాజ్యసమితి తాలూకు మరోమూడు కమిటీలనుండి నిరసనగా నిష్క్రమించిరి.

మొన్న శుక్రవారంనాడు జాకోబ్ మాలిక్ ఈ అధిక్షేపణ మీదనే భద్రతామండల్రిసమావేశంలోంచి నిష్క్రమించెను చైనా జాతీయ ప్రతినిధులు ఐక్యరాజ్యసమితిలోంచి నిష్క్రమించినంతకాలం, రష్యన్లు సమితి తాలూకు వివిధ కమిటీలనుకూడా బహిష్కరించడానికి నిశ్చయించుకున్నారని ఈ కొత్త నిష్క్రమణలను బట్టి అర్థం అవుతున్నది.

రష్యన్ ప్రతినిధులు ఈ వేళ ఈ క్రింద చెప్పిన కమిటీలనుండి నిష్క్రమించిరి —

ఒకటి, ఆర్థిక సాంఘిక సమితి కౌన్సిలా కార్యక్రమసంఘం, ఈ సంఘంలోంచి జెకోస్లావాకియా కూడా సానుభూతి సూచనగా ఉపసంహరించుకున్నది

రెండు, మాతృదేశమంటూ లేని ప్రజల సమస్యలు మొదలైనవాటిని చర్చించడానికి ఏర్పడిన ఆడుహాక్ కమిటీ, ఇందులోంచి పోలెండుకూడా నిష్క్రమించింది

మూడు, అల్పసంఖ్యాకుల హక్కులు, వర్ణవివక్షత నివారణసూచి విచారణ జరుపుతున్న సబ్ కమీషను, పోలెండుకూడా నిష్క్రమించింది ఉపసమితి అధ్యక్షుణ్ణి ఉపాధ్యక్షుణ్ణి ఎన్నుకోడానికి ఈ వేళ సమావేశమైంది, రష్యా యుగోస్లావియాలు యథిచ్ఛాపూర్వకంగా సమావేశాన్ని బహిష్కరించినవి రష్యాకూ ఇటీవల మనస్పర్థలు బయలుదేరినందువల్ల యుగోస్లావియా మనసు మార్చుకొని ఉపసమితి సమావేశానికి హాజరు అవుతుందేమోనని కొందరు నిరీక్షించారు గాని అట్లా జరగలేదు ఉపసమితికి బ్రెజిల్ ప్రతినిధి డా॥ కార్నమిజ్ అధ్యక్షుడు గాను పాకిస్తాన్ ప్రతినిధి అబ్దుల్ రహీమ్ ఖాన్ ఉపాధ్యక్షుడుగాను ఎన్నుకోబడిరి

సమితిలో టాస్ కార్యాలయం మూసివేత

లేక్ సక్సెస్, జనవరి 17 రష్యా ఈ వేళ ఐక్యరాజ్య సమితిలో సంబంధాలన్నీ తెగతెంపులు చేసుకున్నది. చివరికి సోవియట్ వార్తాసంస్థ టాస్ ఆఫీసుకూడా మూసివేయబడింది

గురువారంనాడు ధర్మకర్తృత్వసంఘం అగ్రరాజ్యాల అణుశక్తిసంఘం సమావేశమాతెవి, రష్యన్ ప్రతినిధులు వాటిలోంచికూడా, తక్కిన వాటిలోంచి లాగానే, నిష్క్రమిస్తారని అందరూ అనుకుంటున్నారు

"ఖుల్నా జిల్లాను పశ్చిమ బెంగాలులో కలపాలి"

కలకత్తా, జనవరి 16 హిందువులు అధిక సంఖ్యాకులుగా వున్న ఖుల్నా జిల్లాను తూర్పు బెంగాలులో చేర్చడం అన్యాయమనీ, 1947 ఆగస్టు 14 వ తేదీన గవర్నర్ జనరలు జారీచేసిన ఉత్తర్వులో ఖుల్నా పశ్చిమబెంగాలుకే ఇవ్వబడిందనీ, కాని తర్వాత సర్ సిరిల్ రాడ్‌క్లిఫ్ తీర్పు వచ్చి ఈ ఏర్పాటును అక్రమంగా తారుమారు చేసిందనీ, కాబట్టి ఏలాగైనా ఆ జిల్లాను మళ్లీ ఇండియన్ యూనియన్‌లో కలపడానికి తగు ప్రయత్నాలు చేయవలసిందనీ, కోరూ, పదరు జిల్లాకాంగ్రెసు తాలూకు పరిహద్దుసంఘం ఉపప్రధాని వల్లభాయ్ పటేలుకు ఒక నివేదిక సమర్పించింది.

"చెన్నపట్నమే ఆంధ్రరాష్ట్ర రాజధానిగా ఉండాలి"

ప్రధానికి ప్రకాశంగారి సమాధానం. మిగతా ముగ్గురు ఆంధ్రసభ్యుల మౌనం

కేంద్రప్రభుత్వంవద్దనుంచి వార్త లేదని కుమారస్వామిరాజాగారి ప్రకటన

చెన్నపట్నం, జనవరి 17 ఆంధ్రరాష్ట్ర తాత్కాలిక రాజధాని ఏమో చెప్పవలసినదిగా విభజనసంఘంలోని ఆంధ్రసభ్యులు నలుగురకు తాము జాబులు వ్రాసితిమనియు, ఒక్క ప్రకాశంగారు మాత్రము మద్రాసే రాజధానిగా ఉండవలెనని మొదటినుంచీ వారు వాదించుచున్నదానినే ఉదహరించిరనియు, మిగతా ముగ్గురు సమాధానమివ్వలేదనియు విభజనసంఘాధ్యక్షులు, మద్రాసుప్రధాని శ్రీ పూనపాటి కుమారస్వామిరాజాగారు నేడు పత్రికా ప్రతినిధులతో మాట్లాడుచూ తెలిపిరి

కేంద్రప్రభుత్వమునుండి తమకేమియూ జాబురాలేదనియూ నేడో రేపో కేంద్రమంత్రివర్గ సమావేశముజరుగనున్నదని మాత్రమే కర్ణాకర్ణిగా తెలియవచ్చెననియు ప్రధాని తెలిపిరి.

ఆంధ్రరాష్ట్ర రాజధానిపేరు ముగ్గురు ఆంధ్రసభ్యులు శ్రీ వెంకట్రావు, గోపాలరెడ్డి, సంజీవరెడ్డిగారలు చెప్పకుండుటవారు రాష్ట్రమునకూర్చి అంతగా ఆత్రముగా లేరనివ్యాఖ్యానము చేయవచ్చునా అని ఒక తమిళ పత్రికా విలేఖరి అడుగగా "అది పరిగాదు పండిత నెహ్రూగారు ప్రధానికి ఏమి చెప్పిరో అడుగగా వారు ఫలానా అని లేదు చూలాలేదు కొడుకుపేరు ఫోమలింగం, అన్నట్లు మేము రాష్ట్రం రానప్పుడు పేరెందుకు చెప్పవలె" అని తెలిపిరి

ప్రకాశంగారి ఉత్తరము

ప్రధాని కుమారస్వామిరాజాగారు విభజన సంఘంలోని ఒక్కరు ఆంధ్రసభ్యులకు జనవరి పదవ తేదీన జాబువ్రాయుచూ జనవరి 1 వ తేదీన విభజన సంఘంలోని ఆంధ్రసభ్యులు ముగ్గురు, తమిళసభ్యులు నల్గురు చేసుకొన్న ఒప్పందం (ప్రకాశంగారి అనుమతితో) ప్రకారం, ఆంధ్రులు తమ తాత్కాలిక రాజధాని స్థానమును, హైకోర్టు, ప్రధానస్థానమును తలుపవలసి ఉన్నదనియు, విభజనసంఘంవారు గావించుకొన్న ఒప్పందమును మద్రాసు మంత్రివర్గంవారు ఖరారుచేసిరనియు, ఈ రెండు నేర్పాటు గవర్నరు జనరల్ ఉత్తర్వులో ఉపదేశించుటకు వీలుగా తాము కొద్దిరోజులలో సంప్రదించుమని భారత ప్రభుత్వమునకు వ్రాసితిమనియు, కేంద్ర మంత్రివర్గం 16, 17 తేదీలలో సమావేశం గూడుచున్నదనియు ఆలోపున తమకు సమాధానం అందునట్లు అనేర్పను తెలుపవలెనని కోరితి ఇది అత్యావశ్యకమైన విషయము గనుక వెంటనే సమాధానము

(3-వ పేజీ చూడుడు)

జనవరి 26 కు గాని ఏప్రిల్ 1 వ తేదీకి గాని రాష్ట్రమురచ్చు ఎత్తులేదన్నపుడు తమపేరు ఎందుకు చెప్పవలెనని విన్నపుంకి ఉండవచ్చు" నని ప్రధాని తెలిపిరి.

శ్రీ బెజవాడ గోపాలరెడ్డిగారిని పత్రికా ప్రతినిధులు "తాత్కాలిక రాజధానిపేరు ప్రధానికి ఏమి చెప్పితిరని అడుగగా వారు ఫలానా అని లేదు "అలంలేదు చూలంలేదు కొడుకుపేరు ఫోమలింగం, అన్నట్లు మేము రాష్ట్రం రానప్పుడు పేరెందుకు చెప్పవలె" అని తెలిపిరి

"కాశ్మీర్ పరిస్థితి తిరిగి ఏక్షణమైనా యుద్ధం ప్రజ్వలించేటట్లుగావున్నది"

ఫిలడల్ఫియా సన్మానసభలో ప్రధాని షేక్ అబ్దుల్లా ప్రకటన

ఫిల్డల్ఫియా, జనవరి 16 ఫిలడల్ఫియాలో సుప్రసిద్ధ పౌరశ్రేష్ఠులు రస్సెల్ యిబాం, ఆయన సోదరి మా రా బాం, కాశ్మీర్ ప్రధాని అబ్దుల్లాను తమ గృహమునకు రావించి సన్మానించారు యీ సన్మానమునకు గాను అబ్దుల్లా, లేక్ సక్సెస్ నుంచి ఇక్కడికి వచ్చారు సన్మానంలో అ భా పత్రికా సంపాదకుల సంఘ మాజీ కార్యదర్శి సహాని, బి కె నెహ్రూ ఆయన పరిమళిగూడా ఉన్నారు ఫిలడల్ఫియాలోని వర్తక ప్రముఖులు సుమారు రెండువందలమంది సన్మానానికి వచ్చారు

రస్సెల్ బాం, ఆయన సోదరి, అమెరికన్లకు, విదేశాలనుంచి వచ్చేవారికి మధ్య అన్యోన్య సంబంధాలు యేర్పడేటట్లు చూడవలెం తమపనిగా పెట్టుకొన్నారు సన్మాన సభలో రష్యన్, పరిష్యన్ నాట్య కార్యక్రమాలు గూడా యేర్పాటు చేయబడినవి

అబ్దుల్లా సన్మాన సభలో ప్రసంగిస్తూ తాను అమెరికా రావడం యిది రెండవ పర్యాయమని, ఇంతవరకు అమెరికన్లంటే వ్యాపారంలో ముణిగి తేలేవారని మానవ సౌహార్దం వారిలో లోపించిందనే అనుకొనే వాణ్ణికాని యిప్పుడు ఫిల్డల్ఫియా వా అభిప్రాయాన్ని మార్చివేసిందనీ, ఫిల్డల్ఫియన్లు చూపిన స్నేహసౌహార్దములు నన్ను ముగ్ధుణ్ణిచేసివైచాయనీ అన్నాడు "అమెరికన్లు, తదితర దేశాల ప్రజలు ఒకరినొకరు బాగా అర్థం చేసుకోవడం యిప్పుడు మరీ అవసరమైంది యీవిషయములో బాం, ఆయన సోదరిమణి ఉత్తమ కృషి చేస్తున్నారని చెప్పాలి," అని అబ్దుల్లా అన్నాడు

కాశ్మీర్ విషయం ప్రస్తావిస్తూ, సంస్థాన పరిస్థితి యేక్షణమైన యుద్ధం తిరిగి ప్రజ్వలించేటట్లున్నదని అన్నాడు

దేశ ఆర్థికస్థితి పై కాంగ్రెస్ కార్యవర్గచర్చ

పటేల్ నివాసంలో సభ్యులసమావేశం

న్యూఢిల్లీ, జనవరి 17 కాంగ్రెసు వర్కింగు కమిటీ నేటిఉదయం 9 గంటలకు సర్దారు వల్లభాయిపటేలు గృహంలో కాంగ్రెస్ అధ్యక్షుడు డా॥ పట్టాభి సీతారామయ్యగారి అధ్యక్షతను సమావేశమై, నూతన ఆర్థిక విధానాన్ని నిర్ణయించడానికి గాను ప్రస్తుత ఆర్థికపరిస్థితిని గురించి 8 గంటల పాటు చర్చించారు సమావేశం తిరిగి రేపు 9గంటలకు వాయిదా పడింది

సమావేశంలో పాల్గొన్నవారిలో సర్దారు పటేలు, పండిట్ నెహ్రూ, డా॥ రాజేంద్రప్రసాదు, మౌలానా ఆజాద్, శంకరరావుదేవు, దేవేశ్వర శర్మ, డా॥ పి సి ఘోష్, రఫీ అహమ్మదుకిద్వాయ్, కళా వెంకటరావు, గోపులభాయిభట్టా, జగజీవనరాం, రామసహాయి, సర్దారు ప్రతాపసింగ్, కామరాజనాడారు, ప్రారంగాగారున్నారు వర్కింగు కమిటీ సభ్యులలో నలుగురు, గోవిందవల్లభపంతు, ఎస్ కే పాటిల్, నిజలింగప్ప, శ్రీమతి సుచేతా కృపలానీగార్లు నేటి సమావేశానికి రాలేదు

బొంబాయి కార్మికమంత్రి గుల్జారీలాల్ నందా, భారతీయ రైల్వే యూనియన్ కాంగ్రెసు అధ్యక్షుడు కందూభాయి దేశాయి ప్రత్యేక ఆహ్వానాలపై వచ్చి సమావేశ చర్చలలో పాల్గొన్నారు. వర్కింగుకమిటీవారు దేశంయొక్క ఆర్థిక పరిస్థితితోబాటు దేశంలోని కార్మిక సమస్యలనుకూడా చర్చించి పై ఇద్దరు కార్మిక ప్రతినిధుల సలహాలనుకూడా తీసుకొన్నారట

సర్వోదయ ఆర్థిక ప్రణాళికా సమితివారు గాంధీ ఆదర్శాలకు అనుగుణంగా తయారుచేసి పంపించిన ఆర్థిక ప్రణాళికను పురస్కరించుకొని చర్చలు సాగినట్లు తెలుస్తున్నది

స్వవసాయంద్వారా ప్రజలకు ఆహారమూ, గృహపు మేతా, పరిశ్రమలకు ముడిపదార్థాలూ అందేలాగున్నూ, కారీరిశ్రమలద్వారా ప్రజలకు అవసరాలన్నూ, కుటుంబదార్థకు లాభాలున్నూ, గ్రామస్థులకు జీవనోపాధికరమైన వేతనాలున్నూ లభించేలాగున్నూ, వికేంద్రీకృత పరిశ్రమల ద్వారా అందరికీ పనీ, ముడిపదార్థాల వినియోగమున్నూ జరిగేలాగున్నూ ఉత్పత్తి అభివృద్ధికావడానికి అనుకూలించేటట్లుగా నూతన ఆర్థికవిధానం నిర్ణయించడానికి చర్చలు సాగినవట

రేపటి సమావేశంలో నూతన ఆర్థిక విధానంగురించి కొన్ని నిర్ణయాలుజరిగి, అనంతరం కాంగ్రెసు సంస్థప సంబంధించిన చర్చలు సాగగలవు.

ఆరబ్ రాజ్యాలకు ఆయుధాలు

బ్రిటిష్ ప్రభుత్వచర్యను సమర్థిస్తూ అమెరికా విదేశాంగమంత్రి ప్రసంగం

వాషింగ్టన్ జనవరి 16: ఇరాక్, ఈజిప్టు, జోర్డాన్‌లకు బ్రిటన్ మళ్ళీ ఆయుధాలను ఎగుమతి చేయడాన్ని, అమెరికా విదేశాంగమంత్రి డీన్ ఎచిసన్ సమర్థించాడు అమెరికా విదేశాంగ కార్యాలయానికి యింతవరకూ అందిన సమాచారాన్ని బట్టి, పాలస్తీనాలో మళ్ళీ యుద్ధం ప్రారంభించడానికి, ఎవరూ తీవ్ర ప్రయత్నాలు చేస్తున్నట్లు లేదని ఎచిసన్ తెలియజేశాడు.

యుద్ధప్రయత్నాలు మళ్ళీ ప్రారంభమైనట్లు సమాచార మేదైనా వస్తే ఐక్యరాజ్య సమితిలోనూ బయటగూడా అమెరికా తన పలుకుబడినంతా ఉపయోగించి యుద్ధం ప్రజ్వలించకుండా చేయుటకు వెంటనే పూనుకొంటుంది అని ఎచిసన్ ప్రకటించాడు

బ్రిటన్, అరబ్ రాజ్యాలకు ఆయుధాలను ఎగుమతి చేస్తున్న ఫలితంగా, ఇజ్రాయిల్ మళ్ళీ దండయాత్ర ప్రారంభం కావచ్చునని, యుద్ధంవల్ల సంభవించే గందరగోళాన్ని అవకాశంగా తీసుకొని కమ్యూనిస్టులు మరీ తబపడతారని సందేహం వెల్లడిస్తూ జాకోబ్ జెట్స్ గత డిసెంబర్‌లో ఎచిసన్‌కు లేఖ వ్రాశాడు ఆలేఖకు ఎచిసన్ పైవిధంగా సమాధానం వ్రాశాడు అరబ్ రాజ్యాలకు ఆయుధాల ఎగుమతిపై ఉన్న ఆంక్షలు గత ఆగస్టులో భద్రతామండలి తొలగించింది గనుక ఇరాక్, ఈజిప్టు జోర్డాన్‌లకు, బ్రిటన్ దొలగచాటుగా యేమీ ఆయుధాలను ఎగుమతి చేయడంలేదని ఎచిసన్ అన్నాడు

మధ్యప్రాచ్య అరబ్ రాజ్యాలలో కొందరు వాయవులను యుద్ధానికి అనుకూలంగా చేస్తున్న ప్రకటన తమ దేశీయులకు తృప్తి పరచుట కుద్దేశింపబడిన వేనని, అందువల్ల రేడియోవ్యాళ్ళ కితలు వ్యక్తులుచేసే ప్రకటనలను యుద్ధ సన్నాహాలుగా అర్థం చేసుకోగూడదని, అమెరికా విదేశాంగ మంత్రి చెప్పా

"అమెరికన్లు, తదితర దేశాల ప్రజలు ఒకరినొకరు బాగా అర్థం చేసుకోవడం యిప్పుడు మరీ అవసరమైంది యీవిషయములో బాం, ఆయన సోదరిమణి ఉత్తమ కృషి చేస్తున్నారని చెప్పాలి," అని అబ్దుల్లా అన్నాడు

భారత రిపబ్లిక్ అవతరణ సందర్భంలో ఖైదీల శిక్షతగ్గింపు

బొంబాయి గవర్నరు ఉత్తరువు

బొంబాయి, జనవరి 16 జనవరి 26 న రిపబ్లిక్ అవతరణ జరిగే సందర్భంలో బొంబాయిలోని ఖైదీల శిక్షలు తగ్గిస్తూ బొంబాయి గవర్నరు ఉత్తరువుచేశారు ఈ ఉత్తరువు డిటెన్యూలకు వర్తించదు గాని, మహాత్మాగాంధీ హత్య అనంతరం అల్లరులు చేసినవారికి వర్తిస్తుంది

జైలుశిక్షలు ఈ కింది విధంగా తగ్గిందడుతవి

1 ఆరు నెలలుగాని అంతకంటె తక్కువగాని విధించబడిన వారి శిక్ష 15 రోజులు తగ్గించబడుతుంది

2 ఆరు నెలలు మొదలు 2 ఏళ్లవరకూ శిక్షగల వారికి 30 రోజులు తగ్గించబడుతుంది

3 రెండేళ్లు మొదలు 5 ఏళ్లవరకూ శిక్షలు గలవారికి 45 రోజులు తగ్గింపబడుతుంది

ఈ తగ్గింపుల ననుసరించి జనవరి 26-31 తేదీలమధ్య విడుదల అయే వారంతా 26 ఉదయం విడుదల చేయబడతారు

చాంగ్‌కైషేక్‌తో డా॥ జీసస్ చర్చ

అమెరికా సహాయం అవసరమని అభ్యర్థన

తైపే (ఫార్మోజా), జనవరి 16 — అమెరికా సంచార రాయబారి డా॥జీసస్ నేడిక్కడ గంట్నరసేపు చాంగ్‌కైషేక్‌తో సంప్రదింపులు జరిపాడు వారు సంప్రదించిన విషయం బయటపెట్టలేదు కాని, చాంగ్ తమ ప్రస్తుతస్థితిని వివరించి, కమ్యూనిస్టులను ప్రతిఘటించటంలో అమెరికా తోడ్పడవలసినదని కోరినట్లు తెలుస్తున్నది



కేశవర్ధని అ. 14, షాంపూ అ. 14 అందఱు డీలర్లవద్ద అమ్మబడును.
కేశ కెమికల్ ఇండియా కెమికల్స్, క్రాఫర్డ్ రోడ్, కోయంబత్తూరు వ్రాయండి

గంటల పంచాంగం

విరోధి నం॥ పుష్య బ॥ అమా॥
1950 సం॥ జనవరి 18 బుధవారం
బు॥అమా॥ ప 1-33 ఉ॥పా రా11-14 వర్జ్యం ఉ 7-36 ల 9-10 కు.

మాఘమాసము

శు॥ ప్రథమ జనవరి 19 గురువారం
సు॥ ప్రథమ ప12-39 త్ర రా 11-12వర్జ్యం రా 3-18 ల 4-56 కు.

ఆంధ్రపత్రిక
విరోధి నం॥ పుష్య బ॥ అమా॥
బుధవారం

కాంగ్రెస్‌వాదులలో స్పర్ధలు

నిర్మొహమాటముగ, అసలు విషయమును హృదయమునకు హత్తుకొనునట్లు చెప్పుటలో సర్దార్ వల్లభాయ్ పటేల్ అద్వితీయుడు. రోగ లక్షణముల గ్రహించి తగిన ఔషధమును నిర్ణయించుటలో ఉప ప్రధానమంత్రి బహు ఘటికుడు. కనుక నేపశ్చిమ బెంగాల్ దుస్థితికి అంతకు కలకత్తా సంక్షోభమే కారణమని తెలిపి కాంగ్రెసువాదులందరు తమ స్పర్ధలను దిగమ్రింగుకొని అరాచక శక్తులను ఐకమత్యముతో ప్రతిఘటింపవలెనని హెచ్చరించిరి. ప్రజలు, కాంగ్రెసు వాదులుకూడ నాయకులపై ఒత్తిడితెచ్చి వారందరు ఏకమగునట్లు చూడవలెనని ఉద్బోధించిరి. కాంగ్రెసు నాయకులు తమ వైషమ్యములను విస్మరింపకున్న కాంగ్రెసు అధిష్ఠాన వర్గమే జోక్యము కల్గించుకొనవలసి వచ్చునని కూడ సర్దార్ పటేల్ హెచ్చరించి యుండిరి.

ఈ హెచ్చరికను, ఉద్బోధలను ఒక్క పశ్చిమబెంగాల్ ప్రజలు, కాంగ్రెసు నాయకులేగాక అన్ని ప్రాంతముల ప్రజలు గమనింపవలసి యుండును. సర్దార్ పటేల్ సలహాను అనుసరించి కాంగ్రెసు నాయకులు వ్యక్తిగత వైషమ్యములకు స్వస్తి చెప్పి తమ యావచ్ఛక్తిని అరాచకశక్తుల నిర్మూలన మునకే వినియోగింపవలసి యుండును.

ప్రజలకు నాయకత్వము వహించి వెనుకటి త్యాగముల ఫలితముగ లభించిన రాజకీయ స్వాతంత్ర్యమును సుస్థిరము చేసుకొని ఆర్థిక సాంఘిక స్వాతంత్ర్య సముపార్జనకు సాధనగ వినియోగించవలసిన కాంగ్రెసు, అసలు లక్ష్యమును విస్మరించి అంతఃకలహముల కాహుతియైన, దేశవ్యాప్త అరాచకము తప్పదు. తిరిగి బానిసత్వము తథ్యము.

కాంగ్రెసులో "అధికార, అనధికార" పక్షములు ఏర్పడి పరస్పరము కలహించు చుండుటవలన, పరిపాలన సామర్థ్యము చెడుటేగాక, అరాచక శక్తుల విజృంభణకు అనుకూలమైన పరిస్థితులు ఏర్పడుచున్నవి. సకాలములో తగిన చర్యలను తీసుకొనకపోయిన, ఆంధ్రకూడ పశ్చిమ బెంగాల్ దారినే అనుసరింపవలసి వచ్చును. ఈ రాష్ట్రమున కాంగ్రెసు స్పర్ధలు ఎంత తీవ్రమైనవో ప్రతి స్వల్పవిషయము పైనను, రేగుచున్న వాదప్రతివాదములు, అందుపై కాంగ్రెసు అధిష్ఠాన వర్గము వద్దకు నడుచుచున్న రాయబారములు స్పష్టముచేయుచున్నవి. ఎవరిది తప్పు అని నిర్ణయించుటవలన రాగల ప్రయోజనములు శూన్యమేగాక స్పర్ధలు తీవ్రతరము కాగలవు. కాంగ్రెసు వాదులు యావన్మందీ అయిదు సంవత్సరముల పర్యంతము ఒక అవహార ఒడంబడికను కుదుర్చుకొని, కాంగ్రెసు ప్రతిష్ఠను నిలుపుటకు దేశైక్యతను సాధించుటకు, తద్వారా అరాచక శక్తులను అణచివేయుటకు దీక్షా బద్ధులు కావలసియుండును. దీనిని సాధించుటకు కాంగ్రెసు అధిష్ఠానవర్గమే శీఘ్రముగ పూనుకొనుట అవసరము. నిన్న సమావేశమైన కాంగ్రెసు కార్యవర్గ మీ విషయమును విచారించి సత్వర పరిష్కార మార్గమును నిర్దేశించునని ఆశించుచున్నాము.

రాయలసీమ 'నాయకుల' రాయబారం

రాయలసీమ జిల్లాలను ఆంధ్ర రాష్ట్రమున చేర్చరాదను 'ఆందోళన' నేటిది గాదు. రెండు దశాబ్దముల క్రితము మద్రాసు కౌన్సిల్ నందు ఆంధ్రరాష్ట్ర నిర్మాణము విషయమై తీర్మానము చర్చకు రాగా, స్వర్గీయబొల్లినిమునుస్వామి నాయుడుగారు ఆ రాష్ట్రమునుండి రాయలసీమ అనబడు జిల్లాలను వేరు చేయవలెనని ఆ తీర్మానమునకు ఒక సవరణను ప్రతిపాదించిరి. ఆ సవరణకు అనుకూలముగ మూడు వోట్లకంటె ఎక్కువ వచ్చియుండలేదు.

రాయలసీమ ప్రాంతమును ఆంధ్రరాష్ట్రములో చేర్చరాదను "ఉద్యమము"నకు ఎంత బలమున్నదో ఈ ఒక్క సంఘటన స్పష్టము చేయును. అప్పటినుండియు కొందరు రాయలసీమ 'నాయకులు' ఈప్రతీప విధానమునే అనుసరించుచుండిరి. ప్రజలకు వీరి ప్రసంగముల ఫలితముగ ఎట్టి అపోహలు కలుగకుండుటకుగాను, కాంగ్రెసు ముస్లింల తృప్తిపరచుటకు ప్రత్యేక నియోజకవర్గములను, సాంఘికపరిష్కారమును ఆమోదించినట్లే, సర్కారునాయకులు శ్రీ బాగ్ ఒడంబడికను ప్రసాదించిరి.

అయినను ఈ ఆందోళన ఆగలేదు. కాని ప్రజలలో మాత్రము వీరి ఆందోళనకెట్టి ప్రభావము లేకుండపోయెను. తిరిగి కొందరు "నాయకులు" ప్రధానమంత్రి వద్దకు రాయబారము వెళ్ళి రాయలసీమ జిల్లాలు ఆంధ్రరాష్ట్రములో చేర్చరాదని చెప్పుకొనిరి. రాయలసీమ ప్రత్యేక రాష్ట్రముగ అవతరించిన, ఆ రాష్ట్రమునకు అనంతపురము రాజధానిగ ఏర్పడినకోస్తాంధ్రులేగాక అఖిలాంధ్రము సంతోషించును. రాయలసీమ కళాశాలలు ఆంధ్రవిశ్వకళాపరిషత్తునందు చేరనందువలన ఆ పరిషత్తు ప్రతిష్ఠ తగ్గలేదు. అభివృద్ధికి అంత రాయములు ఏర్పడలేదు. ఆంధ్ర రాష్ట్రము విషయమునను అంతె.

చెన్నరాష్ట్రమునం దుండుటవలన తమస్థితి నాణ్యముగ నుండునని రాయలసీమ స్వర్గధామము కాగలదని ఈ నాయకులు భావించిన, ఇటీవల శ్రీ ఓమండూరు రామస్వామిరెడ్డియార్ గారుచేసిన ప్రకటన అట్టి ఆడియాశలకు నిరాధారమైన నమ్మకములకు రాయలసీమ ప్రజలు బానిసలుగారు. ఆంధ్రజిల్లాలు — రాయలసీమ ఎప్పుడూ తరుగుప్రాంతమే — వేరగుటవలన చెన్నరాష్ట్రము తరుగు ప్రాంతమగునని, కేరళ, కర్నాటక జిల్లాలు విడిపోవుదరకు ఈ తరుగును భర్తీచేయుటకు ఇతర వర్పాట్లు జరుగవలెనని వారుకోరిరి. రాయలసీమవారు ఉత్సాహపడినను చెన్నరాష్ట్రమువారు ఈజిల్లాలను తమ రాష్ట్రములో చేర్చుకొనుటకు ఎన్నటికిని ఇష్టపడరు. తుంగభద్ర ప్రాజెక్టు విషయములో చెన్నరాష్ట్ర ప్రభుత్వ విధానమును గమనించిన రాయలసీమవారిపై వీరికి నవతి తల్లి ప్రేమ కూడ లేదని స్పష్టమగును. ఇట్టి రాయబారములవలన ఆంధ్రరాష్ట్ర ఉద్యమమునకుగాక రాయలసీమ జిల్లాలకే ఎక్కువ ప్రమాదముండును. రాయలసీమ ప్రజలు ఈవిషయమును గ్రహించి తమ నాయకులు ఈ ప్రతీప విధానమునుండి విరమించునట్లు చేయవలసియున్నది. కేంద్ర ప్రభుత్వముకూడ ఈ రాయబారమునకు విలువ నిచ్చుటకు ముందు ఇందు పాల్గొన్న నాయకుల ప్రాతినిధ్య మెంతయను విషయమును కూడ విచారింపవలెనని కోరుచున్నాము.

"రాయలసీమను ఆంధ్ర రాష్ట్రంలో చేర్చవద్దు"

న్యూఢిల్లీ, జనవరి 16: రాయలసీమ మహాసభాధ్యక్షుడు సి. నరసింహారెడ్డిగారి ఆధ్వర్యాన మహాసభ సభ్యులు నలుగురు నేడు భారత ప్రధాని నెహ్రూను సందర్శించి ఆంధ్రరాష్ట్రం వాయిదా వేయమనీ, కనీసం రాయలసీమను ఆంధ్రరాష్ట్రంలో చేర్చవద్దనీ విజ్ఞాపన చేశారు పైనలు గుర్తిలో ఆర్. సూర్యనారాయణరావు (ఎం. ఎల్. సి. మద్రాసు) కూడా ఉన్నారు.

ఆంధ్రరాష్ట్రం చాలా లోటు రాష్ట్రమనీ, దానిని ప్రత్యేకించడం రాయలసీమకు ప్రమాదకరమనీ, అందువలే రాష్ట్రం ఏర్పరచరాదనీ, ఏర్పరిచే యెడల రాయలసీమను మిగిలిన మద్రాసు రాష్ట్రంతో చేర్చాలనీ వీరన్నారు. వీరు యితర కేంద్ర మంత్రులనూ, ఉపప్రధానినీకూడా చూస్తారట.

చిట్టివలస ఫాక్టరీ తగవు పరిష్కారం

మదరాసు, జనవరి 16: ప్రభుత్వంవారు యిట్లు ప్రకటించిరి:—చిట్టివలస సెల్లీ మర్ల జనుము మిల్లుల (విశాఖజిల్లా) తగవు విచారించిన పరిష్కర్త యీ దిగువరీతి తీర్పు చెప్పెను:—

ఉద్యోగులయూనియన్లు యజమానులు గుర్తించు విషయమున ప్రేక్షుయూనియను అమెండుమెంటు ఆక్టులో స్పష్టంగా తెలుపబడినందున పరిష్కర్త వేరే చెప్పవలసిందేమీలేదు. స్టోర్సు హెడుసుబస్తా వెంకటరావును దిగువపనికి దించుటగూర్చి పరిష్కర్తజోక్యం కలిగించుకోలేదు. సర్వీసుకాలం, అపెండెక్సు, సమర్థత, సత్ప్రవర్తన మున్నగువాటిని గమనించి ప్రమోషన్లు నిర్ణయించవలెను. ఉద్యోగుల నివాసముల మరమ్మత్తులు యజమానులు చేయించాలి. బోనీవారి మానేజిమెంటులో నున్నపుడు సర్వీసుకూడా ప్రమోషనులకు అర్హతగ గమనించాలి. 1947 లో జీతాల పెంపకం కోర వీలులేదు. 1948 ఏప్రిలు 1 నుండి, 1949 లో గూడ 5% ఎక్కువ జీతం యివ్వాలి. ఆదివారాలుగాని యితర సెలవురోజులు కాని పనిచేయించినచో అదనం జీతమయినా యివ్వాలి. లేదా వచ్చే వారంలోగా ఒకదినం సెలవైనా యివ్వాలి. వారానికి 48 గంటలు మించి పనిచేస్తే డబ్బుయివ్వాలి. పింఛనులు లేవు. కాని పనినుండి విరమించినపుడు ప్రావిడెంటు ఫండులో కట్టనివారందరికి సర్వీసునుబట్టి గ్రాట్యుయిటీ యివ్వాలి. ఆరు నెలలు వరుసగా పనిచేయువారందరు ప్రావిడెంటు ఫండులో చేరుట కర్హులు. 10 దినములు జబ్బుకి సెలవు. 10 దినములు కాజువలు సెలవు (జీతం లేకుండా) యివ్వవలెను యీ 22-12-0 కటువుభత్యం అందరికి యివ్వాలి. ప్రస్తుత పరిస్థితులలో బోనసు లేదు. ఈ నిర్ణయం రెండు పార్టీలకు ఒకయేడాదివరకు వర్తించును.

గుంటూరుజిల్లా కాంగ్రెస్ అర్హతా సభ్యత్వ జాబితాలు

తెనాలి, జనవరి 16: గుంటూరుజిల్లా కాంగ్రెస్ అర్హతా సభ్యత్వ జాబితాలు తయారుచేసి తెనాలిలోని ప్రధాన కార్యాలయంలోను, గుంటూరులోని శాఖా కార్యాలయంలోను అట్టి పెట్టనైనదని వాటి నకళ్ళను రాష్ట్రశాఖా పట్టణ కాంగ్రెస్ సంఘాల కార్యాలయములకు పంపబడినదని ఆక్షేపణలు తెలుపదలచినవారు ఆయా కార్యాలయాలలో చూచి తెలుపుకొన వచ్చునని కార్యదర్శి వీరారెడ్డిగారు వ్రాసిరి.

"వ్యవసాయదారుని బాగుచేయాలి"

జే. సి. కుమారప్పగారి షట్పూత్ర ప్రణాళిక

ఢిల్లీ, జనవరి 16: అఖిలభారత గ్రామ పరిశ్రమల సంఘాధ్యక్షులు ప్రొఫెసరు జే. సి. కుమారప్పగారు వార్ధానుండి యీ క్రింది రీతిగా ఒక ప్రకటన చేసిరి. దేశములోని ప్రస్తుత ఆర్థిక పరిస్థితిని బాగుచేయవలసియున్నది. ప్రజాసామాన్యముయొక్క క్షేమలాభములనే మున్ముందుగా మనము గమనించవలెను. అదియే మన స్వరాజ్యముయొక్క ప్రధాన లక్ష్యము. ప్రజలలో ఏర్పడిన అసంతుష్టిని తొలగించి సంతుష్టిని కలుగజేయుటకై యీ క్రింద సూచింపబడిన ఆరు అంశములను ముఖ్యముగా గమనించి అమలుపరచవలెను. (1) భూమిని ప్రత్యక్షంగా దున్ని సాగుచేయుచున్న వాని అధీనములోనే భూమి యుండవలెను. ఆ విధమైన మార్పుచేసిన యెడలనే దేశములో విప్లవము ఘోరముగా ప్రజ్వలింపకయుండును. వ్యవసాయ భూములు పెట్టుబడిదారులకు వ్యాపారలాభము కొరకైన ఆస్తిగా నుండరాదు. వ్యవసాయదారునకు సహాయము చేయుటలో గవర్నమెంటు కూడా తోడ్పడవలెను. వ్యవసాయం కొరకు నీటిపారుదల సౌకర్యములను కలుగజేయవలెను. పేద జనసామాన్యానికి ఏవి ఆహారధాన్యములో అట్టి ధాన్యములనే పైరుచేయునట్లుగా పైరులను నిబంధించి నిగ్రహించవలెను. రైతులకు కావలసిన ద్రవ్యసహాయమును పెట్టుబడిని గవర్నమెంటు యివ్వవలెను. మంచి విత్తనములను సప్లయిచేయవలెను. ఈ విధమైన సహాయములను రైతులకు గవర్నమెంటు చేయనియెడల, సరియైన ధాన్య సేకరణ కూడా జరుగజాలదు. (2) ప్రజల ముఖ్యజీవితావసరములు ప్రజల స్వయంకృషివల్లనే ఉత్పత్తియై ప్రజలకు సప్లయి కావలెను. గ్రామాలలో ప్రజలచే తయారు చేయబడు సరకులను గవర్నమెంటు కూడా ఆదరించవలెను. ఖద్దరువస్త్రము చేతితో చేసిన కాగితము, వ్రాతపరికరములు, ఆఫీసు సామానులు ఇటువంటి సామానులు గ్రామస్థుల గృహపరిశ్రమలవల్ల తయారు చేయబడగలవు.

(3) గ్రామపరిశ్రమలకు చేయూతనొసంగుటకై భారీప్రమాణంగా సామగ్రులను తయారు చేయుగల పెద్దపరిశ్రమలను నెలకొల్పవలెను.

(4) ఏవిధమైన సరకు విరివిగా సప్లయి అగుటలేదో అట్టి సరకును ఆ ప్రాంతం నుండి మరొక ప్రాంతానికి రవాణా కానివ్వరాదు. దేశములోని ఆయాప్రాంతములను ఆయాసరకుల సప్లయి విషయములో స్వయంసమర్థము చేయవలెను.

(5) దేశములో బహుప్రయోజన సహకార సంఘములను ఏర్పాటుచేయవలెను. ఆయా స్థానిక ప్రాంతీయ వ్యాపారమంతయును యీ సకలార్థ సహకారసంఘముల ద్వారా జరుగవలెను సరకులను బదిలీగా మార్పుకొనుచు పరటా వ్యాపారము ఎక్కువగా సాగింపవలెను. ఇందుమూలంగా దేశములోని ద్రవ్యోల్బణము చాలా పరకు తగ్గగలదు. కొంత పరటావ్యాపారం కొంత నగదువ్యాపారం మిశ్రమంగా సాగించవచ్చును.

(6) సైనికశాఖ ఖర్చును చాలావరకు తగ్గించవచ్చును. పటాలములలో పని చేయువారందరును వ్యవసాయపు పనులు సాగెడి కాలములో వ్యవసాయ కార్యములందు నిమగ్నులై యుండవలెను. పటాలములకు వలయు ఆహారధాన్యములను వారి వినియోగమునకు వలయు యితర వస్తువులను అనేకము వారు ఉత్పత్తి చేయుచుండవలెను.

మనకుగల విదేశీ ద్రవ్యనిధి, విదేశీ సరకులను విరివిగా తెప్పించుకొనుచుండుటవల్ల హరించిపోవుచున్నది కాబట్టి మనకు కావలసిన వస్తుసామగ్రులను మన దేశములోనే సమృద్ధిగా ఉత్పత్తిచేయవలెను. విదేశీ సరకుల దిగుమతులను తగ్గించవలెను. ప్రజాసామాన్యమునకు అత్యావసరములైన సరకులుగాక తదితరములైన సరకులను ముఖ్యంగా తగ్గించవలెను. మన వస్తుసంపత్తిమీదనే మనము ఎక్కువగా ఆధారపడవలెను గాని బయటి దేశాల సహాయంమీద ఆధారపడరాదు.

రాష్ట్ర ఆర్థికమంత్రుల సమావేశం

18 వ తేదీన జరిగే సూచన

న్యూఢిల్లీ, జనవరి 16: రాబడిపన్నుల కేంద్రానికీ, రాష్ట్రాలకూ పంచే వాటాలను మార్పుచేసే విషయమై ఆలోచించటానికి రాష్ట్రఆర్థికమంత్రులు 18 వ తేదీన చింతామణి దేశముఖ్ అధ్యక్షతన సమావేశమవుతారని తెలుస్తున్నది. ఈ పంపిణీ వాటాలను లోగడ ఓటోనీమెయర్ అనే నిపుణుడుకూడా సూచించిన పద్ధతిలో ఇప్పటివరకూ అమలు జరుగుతున్నారు.

రాబడిపన్ను వాటాల విషయమై చాలావరకు అన్ని రాష్ట్రప్రభుత్వాలు తమ అభిప్రాయములను కేంద్రానికి తెలియజేసి ఉన్నవి.

ఇండియా పాకిస్తాన్ విభేదాలు

కొలంబోసభ చర్చలపై పాక్. ప్రతినిధివ్యాఖ్య

కొలంబో, జనవరి 16: "ఇండియా, పాకిస్తాన్‌ల మధ్య ఉన్న వివాదాలవల్ల కామన్వెల్తు విదేశాంగ మంత్రుల సమావేశ కార్యక్రమానికేమీ ఆటంకం కలగలేదు కాని, సమావేశ నిర్ణయాలమీద మాత్రం వాటి ప్రభావం కనిపించింది. తమ తమ ప్రజల జీవిత పరిస్థితులను అభివృద్ధి చేసుకొనుటనుకై ఆజేశాలు నిధులు గించవలసిన సంపదను ఈ వివాదాలవల్ల అన్యథా ఉపయోగించబడుతున్నవి" అని పాకిస్తాన్ ఆర్థికమంత్రి గులాం మహమ్మద్ నే డిక్కడ పత్రికా విలేఖరులతో ప్రసంగిస్తూ వ్యాఖ్యానించాడు.

కాశ్మీర్ సమస్యమీద వ్యాఖ్యానించటానికి తాడు నిరాకరించాడు కాని ఈ విధంగామాత్రం ప్రకటించాడు: ఆ విషయములో పాకిస్తాన్ సకారణంగానూ, శాంతియుతంగానూ వ్యవహరించటానికి సిద్ధముగా ఉన్నది. 'పరిష్కారాన్ని ఆలస్యము చేయాలని మేము కోరటం లేదు. జనవాక్య నిర్వహణ జరగాలనీ, ప్రజలంతా కలిసి ప్రజాస్వామిక పద్ధతిలో సమస్యను పరిష్కరించుకోవాలనీ మేము చెప్పిన అంశాలనే ఇప్పుడుకూడా బలపరుస్తున్నాము."

ద్రవ్య విమూల్యకరణ

స్టర్లింగ్ ప్రాంత ద్రవ్య విమూల్యకరణనుగురించి ప్రస్తావిస్తూ అతడీ విధంగా అన్నాడు.

"నలుగురు స్నేహితులు కలిసి చేపల కూర తింటారనుకోండి. అందులో ముగ్గురికి కడుపునొప్పి వస్తే, నాలుగో వాడుకూడా ఆకుదం తాగవలసిందేనా?

పాకిస్తాన్ చేతకూడా ద్రవ్య విమూల్యకరణాన్ని చేయించాలన్న ప్రసక్తి కొలంబో కామన్వెల్తు సమావేశంలో రాలేదు"

కాందిశీకుల ఆస్తులు, నదీజలాల పంపకం మొదలైన విషయాల్లో పరిష్కారం కుదరాలని ఇండియా కోరేట్లయితే పాకిస్తాన్‌తో సహకరించాలని అతడు అన్నాడు. ఇండియా, పాకిస్తాన్‌ల ప్రధానులు కలుసుకుంటే పరిష్కారమయే అవకాశం ఉండదా అని అడగ్గా, 'ఏసహాదాలో ఉన్నవారు కలుసుకున్నా పరిష్కారాపేక్ష అవసరం" అని జవాబిచ్చాడు.

తూర్పు పాకిస్తాన్‌లో రైళ్ల నిలుపుదల

బొగ్గు కొరత ఫలితం

కలకత్తా జనవరి 16: బొగ్గు కొరత కారణంగా తూర్పుబెంగాలు ప్రభుత్వం కొన్ని రైళ్ళను మరికొంత కాలం ఆపివేయటానికి నిర్ణయించింది. తూర్పు ఇండియా రైల్వేశాఖతో కలిసి పాసింజరు బండ్లను నాలుగింటిని ఆపివేశారు. ఇవి: నార్త్ బెంగాల్ ఎక్స్‌ప్రెస్, పార్వతీపూర్ ఎక్స్‌ప్రెస్, ఖాల్నా పాసెంజర్, ఇషూర్దీ పాసెంజర్ రైళ్లు. మెయిలు బండ్లు మాత్రం యథాతథంగా నడుస్తున్నవి.

ఈ రైళ్లను ఇలా నిలుపు చేయటంలో గల కారణమేమిటని, తూర్పు ఇండియా రైల్వే అధికారులు తూర్పు బెంగాలు రైల్వే అధికారులను అడిగారు. చిట్టగాంగులోని తూర్పు బెంగాలు రైల్వే అధికారులు త్రీవమైన బొగ్గు కొరత యేర్పడిన కారణంగా ఇలా చేయవలసి వచ్చిందని తెలియజేశారు.

గవర్నరుల అలవెన్సులు

జనవరి 1 వ తేదీనుంచి కొత్త ఆర్డరు అమలు

ఢిల్లీ, జనవరి 16: గవర్నరులకు ఇవ్వబడే అల్లవెన్సులకు 1936 సం॥ ఆర్డరు ఇంతవరకు వర్తిస్తున్నది. కాని, యీ ఆర్డరు యిప్పుడు రద్దుచేయబడినది. దాని స్థానే 1950 సం॥ కొత్త ఆర్డరు గవర్నరు జనరలుచే జారీచేయబడినది. ఈ ఆర్డరు 1950 జనవరి 1 వ తేదీనుండియు అమలులోనికి వచ్చినదగును. ఈ ఆర్డరు ఇండియా గజెట్టు అసాధారణ సంచికయందు నేడు యీ క్రిందిరీతిగా ప్రకటింపబడెను.

(1) గవర్నరుగాని, ఆక్టింగు గవర్నరుగాని తన గవర్నరు ఉద్యోగమునకు సంబంధించినంతవరకు తాను, తన కుటుంబముతోను, పరివారంతోను ప్రయాణంచేసినప్పుడును, ఉద్యోగమునుండి విరమించి తిరిగి తన పూర్వ నివాస స్థానమునకు చేరుటకై ప్రయాణం చేసినప్పుడును అట్టి ప్రయాణపుఖర్చులు అతనికి ఇవ్వబడును.

(2) యీ దిగువ ఖర్చులు గవర్నరుకు మాత్రమే యివ్వబడును. ఆక్టింగు గవర్నరుకు యివ్వబడవు.

(1) సామగ్రుల నిమిత్తము రూ1,600 (2) గవర్నరుకు కావలసిన మోటారు కారుల నిమిత్తము ఖర్చు చేయుటకై గవర్నరు జనరలు అప్పుడప్పుడు నిర్ణయించెడి మొత్తములు.

గవర్నరు ఉద్యోగంలో ఉన్నంతకాలము అద్దెలేకుండా అధికారిత్వ అతిథి నివాసమునకై ఏర్పాటు చేయబడిన భవనములను, రైల్వే శకటములను, నావలను, విమానములను, మోటారు కార్లను ఉపయోగించుకొనవచ్చును. వాటి ఉపయోగం నిమిత్తం వాటి మరమ్మతులు వగైరాల నిమిత్తము ఏవిధమైన ఖర్చులు అతడు భరించ నక్కరలేదు. గవర్నరు తాను అధికారిత్వ నివాసముండెడి భవనములోని సామగ్రులను మేజా సామానులను వేనసైనను తిరిగి ఏర్పాటు చేసికొనవలసి యుండేయెడల అట్టివానికై కావలసిన ఖర్చులు యివ్వబడును. కాని గవర్నరుకు యివ్వబడే యావత్తుమొత్తము యీ ఆర్డరులోని మొదటి షెడ్యూలులోని మూడవ కాలమునందు చెప్పబడిన గరిష్ట మొత్తమునుమించి యుండరాదు.

అయితే ఏ గవర్నరు అయినను అయిదు సంవత్సరాల వరకు తన హోదాలో లేనప్పుడున్నూ, అతనిస్థానే మరొక గవర్నరు సదరు ఆయా డేండ్లి గవులుపలసే నియమింపబడినప్పుడున్నూ, పూర్వపుగవర్నరు అధికారం వహించియుండినతేకాలమునకు గాక మిగతాయుండిన కాలమునకు కొత్త గవర్నరు ఎంత గరిష్ఠ పరిమితివరకు ద్రవ్యము ఖర్చుచేసికొనవచ్చునో గవర్నరు జనరలు ఒక స్పెషలు ఆర్డరుద్వారా నిర్ధారణ చేయును.

గవర్నరు తన అధికార ధర్మములను సరియైన గౌరవ మర్యాదలతో సుకరముగా నిర్వర్తింపగల్గుటకై ఆయారాష్ట్రపు రెవిన్యూలోనుండి యీ ఆర్డరు యొక్క షెడ్యూలులో చెప్పబడిన గరిష్ఠ మొత్తమునకు మించని మొత్తమును అతనికి రాష్ట్రీయప్రభుత్వం చెల్లింపవలెను (బి) అతను నివాసముండెడి భవనములకు ప్రత్యేక రైల్వేశకటములకు, నావలకు, విమానాలకు రాష్ట్రీయప్రభుత్వపు అదాయములో నుండి వెచ్చించవలెను. అయితే, గవర్నరు కొరకై పెర్సోను పద్దులక్రింద వెచ్చింపబడదగిన మొత్తములను ఒకపద్దులోనుండి ఇంకొకపద్దులోనికి గవర్నరు జనరలు రెండుక్క అనుమతితోగ వర్నరుమార్పించుకొనవచ్చును. అయితే, షెడ్యూలులోని రెండవ కాలమునందు చెప్పబడిన గరిష్ట మొత్తమునకు మించియుండరాదు. అయితే, 9 వ కాలములో చెప్పబడిన గరిష్టమొత్తమునకు మించినమొత్తమును ఏ సంవత్సరంలోనైనను ఖర్చుచేయుటయెడల కొరతపడియున్న మొత్తములు తరువాత సంవత్సరముల లెక్కలోనికి చేర్చుకొని ఖర్చుచేయవీలులేదు.

కాని, ఏ సంవత్సరములోనైనను కరువుబత్తెము (ధరలగిరాకీకల్ల) హెచ్చింపబడినయెడలగాని తగ్గింపబడినయెడలగాని తదనుసారముగా షెడ్యూలులోని ఏ పద్దుక్రింద నైనను చెప్పబడిన గరిష్టమొత్తము హెచ్చింపబడినట్లుగాను, తగ్గింపబడినట్లుగాను ఎంచవలెను.

(1) గవర్నరు రెంటుక్క సెలవుదినముల అల్లవెన్సు మాసము 1-కి రు. 2,750 లుగా నుండును.

(2) ఆక్టింగు గవర్నరుకు సెలవుదినాల అల్లవెన్సు ఉండదు.

గవర్నరు ఉద్యోగకాలంలో ఈ దిగువ చెప్పబడిన వస్తువులకు సుంకములు విధింపబడవు. (ఏ) అతని సొంత ఉపయోగమునకైనట్టి అతని కుటుంబ ఉపయోగమునకైనట్టివ్యయుగాధరించుకొనునట్టివి, లేదా వినియోగించుకొనునట్టివి. (బి) ఆహార, పానీయద్రవ్యములు, పొగాకు వస్తువులు అతని సొంతఉపయోగానికిగాని, అతని కుటుంబానికి, అధికార అనధికారఅతిథులకు వినియోగపడునందుకు (సి) గవర్నరు యొక్క నివాసభవనములలో ఉపయోగపడుటకైన వస్తు పరికరములు (డి) గవర్నరు ఉపయోగానికైన మోటారు కార్లు.

మద్రాసు గవర్నరు భవనములలో కావలసిన సామానులను తిరిగి అవసరమైనవి అమర్చుటకు గిండీభవనంలోను ఉదకమండలి భవనంలోను యూ. 70,000.

రాష్ట్ర రెవిన్యూలోనుంచి పాలీనా యివ్వవలసిన గరిష్ఠ మొత్తము రెండవ షెడ్యూలులోని పద్దులక్రింద ఇందులు వినోదాలు సర్జము (శస్త్రచికిత్సకుని) ఖర్చు మిలిటరి సెక్రటరీ ఖర్చు ప్రయాణం అలవెన్సులు మోటారు కారు ఖర్చులు వగైరా మద్రాసు గవర్నరుకు పాలీనా యూ. 4,92,000

ఇండియాకు జావా చక్కెర దిగుమతి

ఇండోనీషియాతో ఢిల్లీ రాయబారాలు

న్యూఢిల్లీ, జనవరి 16: ఇండోనీషియాకు పంచదార నిల్వ యెంత మిగులుపున్నదీ తెలియ పర్చవలసిందిగా భారత ప్రభుత్వం ఇండోనీషియా ప్రభుత్వాన్ని కోరింది. దేశంలో వున్న పంచదార కొరతను తీర్చుకోవటానికి గాను ఇండోనీషియా నుంచి యెంత మొత్తం పంచదారను దిగుమతి చేసుకోవటానికి సావకాశమున్నదో అది భారత ప్రభుత్వం యోజించు తున్నది

ఇండోనీషియా సులిత చలామణీ ప్రాంతం 1943-44 అనంతరం భారత దేశం ఇండోనీషియా నుంచి యెక్కువ మొత్తం దిగుమతి చేసుకోలేదు.

ఇండోనీషియా నుంచి పెద్ద మొత్తం పంచదార దిగుమతి చేసుకోవలసి ఉభయ ప్రభుత్వాల మధ్యనూ అధికార స్థాయిని సంప్రదింపులు జరుగుతూ వున్నయ్.

"ఆంధ్ర రాజధాని చెన్నపట్నమే కావాలి"

(1-వ పేజీ తరువాయి)

పంపగోరిరని తెలియుచున్నది.

శ్రీ ప్రకాశం పంతులుగారు 11 వ తేదీన సమాధానము వ్రాయుచూ మద్రాసు తాత్కాలిక రాజధాని చెన్నపట్నమేననియు, శాశ్వత రాజధాని నూత్న ఆంధ్ర ప్రభుత్వమూ, శాసనసభ నిర్ణయించగల వనియు, ఆంధ్ర హైకోర్టుగూడా తాత్కాలికంగా మద్రాసులోనే ఉండగలదనియు, శాశ్వతమైనదాన్ని ఆంధ్ర ప్రభుత్వం, శాసనసభ నిర్ణయించగలదని ప్రధానికి వ్రాసినటుల తెలియుచున్నది.

శ్రీప్రకాశంగారు

శ్రీ ప్రకాశంగారు సోమవారంరాత్రి విమానంలో ఢిల్లీ వెళ్లిరి. 30 వ తేదీకి తిరిగి మద్రాసు రాగలరు.

రైళ్ళ ఆలస్యం

మదరాసు, జనవరి 17: నేడు ప్రాతఃకాలమున బేసిను బ్రిడ్జి స్టేషనుయార్డులో ఒక ఇంజను పట్టాతప్పిపడి పోయినందున మదరాసునకు వచ్చిపోవు రైళ్ళు నేడుదనుం 2 గంటలు ఆలస్యమయినవి.

బాంబులు వేసినవారి అరెస్టు

26 వ తేదీన మదరాసు ట్రాములపై బాంబులు వేసిన సందర్భమున అనంతరామన్, నారాయణను అనువారలు అరెస్టు చేయబడిరి. నారాయణను, కమ్యూనిస్టు పార్టీ కార్యాలయంలో ఉద్యోగి, నిర్బంధమునందు చంపబడెను. అనంతరామను తిరుచునాపల్లి కనలి రామాయణ ఉత్తరువు చేయబడెను.

"ప్రపంచానికి డాలర్, ఆహార క్షామభయం తీరినట్లే"

బ్రిటిష్ ఆహారమంత్రి స్ట్రాచీ ప్రకటన

లండన్, జనవరి 16: ప్రపంచానికి, ఆహారకొరత విషయంలోను, డాలర్ డొమాం విషయంలో గడ్డురగ గడిచిపోయిందని బ్రిటిష్ ఆహారమంత్రి జాన్ స్ట్రాచీ పల్లడించాడు

గత ఆరు నెలల్లోను, అధికారులు చేసిన అంచనాలకుబట్టి మాన్సూన్ బ్రిటిష్ ప్రజలకు లభించే పుష్టికరమైన ఆహారం, యుద్ధానంతర్వపు స్థాయి మించిపోయినదని, స్ట్రాచీ తెలియజేశాడు. గోధుమ విషయములో యింకా డాలర్ దేశాలపై ఆధారపడవలసి ఉన్నదని, తమ ఆహారమంత్రి పదవిని స్వీకరించినప్పుడు బ్రిటన్ తనకు కావలసిన ఆహారపదార్థాలలో డాలర్ ప్రాంతాలనుంచి 36% దిగుమతి చేసుకొంటూ ఉండేదని యిప్పుడు యీ దిగుమతి 12% తగ్గిందని అందులో 9% గోధుమ అని స్ట్రాచీ తెలియజేశాడు.

పెకింగ్‌లో ఫ్రెంచి ప్రతినిధి అస్థిజ్ఞప్తి

పారిస్, జనవరి 16: పెకింగ్‌లో తమ ప్రతినిధి అస్థిరి బలవంతంగా స్వాధీనం చేసుకొన్నందుకు, చైనా కమ్యూనిస్టు ప్రభుత్వానికి ఫ్రెంచి ప్రభుత్వం అధికారిక తెలుపనిశ్చయించినదని ఫ్రెంచి విదేశాంగ కార్యాలయోద్యోగి ఒకరు నేడు పల్లడించారు.

ఫ్రెంచిప్రభుత్వ ప్రతినిధి కార్యాలయాన్ని ఆదరణ, జనవరి 14 వ తేదీన చైనా కమ్యూనిస్టులు స్వాధీన పర్చుకొన్నారని యిక్కడికిరప్పిన వార్తలల్ల తెలుస్తున్నది.

రేడియో ప్రోగ్రాముల

జనవరి 18 గురువారం

మద్రాసు (ఎ)

ఉ 7-30 కె ఎస్ కృష్ణన్ పాట 8 ఆంగ్లమునవార్తలు 7-15 ఉదయ సంగీతం (రి) 8-30 హిందీపాఠము 8-50 మద్రాసు (బి) వలె మ 1-0 మద్రాసు [బి) వలె 1-30 ఆంగ్లమున వార్తలు 1-40 సినిమాసంగీతం (రి) 4-30 పాశ్చాత్య సంగీతం (రి) సా 5 30 ఎస్ జానారాయణ స్వామిపిల్లై నాగస్వరం 6 ఆంగ్లమున వార్తలు 6-30 పి. సుందరకృష్ణన్ పాట 7 ప్రశ్నోత్తరముల కార్యక్రమం ఆంగ్లమున నిర్వహణ రాయ్ మాన్కిశాల్ 7-30 గీతిమంజరి (రి) 7-45 మద్రాసు (బి) వలె 8 తమిళదేశ జానపదగేయాలు 8-15 రాగం తానం పల్లవి ముసిరి సుబ్రహ్మణ్యయ్యర్ గాత్రం రాగం నాటపు రంజి పల్లవి 9 ఆంగ్లమున వార్తలు 9-15 ఆంగ్ల ప్రసంగం 9-30 మద్రాసు (బి) వలె 10 పాశ్చాత్య సంగీతం (రి)

మద్రాసు (బి)

ఉ 7 తెలుగున వార్తలు 7-15 విజయలక్ష్మి రికార్డులు 7-45 మద్రాస్ (ఎ) వలె 8-30 హిందీపాఠము 8-50 వయొలిన్ నిలయవిద్వాంసుడు మ 12 కార్మికుల కార్యక్రమం 12-30 మాధ్యమిక పాఠశాలా విద్యార్థులకు పౌరులక్షణములు వ్యక్తిసామర్థ్యము ప్రసంగం సంగీత పాఠాలు 1 మహిళామండలి ఇహపరం ముఖము ప్రసంగం. జి వి కమలామణి పారంగి వాద్యము సంఘసేవకురాలు పరామర్శ ప్రసంగం కె వరలక్ష్మిరావు 1-30 మద్రాసు (ఎ) వలె 1-50 తెలుగున వార్తలు 2-15 ఉన్నత పాఠశాలా విద్యార్థుల చరిత్ర ప్రసిద్ధయుద్ధరంగములు పాటల్లో ప్రసంగం పన్నుల విధానము ప్రసంగం 4 ప్రాథమిక పాఠశాలా విద్యార్థులకు పౌరశాస్త్రము నగరములు మాన్ పట్టర్ ప్రసంగం సా 5-30 మద్రాసు (ఎ) వలె 6-20 సాయం సంగీతం (రి) 6-30 గ్రామస్థుల కార్యక్రమం కథానిక విశేషాలు ప్రకటనలు ధరలు వాతావరణ వివరాలు 7 తెలుగున వార్తలు 7-15 ఫిలిం సంగీతం (రి) 7-45 కృంగాటకము. తిరుకువ తన్నులు చర్చ, పాల్గొనువారు డి ఎస్ శాస్త్రి ఎస్. బి పి. పట్టాభి రామారావు సి అమ్మన్నరాజా 8 మద్రాసు (ఎ) వలె 9-30 కె వి సుబ్రహ్మణ్యం. 10 సినిమా పాటలు (రి).

విజయవాడ

ఉ 7 తెలుగున వార్తలు 7-15 డి కె పట్టమ్మాళ్ రికార్డులు 7-30 సుందర్ల చిన లక్ష్మీనారాయణశాస్త్రి వయొలిన్ 8 ఆంగ్లమున వార్తలు 8-15 చావలికృష్ణమూర్తి పాట 8-30 హిందీపాఠము 8-50 వీణ వేణువు నిలయ విద్వాంసులు, మ 12-30 మాధ్యమిక పాఠశాలా విద్యార్థులకు 1 శారాపథం (రి) 1-30 ఆంగ్లమున వార్తలు 1-50 తెలుగున వార్తలు 2-15 ఉన్నత పాఠశాలా విద్యార్థులకు 4 ప్రాథమిక పాఠశాలా విద్యార్థులకు సా 5-30 చావలి కృష్ణమూర్తి పాట, 6 ఆంగ్లమున వార్తలు 6-20 గీతిమంజరి కె ఎల్ సైగల్ రికార్డులు 6-30 గ్రామస్థుల కార్యక్రమం, 7 తెలుగున వార్తలు 7-30 కె రలక్ష్మి పాట 7-45 మద్రాసు వలె 8 పక్షిశోధం పల్లిన పంజరం రూపకము రచన కొవటిగంటి కుటుంబరావు 8-15 విజయవాడరేడియో ఆర్కెస్ట్రా 8-30కల్ప అత్రశోలంకోరిన రికార్డులు 9 ఆంగ్లమున వార్తలు 9-15 చిత్రవాణి (రి) 9-30 సుందర్ల చినలక్ష్మి వరసింహ శాస్త్రి వయొలిన్

హైదరాబాద్

ఉ 7-30 షెహనాయ్ రికార్డులు 7-40 పాజహాన్ బాయ్ తుమ్రీ ఘుజల్ 8 ఆంగ్లమున వార్తలు (ఎ ఐ ఆర్ రిలే) 8-30 కర్నాటక సంగీతం 8-50 తెలుగున వార్తలు 9-15 కవ్వాల్ అల్వార్ ఖయాల్ దేసి మ 12-30 ఫిల్మ్ రికార్డులు 12-40 సుబ్బలక్ష్మి రికార్డులు 1-30 ఆంగ్లమున వార్తలు 1-50 తెలుగున వార్తలు (ఎ ఐ ఆర్ రిలే) సా 5 పాజహాన్ బాయ్ తుమ్రీ ఘుజల్ 5-15 కవ్వాల్ అల్వార్ ఖయాల్ పూరి యాధవ శ్రీ 5-35 పాజహాన్ బాయ్ దాద్రా ఘుజల్ 6-30 గ్రామస్థుల కార్య క్రమం తెలుగున హనుమత్సింధేశము హరికథ కాలక్షేపం 7 తెలుగున వార్తలు (ఎ ఐ ఆర్ రిలే) 7-15 ద్వివిధకాన్యపఠనం 7-50 కవ్వాల్ అల్వార్ తుమ్రీ 8-20 ఠాణ్ణట సంగీతము 9 0 ఆంగ్లమునవార్తలు (ఎ ఐ ఆర్ రిలే)9-15 భజన్ (రి)9 25 పాజహాన్ బాయ్ దాద్రా ఘుజల్ 9-55 కవ్వాల్ అల్వార్ ఖయాల్ మాల్కాస్ 10-15 ఫిల్మ్ కహానీ

ఇజ్రేల్‌కు హాలెండ్ పరిగణన

హేగ్, జనవరి 16 ఇజ్రేల్ ప్రభుత్వము న్యాయసమ్మతమైనదని గుర్తిస్తూ డచ్చి ప్రభుత్వం నేడు ప్రకటించింది

'జనవరి 26- లోగా ఆంధ్రరాష్ట్రమేర్పడాలి'

అనంతపురం పౌరసభ తీర్మానాలు

అనంతపురం, జనవరి 15 ఆంధ్ర రాష్ట్రి నిర్మాణము, రాజధానీ స్థాపన రాయలసీమ కోరికల పరిష్కారమై ఇంత వరకు జరిగిన విషయములను ప్రజల కెరింగించి ప్రజాభిప్రాయము కనుగొనుటకై నిన్న నిక్కడ ఒక బహిరంగ సభ జరిగెను ఎ. కొండప్పగారు అధ్యక్షత వహించిరి పప్పూరు రామాచార్యులు, కల్లూరు సుబ్బారావు, చిలుకూరి నారాయణరావుగారలు ప్రసంగించిరి

రామాచార్యులుగారు ఆంధ్ర రాష్ట్రోద్యమ చరిత్ర, శ్రీబాగు ఒడంబడిక, దాని ఆమోదము మొదలగు సంగతుల గురించి ప్రసంగించిరి ఆంధ్రరాష్ట్రి మేర్పడుట స్థిరమైనదిగాన దానికై ప్రజలు ఆతురపడుట పొరపాటనియు వచ్చినదానిని చక్కగ నిర్వహించుటకు తగిన ప్రజాసహకారము నిచ్చుటకు సిద్ధముగ నుండవలెననియు, జాగరూకతతో నడపించినచో తరగలేక ఆహారసమృద్ధి, సహజ సంపదలతో చక్కగ నడచి ఇతర ప్రాంతములకు తీసిపోదనియు, ప్రాజెక్టులు మొదలగువాటిని కేంద్ర ప్రభుత్వము నిర్వహించగలదనియు నుడివిరి

కల్లూరు సుబ్బారావుగారు ఆంధ్ర రాష్ట్రము ఈ వారమునాటికి గవర్నరు జనరల్ ముద్రతో అవతరించగలదని తనకు నమ్మకముగలదనిరి ఆస్తిఅప్పులపంపకము రాజధానివిషయము సమంజసముగానే జరిగినవనియు పేరుపోవుటకు అంగీకరించిన ఆంధ్రులు మద్రాసులోనున్నచో మరల చిక్కులేర్పడి కాశ్వతపాక్కుకై తనవు లాడుదురేమోనని తమిళుల అనుమానమునియు అదియనుగ కనబట్టరీత్యా ఆంధ్ర రాష్ట్ర నిర్మాణమగుపుడు దాని రాజధానిని పేర్కొనవలసియున్నది గనుక, అట్టిది శ్రీబాగు ఒడంబడిక మేరకు రాయలసీమలో నేర్పడవలెనని ప్రజలును రాష్ట్ర సంఘమునకూడ ఆమోదించియున్నది గనుక రాజధానిని సూచించుట ఏకజన సంఘవిధియని నుడివిరి శాస్త్రీయముగా మద్రాసులోనుంచి విశాలాంధ్ర మేర్పడి నపుడు హైదరాబాదుకు మార్చుచో శ్రీబాగు పాక్టుమంటగలదని ఆంధ్రవిశ్వవిద్యాలయస్థాపన సందర్భమున నీర్పడిన వైమనస్యములు ఇంకను పెంపొంది వికమత్యము చెడిపోవునవిరి రాజధానీనగరమునకు అవసరమగు భవనములు సులభముగా నిచటనే సమకూర్చుటకు వీలున్నదనిరి అనంతపురము రాజధానిగానున్నచో కర్నాటక రాజ్యమేర్పడునపుడు కోలారు, తుంకూరు చిత్రదుర్గంజిల్లాలు ఆంధ్రరాష్ట్రములో చేరి ఇది కేంద్రస్థానమగుననిరి

నారాయణరావుగారు ఇప్పుడేర్పడ నున్న ఆంధ్ర రాష్ట్రము చాలసంకుచితమైనదనియు విశాలాంధ్ర నిర్మాణమునకు కృషిచేయవలెననుచు, ఇప్పుడుబచ్చురాష్ట్రమునకు అనంతపురమునే రాజధానిగా చేయుటకు చారిత్రక కారణములను సూచించిరి

అధ్యక్షుడు రాష్ట్రనిర్మాణము త్వరలో జరగవలెననుచు, ప్రకాశం పంతులుగారు సూచించినట్లు మద్రాసునగరము ఆస్తి అప్పుల విషయము సమగ్రముగా పరిశీలించుట సమంజసమనిరి

పప్పూరు రామాచార్యులగారు ప్రతిపాదించిన ఈ క్రింది తీర్మానములు సభలో ఏకగ్రీవముగా నామోదింపబడెను ఆంధ్రరాష్ట్రము జనవరి 26 లోపల ప్రకటింపవలెను రాజధానిని రాయలసీమలో స్థాపించవలెను అనంతపురములో స్థాపించుట అనుకూలము మద్రాసునగరము, ఆస్తి అప్పుల సంపకము విషయమై కేంద్ర ప్రభుత్వము సరియగు నిర్ణయమును చేయుచు తాత్కాలికముగ ఆంధ్ర రాజధాని మద్రాసులో నుండునట్లు అంగీకరించవలెను తర్వాత మద్రాసును ప్రత్యేక రాష్ట్రముగా ఏర్పరచవలెను ఈ తీర్మానములను కేంద్ర ప్రభుత్వమునకు పంపుటకు తీర్మానించిరి బి పెద్దన్న గారి వందనములతో సభ ముగిసెను

(స్వ వి)

బళ్లారిజిల్లా భవిష్యత్తు ఆంధ్రమహాసభ రాయబారం

చెన్నపట్నం, జనవరి 17 బళ్లారి జిల్లాను తాత్కాలికంగా ఆంధ్రరాష్ట్రంలోనే చేర్చాలని కోరుటకు భారత ప్రధానామాత్యులు పండితజవహర్లాల్ నెహ్రూ, గవర్నరు జనరలు రాజగోపాలాచారి, కాంగ్రెసు అధ్యక్షుడు డాక్టరు పట్టాభి సీతారామయ్యగార్ల వద్దకు ఆంధ్రమహాసభ తరపున ఒక రాయబారవర్గము నేడు ఢిల్లీ వెళ్ళుచున్నది ఆంధ్రమహాసభ కార్యవర్గాధ్యక్షుడు గాడిచర్ల హరిసర్వోత్తమ రావు కార్యదర్శి ఆవి పున్నయ్యశాస్త్రి, పురపాలక సంఘాధ్యక్షుడు గంగప్ప, ఆంధ్ర మహాసభ ఉపాధ్యక్షుడు సుడుకూరి తిమ్మప్ప పట్టి, కార్యదర్శి రాజగోపాల చెట్టిగార్లు ఈ రాయబారవర్గములో గలరు

ఆసియారాజ్యాల ఆర్థిక సమస్యలపై ప్రపంచ కార్మికసంస్థ ప్రాంతీయమహాసభ చర్చ : సింహళమంత్రి అధ్యక్షత

కొలంబో, జనవరి 16 అంతర్జాతీయ కార్మికసంస్థ ఆసియాప్రాంత మహాసభ నేడిక్కడ ప్రారంభమైనది వివిధ దేశాల నుంచి 250 మందికి పైగా ప్రతినిధులు పాల్గొంటున్నారు భారత ప్రతినిధివర్గ నాయకుడు సీతారామరెడ్డిగారు ప్రతిపాదించగా, సింహళప్రభుత్వ కార్మికమంత్రి టి బి జయా సమావేశానికి అధ్యక్షుడుగా ఎన్నిక అయినాడు

సమావేశాన్ని సింహళ గవర్నర్ జనరల్ లార్డు సోల్బెరీ ప్రారంభించాడు భారత ప్రధాని నెహ్రూ ప్రభృతులు సందేశాలను పంపారు సభాధ్యక్షుడు జయాతోపాటుగా అంతర్జాతీయ కార్మికసంస్థ డైరెక్టర్ జనరల్ డేవిడ్ మోర్స్, సహాయ డైరెక్టర్ జనరల్ రఘునాథరావ్, సంస్థ కార్యవర్గాధ్యక్షులు ట్రాక్లెట్‌లు కూర్చున్నారు

అధ్యక్షుడు జయా అధ్యక్షోపన్యాసం చేస్తూ, ఇండోనీషియా స్వాతంత్ర్య పోరాటాన్ని ప్రశంసించి, ప్రతినిధులను ఆహ్వానంచెప్పాడు ఆసియా కార్మిక, కర్షకుల జీవితపరిస్థితులను అభివృద్ధి చేయుటానికి అంతర్జాతీయ కార్మికసంస్థ తలపెట్టిన కార్యక్రమాన్ని గురించి ప్రస్తావిస్తూ కేలం పాశ్చాత్యదేశాల ప్రమాణాలను సాధించటంకోసమే కాక ప్రాచ్య సంస్కృతి, అవసరాలకు కూడా తగి ఉండేట్లు కూడా ప్రయత్నించాలి" అని అన్నాడు

ఈయన సింహళ ముస్లిం నాయకుడు

అంతర్జాతీయ సంస్థ కార్యవర్గాధ్యక్షుడు ట్రాక్లెట్ 'ఆసియాప్రాంత ఆర్థికసమస్యలను సమీక్షించేస్తూ ఈవిధంగా ప్రసంగించాడు.

"ఆసియాదేశాన్నీ సంచిస్థితిలో ఉన్న దేశాల ప్రతినిధులు ఇక్కడి పరిస్థితులను చూసి తమ సంచిస్థితికి సిగ్గుపడుతున్నారు ఈ విధంగా సిగ్గుపడటమే అంతర్జాతీయ కార్మికసంస్థయొక్క చిత్తశుద్ధిని చాటుతున్నది మీకు సహాయం చేయటానికి మాచేతనైనంతగా ప్రయత్నిస్తాము"

ఆసియా ఆర్థికాభివృద్ధికై అంతర్జాతీయ కార్మికసంస్థ ప్రతిపాదించిన కార్యక్రమములమీద డైరెక్టర్ జనరల్ మార్స్ తయారుచేసిన నివేదిక చాల బాగాఉన్నదని ఈయన ప్రశంసించాడు

మహాసభ ఈ నివేదికను చర్చిస్తుంది

బ్రిటిష్ కామన్వెల్త్ కార్యదర్శి మంత్రి నోల్ బేకర్ ఆసియా ఆర్థికపరిస్థితిని గురించి ఈ కిందిదిధంగా వివరించాడు

"న్యూజీలాండ్‌లో మనిషిసగటు జీవిత ప్రమాణం 67 సం॥ అయితే సింహళంలో 38 సం॥లు మాత్రమే బ్రిటన్‌లో నయ్యి మంది శిశువులకు 40 మంది చనిపోతుంటే కొన్ని ఆసియా దేశాల్లో 400 మంది కూడా చనిపోతున్నారు ఆసియా ఆర్థికాభివృద్ధికి అంతర్జాతీయ కార్మిక సంస్థ చేసే ప్రయత్నాలన్నిటికీ బ్రిటన్ పూర్తిగా తోడ్పడుతుందని మా ప్రభుత్వం తరపున హామీ ఇస్తున్నాను ఆసియా పరిస్థితులు తప్పకుండా బాగుపడగలదని నేను నిశ్చయిస్తున్నాను"

న్యూజీలాండ్ విదేశాంగమంత్రి డాయిజ్ మాట్లాడుతూ అంతర్జాతీయ కార్మిక సంస్థ ఆసియా కార్మికుల జీవన పరిమాణాలను పెంచగలదని ఆశించాడు. న్యూజీలాండ్ ఆసియా దేశాలకు సాంకేతిక సహాయం చేయనిద్ధంగా ఉన్నదని అతడు చెల్లడించాడు

ప్రాంతీయ మహాసభ నిర్వాహకుల ఎన్నికలు

నేటి సాయంత్రం ప్రాంతీయ మహాసభ కార్యనిర్వాహక వర్గాన్ని ఎన్నుకున్నప్పుడు ఇండియా ముఖ్యస్థానాలను సంపాదించింది,

ముగ్గురు ఉపాధ్యక్షులలోనూ భారతీయయజమానుల ప్రతినిధి అయిన ఎం ఎ మాస్టర్, మలయా భారతీయ కార్మిక ప్రతినిధి మీనన్ లిద్దరు భారతీయులు ఫిలిప్పీన్స్ ప్రతినిధి అయిన రోడ్రిగ్స్ మూడవ ఉపాధ్యక్షుడుగా ఎన్నిక అయినాడు

ప్రాంతీయ మహాసభ పారధ్య సంఘానికి భారత ప్రతినిధి వర్గనాయకుడు సీతారామరెడ్డిగారు అధ్యక్షుడుగా ఎన్నిక అయినారు భారతజాతీయ ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ నాయకుడు హరిహరనాథశాస్త్రి, సింగపూర్ కార్మిక నాయకుడు ఆర్ కె పామి సభ్యులు పేరుకాగ మరి 20 మంది సభ్యులు పారధ్య సంఘంలో ఉన్నారు

హరిహరనాథశాస్త్రి, ఆర్ కె. స్వామి, ఫతే, అహ్మద్ (పాకిస్తాన్,) క్రిస్టోబాల్ (ఫిలిప్పీన్స్,) కి సుందరం (సింహళం,) హోవాన్ అన్ (బిట్నాం)లు కార్మిక ప్రతినిధులుగా పారధ్య సంఘానికి ఎన్నిక అయినారు

ఆసియాదేశాల ప్రతినిధులలో బిట్నాం ప్రతినిధులుకూడా ఉన్నారు

బిడ్డ రూపురేఖల విషయమై అనుమానం

మాసమున్నర పసికందు హత్య

భార్యనుగొడ్డలితో నరికినవాని అరెస్టు

మార్కాపురం, జనవరి 17 మాసమున్నర పసికందుకు తనరంగూ, పోలికా లేనందున భార్యపై అనుమానపడి, అమెను గొడ్డలితో నరికివాడనీ, బిడ్డను పాదరసమిచ్చి చంపివాడనీ స్థానిక పోలీసువారు నాగలింగయ్యఅనే అతనిని అరెస్టుచేశారు ముద్దాయిపై ఇం పీ కో 302 సెక్షన్ ప్రకారం కేసు దాఖలుచేశారు స్థానిక సర్కిల్ ఇన్‌స్పెక్టరు అబ్దుల్ ఖుద్దూస్, సబ్ ఇన్‌స్పెక్టరు దేవదానంగార్లు ముద్దాయిని గుండ్లకమ్మలో పట్టుకున్నారు

గొడ్డలిబ్రేటుపడి గురి అయి తీవ్రంగా గాయపడిన అమె స్థానిక ప్రభుత్వ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నది పోలీసు దర్యాప్తు జరుగుతున్నది

ఆదాయపు పన్ను ఎగవేసిననేరం

హైకోర్టు న్యాయమూర్తి విచారణ

చెన్నపట్నం, జనవరి 17 దక్షిణ దేశంలో తిరుచ్చూరు పొల్లాచి కొయంబత్తూరు తాట్టమూరు, పొల్లాచ్చి బస్సు సర్వీసు కరదరాజ మోటార్స్ లిమిటెడ్ కంపెనీలకొరకు ఆదాయపుపన్ను అధికారులు పన్నులు మొత్తం రూపాయ రూ 262415 లు 1941-42 43 సంవత్సరం కాకీ ప్రభుత్వానికి చెలించని కారణమున పై కంపెనీల వ్యాపారము కట్టివేసి ఎత్తివేయవలసినదని జరిగిన ఉత్తరవు మీద లిక్విడేటరు పై కంపెనీల ఆస్తులను వశపరచుకొన పోయినపుడు కరదరాజ మోటారు లిమిటెడ్ అనే కంపెనీ ఆస్తి లెక్కల ప్రకారం రూ 286887 యుండగా రూ 8 చిల్లర మాత్రమే లిక్విడేటరు చేతికివ్వబడెను ఈ కంపెనీల ఆస్తులను మరుసటిరోజు అపహరించుకున్న నేరమునకు పై కంపెనీల మేనేజింగ్ డైరెక్టరు టి డి నాయుడు పై హైకోర్టులో న్యా॥ ఇ ఇ మూర్ గారు బహిరంగ విచారణ సాగిస్తున్నారు

ఈజిప్టులో సాంఘిక సంస్కరణలు

(1 వ పేజీ తరువాయి)

త్వం త్వరలోనే బ్రిటనులో తిరిగి రాయబారాలు ఆరంభించగలదని విషయజ్ఞులు ఈ వార్తకు అర్థం తీస్తున్నారు

ఈజిప్టు పారిశ్రామికంగా అభివృద్ధి చేయడానికి ప్రభుత్వం విశేష శ్రద్ధవహించగలదనీ, దేశంలో ఉన్న ప్రకృతి సౌభాగ్యాన్ని వినియోగంలోకి తెచ్చేందుకై నేషనల్ ఎకానమీబోర్డు అనే పేరుతో ఒక శాఖను పెట్టి దానికి ఒక ప్రత్యేక మంత్రిని నియమించడం అవుతుందనీ, రాజుగారు చెల్లడించిరి ప్రభుత్వం తలపెట్టిన సామాజిక సంస్కరణలలో ప్రధానమైన విని—ప్రాథమిక మాధ్యమిక పాఠశాలల్లోన, సాంకేతిక పాఠశాలలలోను ఉచితంగా చదువు చెప్పడం, శాస్త్రశాస్త్ర ఆసుపత్రులను స్వస్థతాకేంద్రాలను నెలకొల్పడం, సాంఘిక భీమాపథకాలను తయారుచేసి వీలైనంతవరకు శాసనరూపకంగా అమలుజరపడం అవుతుంది

ఓపన్ జలపాతపు హైడ్రో ఎలెక్ట్రిక్ ప్రాజెక్టును, టాబాపరన్ను ప్రాజెక్టును త్వరగా కొనసాగించడానికి ప్రభుత్వం ప్రయత్నించగలదని ఆశిస్తున్నారు

జనరల్ ఎన్నికలలో వాఫడ్ పార్టీ విజయకారణంగా వారం రోజులనుంచీ ప్రజలు పడుతున్న ఉత్సాహం, చేస్తున్న కోలాహలం, ఈ పథకప్రారంభోపన్యాసం ఇవ్వడానికి ఫరూక్ రాజు శాసనసభను నిర్లక్షముండగా మిన్నుముట్టింది వేలాదిగా ప్రజలు వీధులకిరువైపుక్కలా బారులుతీర్చి నిలబడి హర్షాతిరేకంతో జయజయ నినాదాలు చేసిరి

ఆగ్నేయాసియాకు ఆర్థిక సహాయం

ఒక్క కామన్వెల్తే చేయలేదని ఆస్ట్రేలియా ప్రధాని ప్రకటన

కాన్బెరా, జనవరి 16 ఆగ్నేయ ఆసియాకు వలసిన ఆర్థిక, సాంకేతికసహాయాన్నియాచనను ఒక్క బ్రిటిష్ కామన్వెల్తు చేయలేదని, ఆగ్నేయ ఆసియా పట్ల శ్రద్ధాసక్తులుంగల అన్నిదేశాలు పరస్పరం సహకరి చడం అవసరమని, ఆస్ట్రేలియాప్రధాని రాబర్ట్ మెంజిస్ ప్రకటించాడు

విశ్వరాజ్యసమితి, రుదనుబంధసంస్థలు ఆగ్నేయ ఆసియాకు సాంకేతికసహాయం చేయుటకు ప్రధానపాత్ర నిర్వహించవచ్చునని బ్రిటిష్ కామన్వెల్తు చేయగలిగిందిలా, ఆగ్నేయ ఆసియాసమృద్ధిగల కృషికి వాయకత్వం వహించి తగినప్రోత్సాహమివ్వవచ్చునని, రాజకీయంగా సుస్థిరంగా ఉండాలంటే ఆర్థికంగా సుస్థిరత ఆగ్నేయ ఆసియాకు అవసరమని మెంజిస్ అన్నాడు

ఆగ్నేయ ఆసియా ఆర్థికాభివృద్ధికి ఆస్ట్రేలియా కూచించిన సిఫార్సులను కొలంబోసమావేశం ఆమోదించుటమాత్రంగా గమనించవలసినవిషయం ఈప్రాంతం యొక్క అభివృద్ధిఆర్థికపరిస్థితిఅభివృద్ధిపైనే ఆధారపడియున్నదని, కొలంబోసమావేశం తమ ఆఖరిప్రకటనలో వెల్లడించింది కామన్వెల్తు విదేశాంగమంత్రులు తరచు సమావేశం అవడం చాలాప్రయోజనకరంగా కామన్వెల్తురాజ్యాల పరస్పరసహకారానికి యెక్కువగతోడ్పడునని కొలంబో సమావేశం స్పష్టపరిచింది ఈ సమావేశంలో పాల్గొన్న వివిధ రాజ్యాలు, సమష్టిదృక్పథాన్ని ప్రదర్శించి తమ తమ ప్రభుత్వాలకు అతి ముఖ్యమైన సిఫార్సులు చేసినవి విదేశాంగమంత్రి స్పెండర్ తిరిగి రాగానే ఆస్ట్రేలియా ప్రభుత్వం యీ సిఫార్సులను వెంటనే పరిశీలిస్తుంది" అని మెంజిస్ తెలియజేశాడు

టైమ్సు సలహా

కామన్వెల్తు విదేశాంగ మంత్రుల సభలో పాటనూపిన సమస్యలను బ్రిటిష్ పత్రికలు కొన్ని యీ వేళ చర్చించినవి లండన్ టైమ్సు కామన్వెల్తు సభపై వ్యాఖ్యానం చేస్తూ, కామన్వెల్తు వ్యవస్థ మూలసూత్రాలను అర్థం చేసుకొనినిజారికి, విదేశాంగమంత్రుల సభా పర్యవసానం ఆశ్చర్యచింపక పోవచ్చునని అన్నది

ఇండియా పాకిస్తాన్‌ల మధ్య అత్యంత ప్రమాదకరమైన, వృథాగ్రయంతో కూడిన పోరాటం సాగుతున్నది ఈ పోరాటాన్ని వెంటనే అంతమొందించాలి ఆసియా ఖండంలోనూ, పసిఫిక్ ప్రాంతంలోనూ, బ్రిటిష్ ప్రభుత్వం అమెరికాతో సహకరించి పనిచేయగల మార్గాన్ని అన్వేషించాలి

ప్రపంచంలో కమ్యూనిస్టు ప్రమాదం యిప్పుడున్నంత ఎక్కువగా ఎన్నడూ లేదు. పశ్చిమరాజ్యాలు తమలో తాము అభిప్రాయభేదాలు కల్పించుకొని తమ శక్తిని వృథా పోనివ్వకుండా, యీ ప్రమాదాన్ని ఎదుర్కొనాలి" అని టైమ్సు సలహా యిచ్చింది

లిబరల్ పత్రిక మాంచెస్టర్ గార్డియన్, ఆగ్నేయ ఆసియాలో కమ్యూనిజాన్ని అరికట్టాలని సూచించింది

ఆగ్నేయాసియాకు స్టర్లింగు మొత్తాల వాపసు

కొలంబో, జనవరి 16 కొలంబోలో జరిగిన కామనువెల్తు రాజ్యాల విదేశాంగ మంత్రులసభకు విచ్చేసిన బ్రిటిష్ విదేశాంగ మంత్రి బెవిన్ నేడు కొలంబోలో పత్రికా ప్రతినిధులతో మాట్లాడుతూ ఇట్లు చెప్పెను

యుద్ధం ముగిసిన అనంతరము దక్షిణ ఆసియా ఆగ్నేయాసియా రాజ్యాలకు బ్రిటను వాపసు చేయవలసియుండిన స్టర్లింగు బాకీ మొత్తములలోనుంచి గ్రాంట్లుగాగాని ద్రవ్యసహాయంగాగాని 75 కోట్ల పౌనలవరకు చెల్లింపబడినది యుద్ధానంతరం ఇతరరాజ్యాలకు ఇంగ్లండు 150 కోట్ల పౌనుం మొత్తమును పైరీతిగా చెల్లించియున్నది కొలంబోలో జరిగిన యీ సభ చాలా ముఖ్యమైనది కాని పెద్ద విద్దూరమైన వార్తలను ప్రకటించుటకు తగిన విశేషములు యీ సభ వ్యవహారములయందు కన్పించవు కామనువెల్తు రాజ్యాల సమస్యలు ప్రపంచ వ్యవహార సమస్యలతో ముడిపెట్టబడియున్నవి కేలు మంత్రులు సమావేశం అవటవల్లనే కామనువెల్తు రాజ్యాలకు ఒక ఏకాభిప్రాయం ఏర్పడజాలదు ఈ సమస్యలను మధించుచున్న ప్రభుత్వ అధికారులతోకూడా కలిసి యీ సమస్యలను చర్చించవలెను

ఇదివరలో యీ కామనువెల్తు విదేశాంగమంత్రులు లండనులోసమావేశమైనప్పుడు డాలరు వ్యవహారములో ఏర్పడిన క్లిష్ట పరిస్థితినిగూర్చి చర్చించడమైనది

బ్రిటన్ ద్వారా కమ్యూనిస్టు చైనాకు అమెరికా తిక్కేపణ

పెకింగులో తమ ప్రతినిధి కార్యాలయాన్ని ఆక్రమించినందుకు చర్య

లండన్, జనవరి 16 చైనాలోఉన్న అమెరికన్ కాన్సల్ కార్యాలయాలను చైనా కమ్యూనిస్టు అధికారులు ఆక్రమించుకున్నందుకు అమెరికా ఈవేళ బ్రిటన్ ద్వారా పెకింగ్ ప్రభుత్వానికి తన ఆక్షేపణను అందజేసింది పెకింగ్‌లోని బ్రిటిష్ కాన్సల్ గ్రహం ఈ ఆక్షేపణ పత్రాన్ని అందజేశాడని ఒక బ్రిటిష్ విదేశాంగ శాఖోద్యోగి నేడిక్కడ చెల్లడించాడు

అమెరికన్ కాన్సల్ కార్యాలయాలు ఆక్రమించగలమని కమ్యూనిస్టు అధికారులు మొదట తెలియజేసినప్పుడు, ఇటువంటి ఆక్షేపణపత్రాన్ని చైనాకు అందజేస్తానని బ్రిటన్ వాగ్దానం చేసింది ఇప్పుడు ఆ కార్యాలయాలను వశపరచుకొనటం జరిగినదని అమెరికా విదేశాంగ కార్యాలయం నిన్న ప్రకటించింది

బ్రిటన్ ఇప్పుడు కమ్యూనిస్టుచైనాతో పరిమిత రాయబార సంబంధాలను కలిగివున్నది సంబంధాలు లేని అమెరికా తరపున చైనాలో ఆదేశానికి ఉన్న ఆస్తిపాస్తులను కనిపెట్టి ఉంటానని బ్రిటన్ అధికారికోత్తా మాట ఇచ్చినట్లు తెలుస్తున్నది అమెరికా ఆక్షేపణ పత్రాన్ని అందచేయుటకు చైనాలో తమకు కల రాయబారసంబంధాలను స్థిరీకరిస్తున్నదని బ్రిటిష్ అధికారులు భావిస్తున్నారు

బ్రిటన్, చైనాలమధ్య సక్రమ రాయబార సంబంధాలను నెలకొల్పే విషయమై సంప్రదింపులు ప్రారంభం కాబాలని పెకింగ్ ప్రభుత్వం ఒక ప్రతిపాదన చేసినది.

అమెరికా కమ్యూనిస్టులకు మావొట్సేటుంగ్ సందేశం

న్యూయార్కు, జనవరి 16 "ప్రపంచావధిని కార్మిక వర్గాలు నెరపుతున్న పోరాటం సుంచీమ, మిగతా అభ్యుదయ వర్గాల వారు నెరపుతున్న పోరాటం సుంచీ చైనా కమ్యూనిస్టు విజయాన్ని విడదీయటానికి వీలులేదు" అని చైనా కమ్యూనిస్టు పార్టీ నాయకుడు మావొట్సేటుంగ్ అమెరికన్ కమ్యూనిస్టులకు తెలియజేశాడు

మావొట్సేటుంగ్ అమెరికా కమ్యూనిస్టు పార్టీ ప్రధాన కార్యదర్శి యూజీన్ డెన్నిస్‌కు వ్రాసిన ఒక లేఖను ఈ వేళ ప్రకటించారు ఆలేఖలో ఆయన ఇంకా ఇలా వ్రాశాడు

అమెరికా సామ్రాజ్య వాదాన్ని నిరోధించడానికి చైనా ప్రజల మధ్యనూ అమెరికన్ ప్రజల మధ్యనూ వున్న సన్నిహిత్వాన్ని కాపాడటానికి, అమెరికా కమ్యూనిస్టు పార్టీ వారూ, తక్కిన ప్రజాస్వామికాభిలాషులూ సెరపిన ప్రయత్నాలను, చైనాప్రజలు ఎన్నడూ,విస్మరించరు

అమెరికా సామ్రాజ్య వాదులు యే అభ్యుదయ నిరోధక చర్యలు అమలు జరిపినా, వాటిని అమెరికా ప్రజలూ ప్రపంచ ప్రజలూ జరుపుతున్న సంయుక్త ప్రకటన కూలదోసి వేయగలదని మేము సంపూర్ణంగా విశ్వసిస్తున్నాం" అని తెలియజేశారు

మదరాసు వార్తలు

మదరాసు, జనవరి 17

బంగారు - నిండి నేటి మధ్యాహ్నం 1 గంటకు పవరను 1-8 ఎవ్వర్డు బొమ్మ సేల్సుటాక్సుతోసహా తు 75-12-0 పెట్టా బంగారు తులం 115-8-0 మూసబంగారు 114-0-0 సీసువెండి తులం 100 కి (రెడి) 179-0-0 వెండి తులం 1-8 1-18-0

నేరు సెనగ: (581 కా 1-4 ఎక్సు కోస్తాగిడ్డంగులు) మెనీ 5 (సేల్సుటాక్సుతో సహా) బజారుకొత్తది తు 178, 178-8-0 నేరుసెనగనూనె ఎక్సుమిల్లర్ (ఎవరేజ) తు 855-0-0 బిలో 2% యుఫ్ యుఫ్ ఎ. సెంకాయనూనె (37 కాస్టు గల డబ్బా) ఒకటికి కాట్రిన్ క్విలాన్, తు 88-8-9, 88-12 9

కాంగ్రెస్ ఎగ్జిబిషన్

తేనారపేట—మదరాసు

18 1 50 బుధవారము ఆకర్షణలు తియేటరువద్ద : సా 4 30 గంటలకు తంబుస్వామి పి పీరాస్వామి జయలక్ష్మివారిచే తొమ్మగుఅమలు నాట్యము

సా॥ 6 0 గంటలకు తుంబకోణం నాటి విశాల సభవారి తమిళ నాటకము "పత్ని"

సినిమా హాలువద్ద: సా॥ 6-15 గంటలకు "కచదేవయాని"-(తమిళ ఫిలిం) టి ఆర్ రాజకుమారి కొత్తమంగలం సీమ కొత్తమంగలం సుబ్బు మొదలగువారు నటించినది.

ప్రవేశ రుసుము 4 అణాలు

అసిమ దినములలో :

సా॥ 2 గంటలనుండి రా॥ 9 గంటలవరకు మద్రాసులోని గ్రీన్ రేడియో కంపెనివారిచే లౌడ్ స్పీకర్ ఏర్పా

కాకినాడలో అమ్మకానికి

ఇన్‌కమ్ టాక్స్ లైయర్" కలెక్టరు ఆఫీసు సమీపమున ఉన్నది రోడ్డుకాన గల చిక్కులేని (Free hold) అస్తి వద్ద ఇల్లు, చుట్టూ ప్రహరీ గోడ కలిగిన గాజుగ్లాసు కిటికీ తలుపుల స్థలము మ్యూనిసిపల్ విద్యుచ్ఛక్తి సరఫరా, నీటి సరఫరా మెయిన్ పక్కన కలుపబడియున్నది కేవలము లభించిన అదు రు 1,50,00/-ల లేక ఆ ప్రాంతాల ఆస్తులు గల నించబడును వివరములకు కాప్సు నం 411 C/o ఆంధ్రపత్రిక, మద్రాసు-1

కావలెను

కృష్ణా జిల్లా బోర్డు ఆఫీసు, చిలకలపూడి

కృష్ణా జిల్లా బోర్డు యాజమాన్యము క్రింద నున్న కౌకుండరీ పాఠశాలల లోను, మహమ్మదీయ ఎలిమెంటరీ పాఠశాలలో అప్పాయింటు చేయుటకుగాను యీ కింద పదస్థానించిన స్థానములకు దరఖాస్తులను యీ క్రింది అడ్రెసుకు 30-1-50-వ తేదీలోగా చేరునటుల పంపుకొనవలెను

ఉపాధ్యాయులుగా — ఓరియంటల్ టైటిలింగ్ కలిగినవారు 45-2-85 హైయ్యరుగ్రేడు యెలిమెంటరీ పాఠశాలలో అప్పాయింటు చేయుటకు 30-1-40 తెలుగు పండితులుగా — ఓరియంటల్ టైటిలింగు కలిగినవారు 45-2 85 డ్రిల్లు ఉపాధ్యాయులుగా — పై యమ్ ఎ., టైటిలింగు అయిన వారు హైయ్యరు గ్రేడు 50-2-90 లోయరు గ్రేడు 45-2-85

మాన్యువలు టైటిలింగు టీచర్సుగా — (ఎ) కాయ్య పనికి సైదాపేట కాలేజిలో కాయ్య పని నేర్చుకొని కటుల యివ్వబడిన మాస్టర్సు ఆర్టు సర్టిఫికేటు పొందినవారు 50-2-90

(బి) కళవపాయము & గవర్నమెంటు వ్యవపాయపు లోయరు గ్రేడు సర్టిఫికేటుపొందినవారు 50-2-90

సంస్కృత పండితులుగా,— ఓరియంటల్ టైటిలింగు కలిగినవారు 45-2-85

డ్రాయింగు ఉపాధ్యాయులుగా — హైయ్యరు గ్రేడులో డ్రీ హాండ్, క్రాఫ్టు టైపు డ్రాయింగు స్కూలు అయినవారు 40-1-70

(సం) కాకాని వెంకటరత్నం, 10-12-1949. ప్రెసిడెంటు

ఒప్పందపు నోటీసు

పంచాయతి బోర్డు ఆఫీసు - కంభం, (కర్నూలు జిల్లా)

శ్రీ కంభం పంచాయతి బోర్డు ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ గారి వల్ల క్రింది పట్టణములకు 28-1-1950 తేది పాయంత్రము 4 గంటలవరకు పెండర్లు స్వీకరించబడును అదే రోజు సాయంత్రము 5 గంటలకు పదవు పెండర్లు పరిశీలింపబడును.

పంచాయతి బోర్డు ఆఫీసు పైన అంతస్తు కేయుటకు ఎస్టిమేటు రు 4,600/-లు హోళ్ళము స్టేషను పక్క ఎదురుగా ఫండ్ మార్కెట్ కట్టుటకు ఎస్టిమేటు రు 8,705/-లు

No 3 పద్ధతిలో ఇంగ్లీషుమేకు బళ్ళను కాంక్రీటుతో పనా కంప్లీట్) 4 డజన్లు మూడు ఫీట్ల లోతు తేతి లాంద్రలు పెట్టుటకు 2 డజన్లు ఇనుప్పట్టాల్ బ్రాకెట్లు

No 3 పద్ధతుకు సరిపోవు వత్తి 100 గజములు.

పై 1 & 2 పటములకు 5% ప్రకారం డిపాజిట్ కట్టవలెను

3, 4 & 5 పటములకు సప్లయి F. O R. కంభం R S

వి నరసింహయ్య, 3-1-1950. ఎగ్జిక్యూటివు ఆఫీసరు

బెండరు నోటీసు

ఎం. అండ్ ఎస్. ఎం. రైల్వే

గుంటూరులో "స్టేషనుకు, గడ్డు షెడ్‌కు బోవు రోడ్లు సిమెంటు కాంక్రీటు చేసేందుకు" సీలు వేసిన టెండర్లు ఎం. అండ్ ఎస్ ఎం రైల్వే చీఫ్ ఇంజనీరు, పార్కు రోడ్డు, మద్రాసు 3, చే 1950 సం॥ జనవరి 24 తేది గురువారము మధ్యాహ్నము 12 గంటలవరకు తీసికొనబడును.

పెండరు ఫారములు పోరుకాను పెట్టు 1-8 కు 10-లు పోస్టేజి చెల్లించి పొందవచ్చును. ధరావతు (పే ఆర్డరు) రు 700/-లు అడ్వాన్సుగా చెల్లించవలెను

పనిలిలకు అంచనా మించి రు 87,000/-లు ప్రభుత్వ వైకాల్పికము ఇంచుమించు 82,900 రూపాయలు అవుతుంది.

'పాకిస్థాన్‌తో సామ్యవర్తన నిష్ప్రయోజనం'

కాందిశీక ఆస్తి సమస్య: గిద్వానీ అభిప్రాయం

బొంబాయి, జనవరి 15 అఖిలభారత కాందిశీక సంఘ అధ్యక్షులైన డా॥ చోయిత్రామ్ పి గిద్వానీగారు ఈ శీతల చౌపతిలో ఒక బహిరంగ సమావేశంలో ఉపన్యసిస్తూ హిందూ కాందిశీకుల ఆస్తి సమస్య పరిష్కారం అయేంతవరకు భారత ప్రభుత్వం పశ్చిమ పంజాబుకు నీరు విద్యుచ్ఛక్తి సరఫరాలను నిలిపివేయాలని సూచించారు

"పాకిస్థాన్‌తో సామ్యంగా వ్యవహరించి ప్రయోజనంలేదు కాశ్మీర్ సమస్య తీరుతున్న, కాందిశీక సమస్య తీరుతున్న మరే సమస్య తీరుతున్న పాకిస్థాన్ వైఖరి ఓటేలాగు ఉన్నది ధార్మికమైన భాషే పాకిస్థాన్‌కు అర్థంకాదు అవుతుందికాని సామ్యమైన భాష అర్థంకాదు భారత ప్రభుత్వం ఇటీవల బస్సు సరఫరా నిలిపివేయగానే పాకిస్థాన్ దిగి వచ్చింది ఇతర విషయాలలోగూడా భారతప్రభుత్వం ఈలాగే వ్యవహరించాలి కాందిశీకుల ఆస్తి సమస్యను ఐక్యరాజ్య సమితికి నివేదించడం నియమయోగ్యం

భారతదేశంలోని ముస్లిములకు మనదేశం మీద దేశభక్తి ప్రేమగాని భక్తిగాని లేదు వారిదృష్టిలో పాకిస్థాన్ మాతృదేశం స్వదేశం ఇటువంటివారిని పెత్తనపెట్టుకొని భారత్ ప్రభుత్వం ఆత్మహత్య కలుగజేసుకుంటోంది పాకిస్థాన్‌లోని హిందువుల స్థితి దుర్భరంగా ఉన్నది తూర్పు బెంగాలులో హిందూ బాలబాలికలకు బలాత్కార నిర్బంధ మాత్రగ్రంథంగా విధింపబడినది హిందూ రాజ్యపు కాశ్మీర్‌లని మత బాహ్యులన్నీ నిర్మిస్తూ చరిత్రగ్రంథాలు వ్రాస్తున్నారు. భారత దేశాన్ని తిరగరిచిన కాందిశీకులలో మాటికి కొందరు ఇంకా తీవ్రవాదులు లేకుండా కష్టపడుతున్నారు. ఆత్మహత్య మంది ఆత్మహత్య చేసుకుంటున్నారు మిగిలినవారు విశ్వాసం గోల్పోయి శూన్య నిరాశంగా కదిలిపోతున్నారు

ఢిల్లీకి జర్మను ఇంజనీర్ల రాక

ఢిల్లీ, జనవరి 18 విమానాల నమూనాలను తయారుచేయునటువంటి సుప్రసిద్ధ జర్మను విమాన శిల్పియగు ప్రొఫెసరు హెస్సరు ష్మిట్ గారును, సుప్రసిద్ధ జర్మను ఇంజనీరగు ప్రొఫెసరు హెర్మజినుగారునూ నేడు ఢిల్లీకి వచ్చిరి

నేడు వీరు పారిశ్రామిక శాఖామంత్రి కార్యాలయమునకు విచ్చేసి మంత్రిగారి కార్యదర్శియగు యస్ వి వెంకట్రామన్ గారితో మాట్లాడిరి

ఆరోగ్యశాఖ కార్యదర్శివోను పైనిక శాఖా మంత్రిత్వోను వేరు కేంద్ర ఎల్లుండి మాట్లాడెదరు

ఈ ఇంజనీర్లు యిప్పుడుపోక యిండ్లి విషయములో ప్రత్యేక పరిశ్రమను చేయుచున్నారు ఇరవై యారు గవర్నమెంటు పోరయిండ్ల తయారు విషయములో శ్రద్ధ వహించుచున్నది అందుకొరకై యీ యింజనీర్లు సలహాను తీసుకోదలంచియున్నది నీ విధ విమాన రహదారిలు విషయములోగూడా వీరి సలహా తీసికొనదలచియున్నది

వచ్చేవారం యీ జర్మను ఇంజనీర్లు దక్షిణ ఇండియాకు వచ్చెదరు—తిరుచు జాపల్లి, మధుర, తంజావూరువెళ్ళి అచటి ఆలయముల ప్రాచీన శిల్పమును పరిశీలించెదరు కొంగుపురంలోని శాస్త్ర పరిశోధన శాలయమును అచటి విమానాల ఫ్యాక్టరీని చూచెదరు

జనవరి ఆఖరువారంలో ఢిల్లీకివచ్చి పెహ్రూగారిని ఇతర మంత్రులను కలిసికొని మాట్లాడెదరు

సిరియాకు సౌదీ అరేబియా ఋణం

దమాస్కస్, జనవరి 15 సౌదీ అరేబియా సిరియాకు 60 లక్షల డాలర్ల ఋణం మంజూరుకు క్రింద జూన్‌లో అంగీకరించింది ఈ ఋణపత్రముపై చేత్రాలు పెట్టుటకు సిరియా కేంద్ర ఆర్థికశాఖా మంత్రి యిబ్రాహీం హీదీ ఆదివారం ఈ ఋణం, సిరియా వస్తు ఎగుమతులద్వారా తీర్చివేయనని సిరియా ప్రధాని చెప్పారు. ఋణం చెల్లింపుకు గడువు నిర్ణయింపబడలేదు

అమెరికాలో, వ్యాపార ఒడంబడిక పునరుద్ధరణకు రాయబారాలు జరుగుతున్నవన్నమాట అబద్ధమని, సిరియాకు క్షేమంకరమయినా గాని, తన అంతరంగిక వ్యవహారాల్లో విదేశీకుల జోక్యం సిరియా సహించదని, సిరియా ప్రధాని చెప్పి ఉండాడు

వెనుకబడిన దేశాలకు పెట్టుబడుల సహాయం

అవసరమని సమితికి ప్రత్యేక నిరుద్యోగసంఘంవారి నివేదిక

లేక్‌సక్సెస్, జనవరి 16 ఐక్య రాజ్య సమితి నియమించిన కార్యదర్శుల నిరుద్యోగ పరిశీలనా సంఘంవారు ఈ శీతల తమ నివేదికను ఐక్యరాజ్య సమితికి అందజేశారు బ్రిటన్, అమెరికా, ఫ్రాన్సు, ఆస్ట్రేలియాల ఆర్థిక నిపుణులు ఈ నివేదికను తయారుచేశారు

నివేదికలోని ప్రధాన ప్రతిపాదనలు

(1) అంతర్జాతీయ ఆర్థిక సంఘం తరచున వీలైనంత త్వరలో ఒక అంతర్జాతీయ సమాచారాన్ని ఏర్పాటుచేసి, ప్రపంచవ్యాపారసంబంధాలలో నిర్మాణయుతమైన స్థాయిని కలుగజేయాలి

(2) అంతర్జాతీయ పరపతి సంఘం ద్వారా, వెనుకబడిన దేశాలకు, పెట్టుబడుల క్రింద యెక్కువ ఋణసదుపాయాలు కలుగజేయాలి, పారిశ్రామికంగా అభివృద్ధిలోవున్న అమెరికా మొదలైనదేశాలు ఈ విషయములో త్రికరణశుద్ధిగల కార్యక్రమానికి పూనుకోవాలి పందపర్వ ప్రణాళికల ద్వారా పెట్టుబడులను నిర్మించి యెయ్యాలి అధికారయుతంగానూ, వ్యక్తులద్వారానూగూడా ఋణాలు లభించే యేర్పాటు చేయాలి ప్రపంచ పరపతిసంఘం నిసులుబాటుగల ప్రభుత్వాలవద్ద అప్పుతీసుకుని వెనుకబడిన దేశాలకు యివ్వాలి ప్రత్యేక ప్రాజెక్టులకు, ప్రత్యేక పరిస్థితులలోనూ యిచ్చే యేర్పాటుగా వుండకూడదు

4. ప్రచారాభివృద్ధి ధనాభావంతోర్పు జేసే పరిస్థితిని అంతర్జాతీయ ద్రవ్యసహాయనిధి ద్వారా తొలగించి, ప్రపంచ వాణిజ్యం పడిపోకుండా రక్షించాలి తద్వారా అన్ని ప్రాంతాలలోనూవున్న ప్రజలందరికీ తగిన వృత్తి లభించే యేర్పాటు చెయ్యాలి

అగ్నేయాసియా ఆర్థికాభివృద్ధి

కామన్వెల్తు సభలో దశవర్ష పథకం

లండను జనవరి 16 సింహళం అంతలో కొలంబో నగరమందు బ్రిటిష్ కామన్వెల్తు రాజ్యాల విదేశాంగ మంత్రుల సభ జరిగినది ఈ సభ గత శనివారం ముగిసినది ఈ సభకు పంపబడినటువంటి ఇంగ్లండులోని సండేటైమ్సు పత్రిక యొక్క ప్రత్యేకవిలేఖరి యీ క్రిందిరీతిగా వ్రాసెను

దక్షిణ ఆసియాలోను అగ్నేయాసియాలోను ఉత్పత్తియగు ముడిసరకులను కొనుక్కొని, అవే కొల్లకు కావలసిన ఫ్యాక్టరీ తయారు సరకులను బ్రిటను మున్నగు దేశాలు సప్లయి చేస్తూ యీరీతిగా ప్రజాపాము న్యమానకు కనిపిస్తే (దిగియోగ్ జాతుల కష్టసరమైన) సరకులను కామను వెల్తు రాజ్యాలు పరస్పరముగా సరఫరా చేసికొన వలసినయం, యీ విధముగా దక్షిణాసియా, అగ్నేయాసియా రాజ్యాల ఆర్థికాభివృద్ధి తోడ్పడ వలసినదియు, 10 సం॥ల్ల పథకమును ప్రణాళిక యొకటి కొలంబోలో జరిగిన కామన్వెల్తు రాజ్యాల సభయందు నిర్ణయింపబడెను ఈ అర్థికాభివృద్ధి పథకమును సింహళం విదేశాంగ మంత్రియగు జయవర్ధనిగారు తయారు చేసిరి అగ్నేయాసియాలో ని ఆర్థికపరిస్థితిని కుక్కబరచి యీ దేశాలను సుభిక్షంచేయుట మూలంగా కమ్యూనిజం వ్యాపించకుండా చేయవచ్చునని ఎంచి యీ పథకము నిర్ణయింపబడెను

సమావేశంలో కొలంబో నగరమందు వచ్చే వారములో దూరప్రాచ్యంలోని ఆక్షేపకరమగు రాయబారులందరును సమావేశమగుచున్నారు ఈ కొలంబో సభలో చేయబడిన నిర్ణయములు పవిస్తరంగా కొంతకాలములోనే బ్రిటిష్ రాయబారికి అందజేయబడునని "సండే అబ్జర్వరు" పత్రికయొక్క కొలంబో విలేఖరి వ్రాయుచున్నాడు కామనువెల్తు రాజ్యాల సభ శాశ్వతకమిటీలు రెండు ఏర్పాటుచేయబడును ఒక కమిటీ లండనులో కూడును రెండవ కమిటీ ఆస్ట్రేలియాలో కాన్బెరా నగరమందుండును. ఈ రెండు కమిటీలున్నూ అగ్నేయాసియాలో కమ్యూనిజం వ్యాప్తిని అరికట్టుటకు తగిన చర్యలను గూర్చి ఆలోచించును ఈ కామనువెల్తు రాజ్యములన్నియు పరస్పర సహకారభావముతో పరస్పర సద్వ్యవహారముతో వ్యవహరించుటకు పూనుకొనియున్నవని యీ కొలంబో సమావేశములోని సాహచర్యము వ్యక్తం చేసినది

ఎం. కె. వెల్లోడిగారి రాక

మద్రాసు అధికారులతో చర్చలు

భద్రాచలం, జనవరి 12 హైదరాబాదు ప్రధాని ఎం కె వెల్లోడి నిన్న పాల్వంచకాలూకా భూర్గంపాడు గ్రామం వచ్చిరి బ్రిగేడియర్ భువన్ కాలింగ్ వర్కర్స్ అసిస్టెంటు కె వి కె నాయకు, ఎడిసి వి కృష్ణారెడ్డి, వరంగలు జిల్లా అధ్యక్షులు స్ట్రీటరు టి కె పలనియస్వామి పోలీసు సూపరింటెండెంటు మాణిక్యం, యీస్టర్న్ రేంజి డిప్యూటీ యిన్‌స్పెక్టరు జనరలు ఎం క్రిష్ణమాచారిగార్లు వారితో వచ్చి గ్రామపౌరులు ఘనమైన స్వాగతమిచ్చిరి

ప్రస్తుత కమ్యూనిస్టు అరాజకమును గూర్చి వారు సుమారు 40 నిమిషముల పాటు కొండా యి గూడెం రాజు దుద్దుకూరి వెంకటసుబ్బయ్య గార్లతో ముచ్చటించి యీ ప్రాంతాల ఎక్కువగా నిలిచు పెంటర్లు పెట్టెదమని, నమ్మకమైన వారలకు గవర్నమెంటు వారి తుపాకులు యిచ్చెదమని తెలిపిరి

అనంతరం భద్రాచలం స్టేషనులో స్టీము లాంచి మీద సాయంత్రం 6-30 గంటలకు భద్రాచలం చేరి ఇక్కడ పౌరులు ఆక్షేపర్లు, దేవాలయాధికారులు వారికి ఘనమైన స్వాగతము యిచ్చిరి వారి శాశ్వత సందర్శనంలో తూర్పు గోదావరి జిల్లా కలెక్టరు జి. సోమసుందరం పిళ్లే, ఉత్తర ప్రాంత డిప్యూటీ ఇన్‌స్పెక్టరు జనరలు ఉదయమే ఇక్కడికి వచ్చిరి.

పిమ్మటవెల్లోడి భద్రాచల రాముని దర్శనార్థం పుష్ప పూజలు పునస్కారాలు జరిపించిరి తర్వాత, క్షామ యిచ్చట డిప్యూటీ కలక్టరుగా ఉన్నప్పటి పరిచయస్థులను కలసుకొని మాట్లాడిరి సేడుదయం ఉన్నత ప్రభుత్వాధికారులు ఘనమైన కమ్యూనిస్టు అరాజకము, పరిస్థితి గురించిమాట్లాడిరి

పత్రికా విలేఖరులు కలుసుకోగా, వెల్లోడి క్షామ దైవదర్శనార్థము, పాత మిత్రులను పలకరించుటకు వచ్చినానని చెప్పిరి

ఆ పైన క్రొత్త గూడెంమీదుగా హైదరాబాదు వెళ్లిరి (పత్ర ని)

కమ్యూనిస్టు అరెస్టు

తెనాలి, జనవరి 16 ఈవూరి ప్రెస్ వర్కర్సు యూనియన్ కార్యదర్శి బలగా పిరయ్యను కమ్యూనిస్టుపార్టీలో పనిచేయుచున్నాడని స్థానిక సర్కిల్ ఇన్‌స్పెక్టరు అరెస్టుగావించిరి ఇతనిపై నారిడిప్యూటీ కలెక్టరుగారిదగ్గర కేసు దాఖలుచేసిరి పిరయ్య చాలాకాలమునుండి కనుపించక తిరుగుతుండెనట

రావి హైమారావుగారి విడుదల

రావి హనుమంతరావు అనే కమ్యూనిస్టు పై స్థానిక పోలీసువారు పెట్టినకేసును సెషన్సుజడ్జీ కొట్టివేసి అతని విడుదలకు ఉత్తరవు చేసిరి

రిపబ్లిక్ అవతరణ సమయమున ఖైదీల విడుదల

చెన్నపట్నం, జనవరి 26 భారత రిపబ్లిక్ అవతరణ సమయమున విడుదల చేయకపోవనని వుద్దేశించియుండే ఖైదీలలో కమ్యూనిస్టు ఖైదీలను కూడా ప్రభుత్వము చేర్చుగలదని పౌర హక్కుల రక్షణసమితి మదరాసుశాఖ కార్యదర్శి శ్రీ యస్ కృష్ణమూర్తిగారు ఆశిస్తున్నారు.

తిరువళిక్కేణి పాలాజా రోడు నందు భటేలు బిల్డింగు పైన కొలీలో శనివారం రాత్రి 15 కామరాలు (రూ 7000) దొంగిలింపబడినవి

మదరాసు మధ్వసంఘం

శ్రీ మధ్వసంఘంవారు యీ నెల 27 వ తేదిని మధ్వ నవమి ఉత్సవముల సందర్భమున పురసంకీర్తనం గంగాధరేశ్వర గుడి నిధి నెం 85 ఏ గృహం లో జన 18 నుండి 28 వ తేదీ వరకు హరికథా కాలక్షేపములు మధ్వాచార్యుల ఉపదేశములు గూర్చి ఉపన్యాసములు పారాయణము మహాపూజ మున్నగునవి జరుగును. డా॥ ఆర్ నాగరాజశర్మగారు ఆ దినములు తత్వహింద్రెదు ప్రెసిడెన్సీ కాలేజి సంస్కృత పండితులు శ్రీ కే యల్. వ్యాసరాయ శాస్త్రిగారు మధ్వ భక్తిమీదుగా ప్రధానోపన్యాసము నొసగెదరు

గృహ నిర్మాణం

మదరాసు, జనవరి 16 గృహ నిర్మాణ వృత్తి ప్రదర్శన ప్రారంభోత్సవమును సెంటు మేరీ హాలులో పబ్లిక్ వర్కు రామస్వామిగారు నిన్న సాయంకాలం జరుపుచు పిలయినంతవరకు చేయ ఫలప్రదతో ప్రతి పద్ధతిని గృహములు నిర్మించి అవసరమయిన ఆధునిక మార్పులు కూడిగా చేయుచు కలపనే యెక్కువగ ఉపయోగించు చుండవలెనని, హెచ్చరించిరి టి ఎస్ సుబ్రహ్మణ్యం గారు స్వాగతోపన్యాసము నొసంగిరి ఎస్ అనంతరాము కృష్ణను గారు, ఎ ఆర్ శంకటాచారి చీఫ్ ఇంజనీరు గార్లు కూడ సభలో నిర్మాణ పద్ధతులను గూర్చి ఉపన్యసించిరి

కీరపండరీ క్షేత్రము

చెన్నపట్నం, జనవరి 16 శ్రీ భక్త వరసింహంగారు ఇట్లు వ్రాయుచున్నారు

స్వస్తిశ్రీ విరోధినామ సంవత్సర మాఘ శుద్ధ విదియ శుక్రవారం జనవరి 20 వ తేదీ లగాయతు పూర్ణిమ గురువారం ఫిబ్రవరి 2 వ తేదీ వరకు చిలకలపూడి కీరపండరీ క్షేత్రంలో "శ్రీ రుక్మిణీ నామసప్తాహద్వయ మహోత్సవము" అఖండ హరినామ సంకీర్తనలు, హరికథలు, భజనలు, ఉపన్యాసములు, గీతా, భాగవతాది పురాణ కాలక్షేపములు, సహస్రదీప పారాయణలు, గజేంద్ర అంబారీ మహోత్సవము, గోపాలకాల మహోత్సవము, అన్నదానములతో మిగుల వైభవముగా జరుగును

20-1-50 గురువారం ఉదయం నామపూజ, శ్రీ రుక్మిణీ కళ్యాణ మహోత్సవము, పాయంత్రము గజేంద్ర అంబారీ మహోత్సవము

నిత్య కార్యక్రమము

ప్రతి ఉదయం కాగడా హారతి, భజన, భగవద్గీతా పారాయణ, సాయంత్రం భజన, భాగవత, పురాణ, కాలక్షేపము, ధూపహారతి రాత్రి దీపహారతి, సంపూర్ణ రామాయణము, భగవదవతార విశేషములు, భక్తుల మహిమా విశేషములు, హరికథా కాలక్షేపములు, భజనలు

1 2-50 బుధవారం చతుర్థి మహాప్రదీపారాధన, పూర్ణిమ 2-2 50 గురువారం (సముద్ర స్నానము) నోపాలకాల మహోత్సవము

తిరువళూరునుండి రైలులో టిక్కెటు లేకుండా వస్తున్నవారిని 24 గురిని పోలీసులు అరెస్టుచేసి ఒళాక్కరికి రూ 5 జరిమానా వేసిరి

మదరాసునగరంలో మిరికిగూడెములను పరిశుభ్రంచేసి అందలి నివాసులకు ఆరోగ్యసూత్రాలు నేర్పే కార్యక్రమం చేయగల డా॥ చెలియనూ, కమిషనరు సి సరసింహాచారున్నగువారు నిన్న ప్రారంభించిరి

"ఆసియా ఖండ ఉద్ధారకుడు నెహ్రూ"

సింహళీప్రజల ప్రశంస

కొలంబో, జనవరి 16 భారత ప్రధాని పండిట్ జవహర్‌లాల్ నెహ్రూను సింహళప్రజలు, వింత వింతగా పొగడుతున్నారు కొందరు "దైవాంశ సంభూతుడని" మరికొందరు, "ఆసియా ఖండాన్ని ఉద్ధరించుటకు అవతరించినవాడని" యింకా కొందరు, ప్రపంచంలోకెల్లా మహోజ్వల ప్రతిభావంతుడని ప్రశంసిస్తున్నారు

పండిట్ నెహ్రూ యిక్కడ ఉన్నవారం రోజులలో, అతనిని గురించిన ప్రశంసిస్తూరోజూ, అతనివైపైనే ఉత్తరాలు వచ్చేవని యిప్పుడు తెలియవచ్చింది

చిన్నరాష్ట్ర ముస్లిములు

మదరాసు, జనవరి 16 చిన్నరాష్ట్రపు ముస్లిముల పరిమితుపభో మెమోరియలు హోలులో 14 వ తేదీన అబ్దులహమీదు ఖాసుగారి అధ్యక్షతన జరిగెను అశేష సంఖ్యాకులకు చెందిన ముస్లిములు, కాపన ప్రభృతులు వచ్చియుండిరి ముస్లిములు మత ప్రాధాన్యతగల ప్రత్యేక రాజకీయపక్షం గానుండరాదని పలువురభిప్రాయ పడిరి ఇప్పుడున్న రాజకీయపక్షములు, కాంగ్రెసు యిత్యాదులు జేనిలోనైన చేరిపోవలెనా, లేక ప్రత్యేక జాతీయ రాష్ట్రపార్టీ నొకదానిని స్థాపించవలెనా అను విషయమును చర్చించిరి ముస్లిములకు రద్దుచేయాలని పలువురభిప్రాయపడిరి నూతన రాజ్యాంగ విధానమును బట్టి పరిస్థితులను అంద రంగీకరించిరి

చివరకు ఏ పార్టీలో చేరాలను విషయం విచారించి ముస్లిము ప్రజాభిప్రాయం తెలుసుకొని ఫిబ్రవరి ఆఖరులోగా నివేదించుటకు ఒకపథకం నియమించబడెను అబ్దుల్ హమీదుఖాసుగారు, ఎం ఎల్ ఎ దీనికి అధ్యక్షులు సభకు కాపనసభ్యులు, ఎం ఎ సలాం (గుంటూరు) రఫీఉద్దీను అహ్మదు (కెల్లూరు) షా ఆలంఖాను (కడప) ను ఇస్మేలు (పామర్రుకోట) మున్నగువారు హాజరైరి

దక్షిణాదిని క్షామ పరిస్థితులు

మదరాసు, జనవరి 16 దక్షిణాదిని తక్కువ వర్షములు పడనందున పంటలు పోయిన వార్తలు ప్రభుత్వానికి వచ్చినవనియు, క్షామపరిస్థితులేర్పడినందున కరువుసహాయ కార్యములు సేజరు మయినవరు ఇతిగేమను తనులు ఫలియనందువలన కలిపి చేయించు యేర్పాటులు జరుగుచున్నవనియు, మంత్రి భక్తవత్సలంగారు శేషు విలేఖరులకు దెలిపిరి చిత్తూరు రామ్నాడు జిల్లాలలో చెరువుపునరుద్ధరణ కార్యములు తక్కువైనవి ప్రభు మంత్రివర్గ ఉపసంఘం వారు చీఫ్ ఇంజనీరు వెంకటాచారిగారు మున్నగు ఉద్యోగులతో యీ విషయం చర్చించిరి

కేరళ సబ్బుయొక్క శ్రేష్ఠమైన మరుగు మీ చర్మములోనికి, లోతుగా యినికి శుభ్రపరచి, చర్మమునకు అధిక మృదుత్వమును కలుగచేయును ఏ యొక్క లేపనమైన పరిశుద్ధతైలములు సహజపరిమళములను క్రిమి హర గుణమును చర్మపు క్రింది భాగమునకు లోతుగాకూడకపోయి బాగుగ పని చేయును అయినను వస్త్రిళ్లతో కేరళ సబ్బునరుగును కడమాత్రముతో కడిగి వేసికొనవచ్చును కేరళసబ్బుయొక్క శుద్ధమైన పరిమళము స్నానమైనతర్వాత గంటలకొంది ఎలపును

కేరళ సబ్బు

శ్రీ ఎరిపుర్తమైన కొబ్బరినూనెతో తయారైనది

పేన్ సబ్బులోని పేనూనె రెట్లు గమ్ చేయగల క్రిమిహరము గను ఉండుటచే పేనవిలో శరీరమును పైభాగము రక్షణ ఇచ్చును

కేరళా సోప్ ఇన్‌స్టిట్యూట్

కాలికట్

పారిశ్రామిక పరిశోధనాశాల

మద్రాసు ప్రభుత్వము

LEPROSY & LEUCODERMA

Acute or chronic partial or all over the body treated successfully by our safe world wide reputed herbal home treatment in four weeks. Particulars on request Please Correspond in English.

KAMALA WORKS (A. P)

Panchpota, Bengal





హైదరాబాదులో అధికోత్పత్తి కార్యక్రమం

మూడేళ్లలో 2½ లక్షల టన్నుల అదనపు ధాన్యం

సికింద్రాబాదు, జనవరి 16 హైదరాబాదు ప్రభుత్వం తలపెట్టిన త్రి వర్ష అధిక ధాన్యసాయపథకం వివరాలు ఇప్పుడు ప్రకటింపబడినవి ఈ పథకాన్ని అనుసరించి మూడేళ్లలో 2,65,260 టన్నుల ధాన్యం అదనంగా ఉత్పత్తి కాగలదని అంచనా వేయబడింది దీనివల్ల 2 లక్షల టన్నుల ధాన్యం కొనుక్కునవలసి వచ్చే ఈ సంస్థానం స్వయంపోషక మౌతుంది

ఈ పథకమునకు 13 22,45,859 రూపాయల ఖర్చు అవుతుంది ఇందులో 10,31,12,470 రూపాయలు తిరిగి రాబట్టుకొనవచ్చు మిగతా 2,91,32,889 రూపాయలు సంస్థానప్రభుత్వమే భరిస్తుంది మొత్తం ఉత్పత్తిలో 16,27,760 మంది జనం ఏడాది పాటు సరాఘాటంగా జీవించగలరు

ఈ పథకంలో 11 శిక్షణలున్నాయి మొదటి శిక్షణక్రింద 800 గ్రామాలకు ఒక్కొక్కటి 3500 రూపాయల ఖర్చుతో త్రవ్వబడతవి ప్రతిగ్రామపు మరమ్మతు పనులు చేయబడింది అనుకూల ప్రదేశాల్లో పబ్లిక్ డిపార్టుమెంటు తక్కావి ఋణాలిచ్చి ఈపని సాగిస్తారు ఋణాలలో 4 వ వంతు పబ్లిక్‌గా ఇవ్వబడుతుంది ఈ స్కీము ప్రకారం 13,500 ఎకరాలు అదనంగా సాగవుతాయి. 4 800 టన్నుల వరి, గోధుమ పండగలవు

తక్కావి ఋణంగా నూరు ఆయిల్ ఇంజనులు, పంపింగ్ యంత్రాలు సరఫరా చేయబడతాయి

లక్షా 5 వేల ఎకరాల బంజర్లను ట్రాక్టర్లతో 45,26 561 రూపాయల ఖర్చుతో సాగుచేసి మూడేళ్ళలో 15 వేల టన్నుల ధాన్యం పండిస్తారు

జాగీర్ ఉద్యోగులకు పించన్లు ఉపకారవేతనాలు

సికింద్రాబాదు, జనవరి 15 హైదరాబాదు ప్రభుత్వం పరిపర్చుకున్న జాగీర్లలో, పరిపరుచుకొనవలసినవి ముందు జాగీర్ ఉద్యోగులుగా ఉండి, ఇతరవాత్రప్రభుత్వోద్యోగాలలోనికి తీసుకొనబడని వారికి పింఛన్లనుగాని, ఉపకారవేతనాలనుగాని యివ్వటానికి నిశ్చయిస్తూ ప్రభుత్వం ఒక పరిపత్రం చేసింది ఈ బాపతు ఖర్చును సంస్థాన ప్రభుత్వమే భరిస్తుంది

25 ఏళ్లకంటే ఎక్కువకాలం పని చేసినజాగీర్ ఉద్యోగులకు, గడచిన మూడేళ్లుగా వారు తీసిన సగటు జీతంలో సగం పింఛను యివ్వబడుతుంది పదేళ్ల లోపుకాలం మాత్రమే పనిచేసినవారికి, వారు పనిచేసిన ప్రతిఒక్క ఏడాదికి అర్ధనెల జీతం చొప్పున యిస్తారు పదేళ్ల కెక్కువ, 20 ఏళ్లకులోపు కాలము పనిచేసిన వారికి ప్రతిఒక్క ఏడాదికి పూర్తినెల జీతం చొప్పున యిస్తారు

ఒక పూర్వకవి అపూర్వ వివాహము

లండన్, జనవరి 15 గత శతాబ్దంలో ఇంగ్లండులో పేరుపొందియుండిన అర్థరుసుబ్బీ అను నొక ఆంగ్లకవి తన యింట్లో పనిచేసెడి పనికత్తెను ఎస్ మన్ శ్వాకల్విక్కు అను పేరుగల వివాహమాడెను ఈ సంగతి ఎవరికీ తెలియదు ఆపిల్లకుటుంబమువారికి మరి మూడురికిమాత్రమే యీ వివాహం జరిగిన సంగతి తెలియును. ఆమె అతని శయ్యాగారంలో శ్రేయందు పరిచారికగానే ఉంటూఉండెను. ఆమె 1909 సం॥లో మరణించెను అంతవరకు యీవివాహ విషయం 36 సం॥ల వరకు ఆమె మరణాంతం వరకు రహస్యంగానే ఉండెను ఆమెను వివాహమాడిన ఆంగ్లకవియగు అర్థరుసుబ్బీ ఒక వీలునామా వ్రాసెను ఆమెకు అనేక ప్రేమలేఖలను వ్రాసెను అతని వ్రాసిన ఈ ప్రేమలేఖలు 1950 సం॥ ప్రారంభమున పెట్టెలోనుండి తెరచి యుంచకలేనని అతని తన వీలునామాలో వ్రాసెను ఆ వీలునామా ప్రకారముగా 40 ఏండ్లు సీలువేయబడి యుంచబడిన ఆ పెట్టె యిప్పుడు తెరువబడెను

గుంటూరు జిల్లా కో ఆపరేటివు సెంట్రలుబ్యాంకు

తెనాలి, జనవరి 15 నేటి మధ్యాహ్నం 1 గంటకు గుంటూరు జిల్లా కో ఆపరేటివు సెంట్రల్ బ్యాంకు సర్వసభ్య సమావేశము పట్లమాది గోపాలకృష్ణయ్యగారి అధ్యక్షతను జరిగి ఈ క్రిందివారు నూతన డైరెక్టర్లుగా పోటీ లేకుండా ఏకగ్రీవంగా ఎన్నుకోబడిరి మంతెన వెంకటరాజు ఎం, ఎల్ ఏ చెలువోలు సీతారామయ్య, దాసరి శ్రీమన్నారాయణ చౌదరి, పడాల కోటయ్యనాయుడు, గట్టిసేని కోటయ్య చౌదరిగారు

(స్వ వి)

వయోజన విద్య: కొత్త అవకాశాలు

హరిసర్వోత్తమరావుగారి ప్రకటన

మంగాపురం, జనవరి 14 ఆంధ్రదేశ వయోజనవిద్య గౌరవడైరెక్టరు గాడిచర్ల హరిసర్వోత్తమరావుగారు యిట్లు వ్రాయుచున్నారు

ఇండియా ప్రభుత్వమువారు వయోజన విద్యకు 1949-50 సం॥రానికి 1,57,000 రు గ్రాంటు మంజూరు చేసినందున, దాన్ని పురస్కరించుకొని, యీ సం॥రం మార్చి 31 వ తేదీలోపుగా, యిదివరలో మంజూరు అయిన 450 వయోజన విద్యాకేంద్రములుగాక యింకొక 500 విద్యాకేంద్రములు స్థాపించడానికి ప్రభుత్వం వారుతీర్మానించినారు సాధ్యమైనంతవరకు వీటిని హయ్యర్ ఎలిమెంటరి పాఠశాలలకు సెకండరీ పాఠశాలలకు, కాలేజీలకు చెందిన కేంద్రాలుగ నెలకొల్పటం, కార్యనీతిగా అంగీకరించినారు కాబట్టి యిదివరలో శిక్షణ పొందియున్నా, పొందకపోయినా బోధకులు ఈ 500 కేంద్రాలు వెంటనే అరంభించు కొనవచ్చును స్థానికుడైన డిప్యూటి ఇన్‌స్పెక్టరుద్వారా, జిల్లా విద్యాధికారికి, అనుమతికొరకు దరఖాస్తు పెట్టుతూ యీ కేంద్రాలు అరంభించుకొనవలెను అనుమతి వచ్చేవరకు ఆగవలెనని నిర్బంధములేదు ప్రతికేంద్రము స్థాపించేటప్పుడు, ఆ కేంద్రమునకు సహాయము చేయడానికి, ఒక కమిటీనికూడ ఏర్పరచుకొనవలెను ఇట్లా ఏర్పడే కేంద్రాలలో, శిక్షణపొందని ఉపాధ్యాయులు ఉండడము, సంభవిస్తే, ముందుకు వారికి తరిఫీదు యివ్వడానికి ఏర్పాట్లు జరుగును ఈ 500 కేంద్రాలలో సుమారు 180 కేంద్రాలు తెలుగు దేశానికి నియమితమౌను ఇకండరీ పాఠశాలలు భగయిరాలు రాయలసీమలో తక్కువ కావడంచేత, తదనుగుణమైన రీతిగానే, రాయలసీమకు సంఖ్య ఏర్పడుతుంది తక్కినప్రాంతాలకు కొంచెము ఎక్కువ ఏర్పడుతుంది కాబట్టి ప్రయత్నము చేసికోదలచినవారు, అందులో ముఖ్యంగా యిదివరలో శిక్షణపొందినవారు, వెంటనే పని ప్రారంభించుకోవలెను ఈ అవకాశము జారవిడచుకోకూడదు

మంగాపురంలో రెండవసారి శిక్షణశిబిరం

4 యిదివరలో పడమటిలంకలోనున్నూ, మంగాపురంలోనూ, జరగనుచుండిన శిక్షణశిబిరాలలో పడమటిలంకలో రెండు పర్యాయములు, మంగాపురములో ఒక పర్యాయం జరుగవట్లు ఈ తర్వాత ఇండియన్ యూనియన్ మంగాపురంలో రెండవపర్యాయంకూడా కేంద్రము నడుస్తుంది

యీ నెల 28 వ తేదీనుండి రెండవ కేంద్రము మంగాపురంలోను, పడమటిలంకలో 29 తేదీనుండి మూడవ కేంద్రమును, ఆరు వారములు నడవడమగును బహుసంఖ్యాకముగా వారు కందియుండిన దరఖాస్తులనుంచి యీ రెండు కేంద్రాలకు కేంద్రము 1-కి 40 మందికొద్దున నిర్ణయం పూర్తిచేయడమైనది

ఇకముందు దరఖాస్తులు రాకపోవడవసరములేదు జిల్లా విద్యాధికారులకు పంపితే చాలును వారు పంపే జాబితాలనుబట్టి, యే జిల్లాలో శిక్షణశిబిరము నడుస్తుందో, ఆ జిల్లా విద్యాధికారి సెలక్షన్ చేస్తారు అట్టివారు శిబిరము ఆరంభమైన మూడు దినములలో వచ్చి చేరకపోతే సంఖ్యలు పూర్తిచేయటానికిమాత్రం వేరు తోక్యం కలిగించుకోకలను

నెల్లూరుజిల్లా కాంగ్రెసు సభ్యత్వం

రాష్ట్రపతికి ఫిర్యాదు

నెల్లూరు, జనవరి 14 ఇప్పటికి నెల్లూరు జిల్లాలో అర్హతా సభ్యత్వం 29 వేలు అయింది వీరందరు కాంగ్రెసు నిబంధనల ప్రకారం మెంబర్లుగా చేరినతర్వాత పైసా ఖద్దరు ధరించవలెను జిల్లా అంతా వెతికినా 500 పైగా ఖద్దరు ధారులు లేరని, అందులో కాంగ్రెస్ పని చేసే జరు పాతిక మందికూడా ఉండరని ఇదంతా మోసపు కాంగ్రెసు సభ్యత్వమని కావున ఈ విషయం విచారించి కాంగ్రెసు పరిశుద్ధతను కాపాడవలెనని వెన్నెలకంటి రాఘవయ్యగారు రాష్ట్రపతికి ఫిర్యాదు చేసిరి రాష్ట్రపతి 13 వ తేదీనే రాఘవయ్యగారికి జవాబువ్రాస్తూ గుంటూరు కృష్ణా జిల్లాలలో ఇట్టిసభ్యత్వం లక్షలకు మించుకున్నదనియు ఉచితరీతిని చర్యపుచ్చుకొందునని తెలిపిరి

14 వ తేదీన చల్లాయాసాదిబాలూర హాస్టల్లోని 40 మంది బాలబాలికలకు చుందూరు సుబ్బయ్యశ్రేష్ఠిగారు ఉచితముగా వొసగిన నూత్నవస్త్రములను జిల్లా కలెక్టరు మలయప్పకు గారు పంచిపెట్టిరి

కేవల సాంకేతిక సహాయం వల్ల ప్రయోజనంలేదు

ట్రూమన్ చతుర్థసూత్రంపింద బొంబైవర్గాల విమర్శ

బొంబాయి, జనవరి 15 పిక్షణలకు సహాయం చేసి నిమిత్తం ట్రూమన్ ప్రతిపాదించిన చతుర్థసూత్రంపింద ఇండియాకు ఎక్కువ సహాయం లభించవచ్చునన్న వార్తమీద స్థానిక ఆర్థిక నిపుణులు వ్యాఖ్యానిస్తూ "దానివల్ల ఇండియా ఆర్థిక సమస్యల్లో పెద్దమార్పులకలగదు" అన్నారు

చతుర్థసూత్రంకింద అమెరికా పనకపడిన దేశాలకు సాంకేతిక సహాయం చేస్తుంది

"ఇండియాకు ముఖ్యంగా కావలసినది పెట్టుబడి నం పథకనిర్మాణాలకు సలహా లిచ్చే సాంకేతిక నిపుణులుమాత్రం ఉండి వాటిని నిర్వహించటానికి తగిన ధనంలేక పోతే, సాంకేతిక సహాయంవల్ల ఏమీ ప్రయోజనం ఉండదు వ్యక్తిగతంగా పెట్టుబడి పెట్టటం జరుగుతుందన్న ఈ హామీదనే చతుర్థసూత్రం ప్రతిపాదించబడ్డది పనకపడిన దేశాలకుగల ఈ రెండు సమస్యలనూ కలిపి ఆలోచించవలసి ఉన్నది

ఇండియాలో సొంత పెట్టుబడులకు అనుకూల వాతావరణం లేనందువల్ల అమెరికన్ పెట్టుబడిదారులు ఇండియాకు పెట్టుబడి పెట్టటానికి ఎక్కువ అవకాశంలేదు అమెరికన్ పెట్టుబడిదారులు ఈ విధంగా భావిస్తున్నారని, ఇటీవల జరిగిన ఇండో-అమెరికన్ సమావేశం స్పష్టపరచింది అందువల్ల ఈ పరిస్థితులలో చతుర్థసూత్రం ఫలంకాక తప్పదు

ఇండియాకు, ఇప్పుడు అత్యవసరంగా కావలసినది పెట్టుబడిగల మేకాదు, ఆహార కూడా కావాలి నిజంగా దూరప్రాచ్యంలో ప్రజాస్వామ్యాన్ని నిలబెట్టాలనే అమెరికా భావిస్తున్నట్లయితే, ఆహార పరిస్థితి పరిష్కారంలో ఇండియాకు తోడ్పడాలి ఆహారసహాయం ఎందుకూ చాలని చతుర్థసూత్ర సహాయంకన్నా ఎన్నో విధాల మేలు చేయగలదు" అని వారు అన్నారు

విజ్ఞానవ్యాప్తికి చలన చిత్రాల దోహదం

పారిశ్రామికులకు దివాకర్ విజ్ఞప్తి

బొంబాయి, జనవరి 15 డాక్యుమెంటరీలనూ, వార్తాచిత్రాలనూ తయారుచేసి, ప్రజలలో విజ్ఞానవ్యాప్తి చేయటానికి ప్రభుత్వంతో సహకరించవలసిందిగా కోరుతూ, భారతప్రభుత్వ ప్రచారశాఖామంత్రి ఆర్ ఆర్ దివాకర్ ఫిలిం పారిశ్రామికులకు ఈ వేళ ఒక విజ్ఞప్తి చేశారు

భారతీయ విద్యాభవనంలో, అయిన గౌరవార్థం, ఫిలిం సలహాసంఘంవారు చేసిన విందుసందర్భంలో ప్రసంగించుతూ ఆయన ఇలా అన్నారు

"ఫిలింశాఖవారు ఇప్పటికి తయారు చేసిన కొన్ని డాక్యుమెంటరీలు అమెరికా మొదలైన దేశాలలో కియాలైన వాటితో సరిసమానంగా వున్నయ్ కొన్ని కలర్ చిత్రాలను ప్రోత్సహించాలనే వుద్దేశ్యం వుందిగాని ప్రస్తుతం డబ్బులేదు దేశంలో 3,000 సినిమా ప్రదర్శనశాలలున్నయ్ ఇనిగాక 1000 బాగా సంచారప్రదర్శనాలున్నాయి. వీటిద్వారా లక్షలాది ప్రజలకు సన్నిహితులకావటానికి సావకాశం యేర్పడ్డది ప్రభుత్వ ఫిలిం శాఖ కావలసిన అన్నివార్తాచిత్రాలనూ తయారు చేయలేదు ఫిలింపారిశ్రామికులు వాటిని యెక్కువగా తయారుచేసి ప్రభుత్వానికి సాయపడాలనికోరుతున్నారు" అన్నారు

ఫిలిం బోర్డు సభ్యులుగా వుంటున్న శ్రీమతి లీలావతి మున్షీ, బి శాంతారాం గార్లుకూడా తమవిందుకు హాజరైనారు

రాజ్యాంగపరిషత్ సభ్యులు శ్రీ ఎం మున్షీగారు, ఫిలిం పరిశ్రమ ప్రస్తుత పరిస్థితులను వివరించుతూ "గతంలో ఫిలిం పరిశ్రమ జానంతటదే అభివృద్ధికి రాగలిగింది కాని పరిస్థితంతా నేడు మారిపోయింది ఫిలింపరిశ్రమకు తగిన స్వాతంత్ర్యం వుంటేనేగాని పైకిరాలేని పరిస్థితి యేర్పడ్డది ఈపరిశ్రమకు ప్రభుత్వం తగిన రీతిని సహాయపడాలి" అన్నారు

రేడియో ప్రచార వ్యాప్తిని గురించి మాట్లాడుతూ శ్రీ దివాకర్ ఇలాఅన్నారు గ్రామగ్రామాన రేడియో సౌకర్యాలు ఏర్పాటుచేయటానికి ప్రయత్నాలు చేస్తున్నాం కానితగిన ఎలెక్ట్రిక్ సౌకర్యాలు లేవు, ఆ కారణంచేత బ్యాటరీల వల్లనడిచే రేడియో సెట్లను ఏర్పాటు చేయకోవలసి వచ్చింది తొలకరం సెట్లను విరివిగా తయారు చేయటానికి రేడియో సెట్ల ఉత్పత్తిదారులు ప్రయత్నించితే మంచి లాభాలుంటై," అన్నారు

బొంబాయికి శ్రీమతి విజయలక్ష్మిపండిట్ రాక

బొంబాయి, జనవరి 16 అమెరికాలో భారతప్రభుత్వ రాయబారిగా ఉంటున్న శ్రీమతి విజయలక్ష్మిపండిట్, అండనుంచి విమానంలో బయలుదేరి ఈవేళ బొంబాయి వచ్చినది ఇక్కడినుంచియీమె ఢిల్లీకి వెడుతుంది

కేంద్రప్రభుత్వోద్యోగుల ఫెడరేషన్ స్థాపన

జీతాలు కోతకు ప్రతిఘటన సంకల్పం

న్యూఢిల్లీ జనవరి 15 కేంద్రప్రభుత్వ ఉద్యోగులని తగ్గించడానికీ, జీతాలకోతనీ చేయటానికీ జరిగే ప్రయత్నాలను ప్రతిఘటించే నిమిత్తం ఢిల్లీలోని కేంద్రప్రభుత్వ ఉద్యోగుల సంఘాలు నిన్నటిరోజు కలిసి నేడొక ఫెడరేషన్‌ను స్థాపించినవి ఈ సంఘాలు నిన్న, నేడు జరిపిన ఒక సమావేశంలో ఈ నిర్ణయం చేయబడినది ఫిలిలో సభ్యులుగా ఉన్న ఉద్యోగుల సంఖ్య 10 వేలని తెలుస్తున్నది

సమావేశం 19 తీర్మానాలను చేసినది అందులో ముఖ్యమైనవి ఈ కింది ధంగా ఉన్నవి.

(1) ఉద్యోగాలనుండి ఉద్యోగులను తొలగించటమంటే ఆ ఉద్యోగిమీద ఆధారపడి ఉన్న కుటుంబాన్ని ఆకలి బాధకు గురి చేయటమే కనుక ఇతరత్రా ఉద్యోగం చూపకుండే కేంద్రప్రభుత్వం ఏ ఉద్యోగినీ తొలగించరాదు,

(2) మూడవతరగతి సుమాస్తాలకు కనీసం నెలకు 120 రూపాయలు, చప్రాసీలకు 60 రూపాయలు కనీసజీతం ఉండాలి ప్రస్తుతం సుమాస్తాలకు 55, చప్రాసీలకు 30 రూపాయలు మాత్రం ఇస్తున్నారు

(3) కేంద్రప్రభుత్వోద్యోగుల సంఘాలన్నిటినీ ప్రభుత్వం తక్షణమే గుర్తించి, క్రెడియబుల్ హక్కుల రిజిస్టరీ

(4) ప్రభుత్వోద్యోగుల సంఘ నాయకులను ప్రభుత్వం అరెస్టుచేసి విచారణ లేకుండా నిర్బంధించినందుకు నిరసన తెలుపబడినది

కేరళకాంగ్రెస్ అధ్యక్షుని రాజీనామా

కారణాల వివరణ

కాలికట్టు, జనవరి 15 కేరళరాష్ట్ర కాంగ్రెస్ సంఘం అధ్యక్షుడు పదవికి తమ రాజీనామా నివ్వటంలో గల కారణాలను వివరించుతూ శ్రీ కేలప్పన్‌గారు ఇలా ప్రకటించారు

"రాష్ట్రం యావత్తూ దొంగ వ్యాపారమూ, లంచగొండితనమూ, అవినీతీ, పోలీసు పరిపాలనా కలగలిసిపోయినై గాంధీ కాంగ్రెస్‌లో పూర్వపు ముక్కులేవీ లేవు కార్యవర్గంలోనున్న అధిక సంఖ్యాకవర్గం శీలం అసామాన్యం అందుచేత యీ అధ్యక్షుడదవిని నిర్వహించటం అసంభవకార్యంగా పరిణమించింది కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి ప్రజల ఆశలన్నిటినీ భగ్నపరిచింది త్యాగ, పరాక్రమశీలురుగల కాంగ్రెస్ వాదులు అధికారంలోకి వస్తే తమ కోరికలన్నీ తీరగలవని ప్రజలు ఆశించారు స్వాతంత్ర్యలబ్ధి జరిగి కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిందే కాని ప్రజలకన్నకలలన్నీ పెరికలయినై" అన్నారు.

"చాలా రాష్ట్రాలలో మంత్రులమీదా, శాసన సభ్యులమీదా, పరిశ్రమలకోసం పెరవరలాడుతున్నారనీ, అవినీతీ, లంచగొండితనం ప్రబలుతున్నదనీ వస్తున్న అభియోగాలను గురించి ఇలా అన్నారు "తమ శక్తినా కొలతగాక పోతే కేంద్రానా న్యాయం జరుగుతూంటే, మద్రాసు మంత్రులు పరస్పరం చేసుకున్న నిందారోపణలను, ఉదాత్తులైన ప్రజలు క్షమించే సావకాశం వుంటుంది

"పోలీసు పరిపాలన యింత కనిష్ఠ పరిస్థితికి దిగజారిపోవటం నేనెప్పుడూ ఎరగను ముంబాయిలో, కడచిన సంవత్సరం, ఎన్నో హత్యలు జరిగినై. ఈ సాంతకు లెవరో ఇంతవరకు అచూకీ తేలలేదు దొంగవ్యాపారం విచ్చలవిడిగా సాగుతోంది ఈ వ్యవహారంలో అగ్రాధికారులకూ దొంగవ్యాపారులకూ సంబంధం వుందని ప్రజలు బహిరంగంగా చెబుతున్నారు"

"రాజకీయ బాధితులకు యేవో భూములూ పుట్రాయిచ్చి జాతీయసేవచేసినవారికి సహాయపడతామంటే నేను అభ్యంతరం చెప్పను కాని కేవలం కాంగ్రెస్ వాది అని చప్పకున్నంతమాత్రం చేత, తమ అధికారబాధ్యతలను సక్రమంగా నిర్వర్తించటానికి అవసరమైన దక్షతలేని అసమర్థులను అధికారస్థానాలలోనికి తొయ్యటాన్ని నేను పూర్తిగా గర్హించుతున్నాను"

"ఏ అధికారంలోకి రావాలన్నా కాంగ్రెస్ సభ్యత్వం ఒక నిరాఘాటమైన అనుమతిపత్రంగా పనికివచ్చే పరిస్థితి అంతా యేర్పడ్డది" అన్నాడు

ఈజిప్టులో వాఫ్‌పక్ష ప్రభుత్వం

పార్లమెంట్‌లో అట్టిబలమైన ప్రాతికూల్యం వుండదట

కైరో, జనవరి 15 ఈజిప్టు కొత్త పార్లమెంటు లేపు సమావేశమవుతున్నది ఈ పార్లమెంటులో అధికసంఖ్యాక సభ్యత్వం సంపాదించుకొన్న వాఫ్ద్‌పార్టీకి అట్టిబలమైన ప్రతిపక్షం ఉండదని తేలిపోయింది

లిబరల్ కాన్‌స్టిట్యూషనల్ పార్టీ నాయకుడు హుసైన్ హెకాల్‌పాషా, తాను సాబిస్టులతో కలవకుండా ఒంటరిగానే వాఫ్దుపార్టీ ప్రభుత్వానికి ప్రతిపక్షంగా వ్యవహరిస్తానని చెప్పాడు ఈపార్టీ తరఫున పార్లమెంటులో 26 గురు ప్రతినిధులున్నారు ప్రతిపక్షాలలోబలీయమైనవి యివే, మొన్నటి ఎన్నికలలో వాఫ్దుపార్టీకి, మిగతా పార్టీలన్నింటికి లభించిన స్థానములకంటె రెట్టింపు పైగావచ్చినవి నహాస్‌పాషా ప్రధానిగా వాఫ్దు మంత్రివర్గం యేర్పాటైంది నహాస్‌పాషా ఈజిప్టు ప్రధాని అవడం యిది ఏడవసారి

కామన్వెల్తు రాజ్యాలకు అమెరికా తోడ్పడాలి

"న్యూయార్క్ టైమ్సు" సూచన

న్యూయార్క్, జనవరి 15 లండంలో సమావేశంలో కామన్వెల్తు రాజ్యాలు పరస్పరం సహాయపడేందుకు ఒక కార్యక్రమం యేర్పాటు చేసుకొన్నవని, యీ కార్యక్రమం సక్రమంగా అమలు జరుగుటకు, అమెరికా హృదయపూర్వకంగా సహకరించాలని అవసరమైతదవము, ఉచితమైన సలహాలు యిచ్చి తోడ్పడాలని న్యూయార్క్ టైమ్సు పత్రిక యివ్వాళ సంపాదకీయంలో వ్రాసింది

యూరప్‌ఖండ ఆర్థికాభివృద్ధికి అమెరికా గైకొంటున్న నిర్దుష్ట చర్యలకూ, ఆసియాఖండ అభివృద్ధి విషయంలో అమెరికా ప్రభుత్వ ప్రకటనలకు గల తారతమ్యాన్ని పేర్కొన్నది ఆసియా విషయంలో యెక్కువ ఒప్పందాలకు లోనవడానికి అమెరికా యిష్టపడటంలేదు

"ఈ దిశకు పేర్కొన్నవిధంగా అమెరికా ఆసియారాజ్యాలకు తోడ్పడవచ్చునని సంబాదకీయం సూచిస్తున్నది ఐక్యఇండోనేషియా బుక్కు దరఖాస్తులు పెట్టుకొంటే, వాటిని పరిశీలించడం అధికారదక్షత ఒడంబడికకు ఫ్రాన్సు ఆమోదించినవెంటనే ఇండోచైనాలో బావ్‌దాయ్ ప్రభుత్వాన్ని గుర్తించడం, కొరియా, ఫిలిప్పీన్‌లను బలపర్చడం, బర్మాకు అమెరికా సహాయం విషయమై కామన్వెల్తు రాజ్యాలతో సంప్రదింపులు ప్రారంభించడం"

ఫిన్లండ్ అధ్యక్ష ఎన్నికలు

హెల్సింకీ, జనవరి 16 —ఫిన్లండ్ అధ్యక్షుడు పదవికి రేపు ఎన్నికలు జరగబోతున్నవి. ప్రస్తుత అధ్యక్షుడు పాసికివి, రైతు పార్టీ నాయకుడు కెక్కోనెన్, కమ్యూనిస్టు ప్రతినిధి పెక్కాలా, పోటీ చేస్తున్నారు

పాసికివిని సోషలిస్టులు, కన్సర్వేటివ్‌లు, మితవాదులు, స్వీడిష్ అల్ప సంఖ్యాకులు సమర్థిస్తున్నారు రైతుపార్టీ పార్లమెంటులోని పార్టీలన్నిటిలోకి పెద్దది

ఫిన్లండ్ అధ్యక్షుని కాలపరిమితి 6 ఏళ్లు కాని నాలుగేళ్ల కిందట ఫీల్డ్ మార్షల్ మానర్‌హైం అధ్యక్షుడు పదవికి రాజీనామా నివ్వటంవల్ల అధ్యక్షుడైనందున పాసికివి ఇప్పుడు ఎన్నికల పెద్దుగోవలసి వస్తున్నది

కొత్త అధ్యక్షుని ఎన్నిక అయిన తరవాత మిశ్రమ మంత్రి వర్గాన్ని నెలకొల్పాలని అన్ని పార్టీలు ఒప్పందం చేసుకున్నట్లు తెలుస్తున్నది

కీ॥ శే॥ గుండు లక్ష్మణశాస్త్రిగారు

కాకినాడ, జనవరి 15 ఈ తాలూకా పేరంగి కాపురస్థుడు సుప్రసిద్ధ విద్వత్కవి గుండు లక్ష్మణశాస్త్రిగారు 12వ తేదీన 67 వ యేట స్వర్గారోహణమైన మరణించిరి వీరు "శ్రీరామచంద్రదివ్యచరిత్రము" "శ్రీరాము పాదుకాపాలము" మున్నగు గ్రంథములు రచించిరి, ఆనంద రామాయణమును 10 వేల గద్యపద్యములతో "ఆంధ్రానందరామాయణ" మను పేర పూర్తిగ సమాదించి శతావధాని చెళ్లపిళ్ల వెంకటశాస్త్రిగారు మున్నగు ప్రముఖుల ప్రశంస పొందిరి వీరికి ముప్పురు పుత్రులు ఇరువురు పుత్రికలు కలరు

తాడేపల్లిగూడెం తాలూకా యీనాం దారి, అగ్రహారందారి, మొఖాసాదారీ రైతుల సమావేశం యీ నెల 20 వ తాడేపల్లిగూడెంలో తాలూకా కాంగ్రెస్ కార్యాలయంలో జరుగనుందని వెలిగెడ్డి సత్యనారాయణగౌడ్ గారు తెలియజేస్తున్నారు

ఆమె డాల్డాతో వండాలని పట్టుపట్టుచున్నది

-కుటుంబము ప్రతిరోజువాడే శక్తిని తిరిగితెచ్చుకొనుటకు సహాయపడుటకు!

సరియైన ఆహారములో మీకు కావలసిన క్రొవ్వుపదార్థమును డాల్డాను

HVM 1121 2 TL

జోధ్‌పూర్ కమర్షియల్ బ్యాంక్ లిమిటెడ్.

(జోధ్‌పూర్ సంస్థానములో ఇన్‌కార్పొరేటు చేయబడినది పెండ్లిబాత్మక తరిమతమైనది)

హెడ్డాఫీసు జాలోరి గేట్ జోధ్‌పూర్ చేర్మన్ నారాయణ లాల్ ఐఎస్ఓ ఆర్

వారిచేసిన మూలధనం రు 1 00 00 000 | చెల్లించబడిన మూలధనం రు50 00 000

రిజర్వు ఫండు రు 8 00 000

పేవింగ్సు బ్యాంక్ అకౌంటు:— పేవింగ్సు బ్యాంకు అకౌంట్లమీద 5 రూపాయల బాకీయము లో రు 20 000/ వరకు రోజువారీ నిలవలమీద సాలుకు 1½% వంతును గాని కనీసపు నెలవారీ నిలవలమీద సాలుకు 1¾% వంతును గాని, డిపాజిట్లు యిచ్చప్రకారము వడ్డీ యివ్వబడును వరసమైన రేట్లలో కొత్తడిపాజిట్లు డిపాజిట్లు అంగీకరింపబడును అన్నిరకముల బ్యాంకింగ్ వ్యాపారము చేయబడును

మద్రాసు బ్రాంచి,
26, గోవిందప్ప నాయక్ స్ట్రీట్
సికింద్రాబాద్ బ్రాంచి,
కింగ్సువే, సికింద్రాబాద్ (డక్కన్)

సి. హెచ్. దివాన్జీ,
మేనేజరు

మా యిండ్లకు ఇదేనా శ్రేష్ఠమైన తెల్లపెయింటు?



ఒరిజినల్ 346 మాదిరిలను గుర్తించి జాగ్రత్త

వెల్లింగ్ ఏజంట్లు టి ఏ పైర్ అండ్ కంపెనీ (మద్రాసు) లిమిటెడ్,
100 ఆర్మీనియన్ వీధి మద్రాసు
ఉత్తర సర్కారులకు సబ్ ఏజంట్లు శ్రీ పాద రామయ్య కాకినాడ

"ప్రభుత్వపైఖరే మాసమ్మెకు కారణం"

హైద్రాబాదు కార్మికుల సభలో మజ్దూర్ నాయకుల ప్రసంగాలు

హైద్రాబాదు, జనవరి 16: హైదరాబాదు మజ్దూర్ సంఘమునకు చెందిన కార్మికులు సమ్మె ప్రారంభించి నేటితో అరరోజులైనది. పరిస్థితిలో ఏమీ మార్పులు లేవు.

కేంద్ర సెక్రటేరియట్ సమీపంలో నేటి ఉదయం కార్మికులు సమావేశమయ్యారు. అఖిలభారత హిందూ మజ్దూర్ సభ కార్యదర్శి సభ్యులు వి. బి. కర్ణిక్, హైద్రాబాద్ మజ్దూర్ సంఘాధ్యక్షుడు బి. ఎస్. మహదేవసింగ్ సభలో ఉపన్యసించారు. కార్మికుల కోర్కెలను సమర్థిస్తూ, కార్మికుల సమ్మె నిర్నయం ప్రభుత్వపైఖరి ఫలితమేనని వి. బి. కర్ణిక్ అన్నారు. కార్మికుల కోర్కెలు న్యాయసమ్మతమైనవనీ, సమ్మె ప్రారంభం కావటానికి చాలాముందే వాటిని ప్రభుత్వం ఆమోదించి వుండవలసిందనీ ఆయన అన్నారు. "ఇండియా ప్రజాస్వామిక రాజ్యం. కార్మికుల కోర్కెలు న్యాయసమ్మతమైన పైతే ఆమోదించామని భారత ప్రధాని ఇదివరకు స్పష్టం చేశారు. అందుచేత కార్మికుల కోర్కెలను హైద్రాబాదు ప్రభుత్వం సందేహించకుండా గుర్తించాలి. కార్మికులు రాజకీయ లక్ష్యముల కోసం కాక, అధిక జీతాల కోసమే పోరాడు తున్నారని నేను స్పష్టం చేయగోరుతున్నాను. ఉత్పత్తి నధికం చెయ్యాలని ప్రభుత్వ మెంత ఆతురతగా వుందో, కార్మికులూ అంతే ఆతురపడుతున్నారు. వారికి సరియైన జీతాలివ్వక పోతే అధికోత్పత్తి సాధ్యంకాదు. మీరు కృతనిశ్చయులై, శాంతచిత్తులై ఉండండి. హిందూ మజ్దూర్ సభ నాయకులతో ఇక్కడి సమ్మె పరిస్థితిని గూర్చి నేను చర్చిస్తాను, వారు చేయ గలిగిన సహాయం చేయగలరు."

మహాదేసింగు మాట్లాడుతూ, గతరాత్రి ముఖ్యమంత్రి వెల్లోడిగారు రేడియోలో ప్రసంగిస్తూ, న్యాయమైన కోర్కెలను అంగీకరిస్తామన్నారనీ, అయితే ఏ కోర్కెలు న్యాయసమ్మతం కాదో చెప్పలేదనీ, చెప్పివుంటే వాటి విషయమై తాము చర్యలు తీసుకొనటానికి వీలుండేదనీ అన్నారు. మజ్దూర్ సంఘం వారి సామాన్య కోర్కెలేగాక ప్రత్యేకకోర్కెలు కూడా ప్రభుత్వానికి తాము నివేదించామని ఆయన అన్నారు. (స్వ వి)

"హైదరాబాద్ బులెటిన్" అనే ఇంగ్లీషు దినపత్రిక నాలుగు రోజులుండి ఆగిపోయి నేడే తిరిగి వెలికి వచ్చినది. కాని నేటి సంచికలో రెండు పేజీలే మాత్రమే ఉన్నవి. ఇతర దినపత్రికలు కూడా లేవు ఇదేమాదిరిగా ప్రకటితం కాగలవని తెలుస్తున్నది.

గనుల కార్మికులకు సదుపాయాలు

సికింద్రాబాదు, జనవరి 16: గనుల కంపెనీలలో పని చేసేవారికి, ముఖ్యంగా భూగర్భంలో పని చేసేవారికి పనిచేసే షరతులు, నిబంధనలు, గంటలు నియమితం చేస్తూ హైదరాబాదు ప్రభుత్వం ఒక నూత్న నిబంధన చేసింది. ఈ నిబంధన పనిచేసే బాలురకుకూడా వర్తిస్తుంది. తల్లులు పనిలోకి వెళ్లినప్పుడు శిశువులను సంరక్షించేందుకు ఒక నిలయము, ఒక కేంద్ర శరణాలయముగూడ ఈ నిబంధనానుసారంగా నిర్మించబడతాయి. ఒకటి గాని, ఎక్కువగాని గనులున్న ప్రాంతంలో పారిశుద్ధ్య సంఘాన్ని ఏర్పరచటానికి కూడా ఈ నిబంధన ప్రభుత్వానికి అధికార మిస్తుంది.

అంబాయ్‌గ్రామంలో పరిస్థితి

హైద్రాబాదు, జనవరి 14: ఈ నెల 12, 13 లో అంబాయ్‌గ్రామంలో జరిగిన తీవ్రసంఘర్షణల ఫలితంగా ఏర్పడినపరిస్థితిని గమనించటానికి హైద్రాబాదు డిప్యూటీ పోలీసు ఇన్‌స్పెక్టరు జనరల్ రావు బహదూర్ సి. కె. నాయర్ నేటి ఉదయం విమానంలో బైరంగాబాదు వెళ్లారు.

నాడూరాంగాడ్సే వాఙ్మూలంపై నిషేధం

హైద్రాబాదు, జనవరి 16: నాథూరాంగాడ్సే వాఙ్మూలమును తిరిగిముద్రించటం, అమ్మటం, లేకపంచటం, ఇకమీద జరగరాదని, దానినకళ్లు అన్నిటినీ ప్రభుత్వానికి సమర్పించాలనీ హైదరాబాదు ప్రభుత్వం ఉత్తర్వు చేసింది.

బైరంగాబాదులో అగ్నిప్రమాదం

బైరంగాబాదు, జనవరి 15: నూలు కర్మాగారీ ఫ్యాక్టరీలు నాలుగింటిలో నేటి ఉదయం అగ్నిప్రమాదం జరిగింది. సుమారు 75 వేల రూపాయల నష్టం వాటిల్లింది. అగ్నిని నిర్వాణకదళములు ఒకగంటసేపు అగ్నితో పోరాడి చివరకు అర్పగలిగినవి. ప్రమాద కారణం తెలియలేదు.

న్యూఢిల్లీ లేఖ

కేంద్ర విద్యా విధానం: రాష్ట్రప్రభుత్వాల ధోరణి

గతవారం మౌలానా ఆజాద్ కటకంలో కాంగ్రెసు కార్యకర్తలను ఉద్బోధిస్తూ చెప్పినమాటలపై న్యూఢిల్లీలో చర్చలు సాగినవి. అవినీతివల్లా, స్వార్థంవల్లా చైనా జాతీయవాదులు ఒక్కటయ్యారే ఏవిధంగా పతనమైనదీ చూసి గుణపాఠం నేర్చుకోమనీ, కాంగ్రెసు మంత్రులకూ కాంగ్రెసు సంస్థలకూ ప్రజలకూ మధ్య స్నేహసంబంధాలు లేకపోతే కాంగ్రెసుగతేమవుతుందనీ మౌలానా సాహెబు హెచ్చరించారు. ఈ హెచ్చరికపై ఇక్కడ రెండువిధాలా వ్యాఖ్యానాలు బయలుదేరినవి. మొదటి సంగతి, కాంగ్రెసు వ్యవస్థాపన స్వాతంత్ర్య పరిస్థితికి అనుగుణంగా ఇంకా మారలేదు. రెండవది, కాంగ్రెసు ప్రధాన నాయకులందరూ మంత్రులుగా ఉండడం వల్ల కాంగ్రెసు సంస్థను నిర్వహించే పని అసమర్థులపై పడింది. ప్రభుత్వంలో లేని వారు అందులో ప్రవేశించడానికి ఎత్తులు వేస్తున్నారు.

విద్యాశాఖయొక్క కేంద్ర సలహాసంఘంవారి మూడవ సమావేశాన్ని ప్రారంభిస్తూ మౌలానా ఆజాద్, విద్యానియమం రాష్ట్ర వ్యవహారమనీ, అయినా ప్రస్తుత పరిస్థితిలో విద్యాభివృద్ధికిగాను కేంద్రం తగినంత బాధ్యత వహిస్తేనేగాని విద్యా సమస్య పరిష్కారం కాదనీ, ప్రణాళికలు సిద్ధంగానే ఉన్నవిగాని వాటిని అమలు జరపడానికి ద్రవ్యంలేదనీ అన్నారు. ప్రాథమిక విద్యావిధానం ప్రారంభించి సాంఘిక విద్యావిధానానికి పునాదివేయడానికిగాను 1949-50 లో 11 కోట్లు ఖర్చుచేద్దామని అనుకొన్నామనున్నారు. కేంద్ర ప్రభుత్వం వారు బోర్డువారి శిఫార్సును ధనాభావం వల్ల అమలు జరుపలేరని కేంద్ర విద్యాశాఖ తెలిపింది. ఉపాధ్యాయుల వేతనాలు పెంచడానికి ధన సహాయం చేయవలసినది కేంద్రమే అనే సమస్య కలుగుతుంది రాష్ట్రాలలోని పోలీసులు, వైద్యులు, సబ్‌స్టాఫ్ వేతనాలు పెంచడానికి కేంద్రం ధన సహాయం చేస్తుందా? ఢిల్లీలోని విద్యా సంస్థలలో ప్రభుత్వం నుర్తించిన వాటి కింద అయే జీతాల ఖర్చులో నూటికి 90 వంతులు కేంద్రం ఇస్తుంది. మిగిలిన 10 వంతులు కూడా తానే ఇచ్చి విద్యాసంస్థలను ఎందుకు స్వాధీనం చేసుకోదో తెలియదు. ఢిల్లీ ఉపాధ్యాయుల జీతాలకంటె ప్రైవేటు ట్యూషన్లు ఇనుమిక్కిలిగా పెరుగుతున్నవి. దీని ఫలితంగా ట్యూషను కిచ్చుకోగల విద్యార్థులు పరీక్షలలో ఉత్తీర్ణులవుతున్నారు. పేద విద్యార్థులు కమ్యూనిజం వారకు వేచి ఉండవలసి వస్తున్నది.

ఇంకొక గొప్ప సంఘటన దేశంలో శరీర వ్యాయామం పెంపొందించడానికి గాను కేంద్ర బడ్జెటులో లక్షరూపాయలు ప్రత్యేకించ బడింది. ధనాభావం చేత ఈ మొత్తం 50 వేలకు తగ్గించబడింది. ఇందులో 10 వేలు శ్రీ హనుమాన్ వ్యాయామ మండలికి ఇచ్చారు. వీరు స్టాక్‌హోంలో జరిగిన ప్రపంచ వ్యాయామ ప్రదర్శనాలలో పాల్గొన్నారు. వీరి ప్రదర్శనాలు మెచ్చుకోబడ్డవట. ఆనిధిని వ్యాయామాభివృద్ధి జరిగింది కలకత్తా అలహాబాదు, ఢిల్లీ మొదలైన చోట్ల జరిగిన సమావేశాల కింద ఎంత ఖర్చయిందీ నివేదికలో లేదు. ఈ ఖర్చు శారీర వ్యాయామం కింద జరిగినట్టు భావించాలి.

సాంఘిక, వయోజన విద్యలను గురించి చాలా అట్టహాసం జరిగింది. దీనికి గాను రెండు పథకాలు తయారైనవి. ఒకదానికి 119,33,05,000 రూపాయలున్నూ రెండవ దానికి 136 23,95,200 రూపాయలున్నూ ఖర్చవుతుందని అంచనా వేయబడింది. ఈ పథకాలలో వ్రాయడం, చదవడం అతి కనీస ప్రమాణాలలో ఉంటుంది.

సాంఘిక విద్యా విధానంలో అయిదు శాఖలు. ఆరోగ్య శౌచాలు. కుటుంబ సాంఘిక జీవనము, వృత్తులు, సాహిత్య సాంస్కృతిక వ్యాపకాలూ క్రీడా వ్యాపకాలూనూ.

1. ఆరోగ్య శౌచాలు: ఆహార పానీయాలు - ఆకలితీరు భోగం - శరీర పోషణ - దుస్తులు - బాహ్యాంతర శౌచం - వెలుతురు, గాలి, నీరు-సాధారణ వ్యాధులు, నాటివాకిన్స్.

2. కుటుంబ, సాంఘికజీవనం: కుటుంబంలోని వ్యక్తుల సంబంధాలు-పిల్లల పోషణ-గృహనిర్వహణ-ఇతి పొరుగువారు-సంఘంలో కుటుంబం-వివాహం వగైరా.

3. వృత్తులు: (1) వ్యవసాయం: నేల, విత్తులు, నాట్లు; పంటలమార్పు, ఋతువులు-ఎరువులు-పంటల రక్షణ, సహకారసేద్యం-పాడి, తేనెటీగల పెంపకం-కోళ్లపెంపకం, చేపలు (2) గృహపరిశ్రమలు-వడకడం, నేయడం-నవారు, జంపఖానాల నేత, అల్లిక, వలలు అల్లడం, బుట్టలుచేయడం, పడ్రంగం, తోలుపరిశ్రమ, పేపుపరిశ్రమ, సబ్బుచేయడం, పళ్లు నిలవచేయడం. (3) పరపతి, బాంకింగు-క్రయ విక్రయాలు.

4 సాహిత్య, సాంస్కృతిక వ్యాపకాలు: (1) బాగా చదవడం-ఉత్తరాలు వ్రాయడం-మనిగూర్డగు ఫొటోలు నించడం-మాయాలు గణితం. (2) గ్రామ,జిల్లా రాష్ట్ర, దేశ, ప్రపంచాలను గురించి సూలజ్ఞానం-మహాపురుషుల జీవితకథలు. (3) స్వపరిపాలన- పౌరుల విధులు- వోటు ప్రాముఖ్యం-పంచాయతీ విధానం-స్థానిక సంస్థలు, జిల్లాబోర్డులు - మునిసిపాలిటీలు-రాష్ట్రశాసనసభలు. (4) చట్టాలు, సాంఘికాచారాలు, మర్యాద, వినయం, సహకారం, సహనం. (5) గ్రంథాలయాలు

5. క్రీడాన్యాపకాలు: ఇంటా బయటా ఆడే ఆటలు-పోటీలు-జానపద నృత్యాలు-సామూదాయిక గానం-నాటకాలు-సినిమాలు-వేడుక వ్యాపకాలు.

పైన పేర్కొన్న కార్యక్రమంతో సాంఘిక విద్య రోజుకు 2 గంటలు చొప్పున 6 నెలలలో ముగుస్తుంది. 12-21 మధ్యవయసు వారుకొక తరగతి 21-45 వయసువారు మరొకతరగతి. పై కార్యక్రమంలో మొదటి నాలుగు అంశాలూ వారానికి 5 రోజులు (సోమవారం నుంచి శుక్రవారం వరకూ) కేర్పడతాయి. మిగతా రెండు రోజులు క్రీడాన్యాపకాలకు ప్రత్యేకించబడతాయి. 6 నెలల విద్యముగిసిన అనంతరం విద్యార్థులకు పరీక్షలు జరిగి నెగ్గినవారికి సర్టిఫికెట్లు వగైరా లివ్వబడతవు; ప్రత్యేకతలు చూపినవారికి బహూకృతు లివ్వబడతవి.

విద్యా ప్రదానంపుస్తకాల సహాయంతోనూ, నోటిమాటలతోనూ జరుగుతుందిగాని సాధ్యమైనంతవరకు భౌతికసాధనాలు కూడా ఉపయోగించబడతవి.

ఈవిధంగా 365 గంటల కాలంలో వయోజనులందరూ అక్షరాస్యులు చేయబడతారు. వారికి అక్షరాస్యులని పట్టాలివ్వబడతవి. ఐక్యరాజ్య సమితి వారి వార్షికగ్రంథంలో ఇండియాలో అందరూ అక్షరాస్యులే అని ప్రకటన జరుగుతుంది విశ్వవిద్యాలయాలు కూడా సాధించలేని కార్యం రోజుకు రెండుగంటల విద్యవల లభిస్తుంది. ఈ ప్రణాళిక అమలు జరగడానికి లక్షమంది ఉపాధ్యాయులెలా అవసరం ఉంటారు. ఇది నిజంగా గొప్ప ప్రణాళికే.

విశాఖజిల్లాలో పశువుల వ్యాధినివారణకృషి సమీక్ష

(స్వకీయ విలేఖరి)

విశాఖపట్టణము, జనవరి 14: పొరుడు వ్యాధి లేక ముసర అనే "పశువులప్లేగు" నివారణోద్యమం 13 నెలలక్రితం ప్రారంభింపబడినది. నిన్న భోగిపండుగతో సమాప్తి అయినది.

ఈ 13 నెలలలో జిల్లా మొత్తములో వున్న 40 లక్షల పశు సంపదలోనూ 30 లక్షల పశువులకు ప్లేగు ఇంజక్షనులు ఇచ్చి పొరుడువ్యాధి వాత పడకుండా రక్షించటమైనది. నిన్న ఇక్కడ పశువుల వైద్యులు సమావేశమై సమాపిదినము జరిపారు. డిస్ట్రిక్టు బైటరినరీ ఆఫీసరు డాక్టరు, వై. కామేశ్వరరావుగారు అధ్యక్షతవహించారు. ఉద్యమ అధికారులు డాక్టరు యస్. జోసఫ్‌గారు, "ఆంటీ రెండర్ పెస్టు" ఉద్యమములో పాల్గొన్న బైటరినరీ డాక్టర్ల నందరునూ వారు చేసిన శాఘనీయమైన పనికి అభినందించి ఇలా అన్నారు. విశాఖజిల్లా మొత్తము 9,068 చదరపుమైళ్లు విస్తీర్ణముతో, 40 లక్షల పశు సంపదతో బెల్జియం దేశముతో సమానముగా నున్నది.

మద్రాసుప్రభుత్వము ఇటువంటి ఉద్యమము మొదట ప్రారంభించుట ఇదే మొదటి పర్యాయము. అందులోనూ ఉత్తర సరిహద్దుగావున్న విశాఖజిల్లాలో ప్రారంభించుటకు కారణములున్నాయి. పొరుడు వ్యాధి ఒరిస్సా రాష్ట్రము, మధ్యపరగణాలనుంచి విశాఖజిల్లాకు సంక్రమించి రాష్ట్రములో బాగా దక్షిణాదినవున్న జిల్లాలకుకూడా వ్యాపించి అనేకలక్షల పశువులను చంపివేస్తూంది. ఈ పేరు దక్షిణ జిల్లాలలో ప్రచారంకకుండా ఒక "బెల్టు" తయారుచేయటమూ, ఈ జిల్లాలో పశు సంపదకు పొరుడువ్యాధి సోకటమునకు వీలులేకుండా చేయటకుకొరకూ ప్రభుత్వము ఈ ఉద్యమాన్ని తలపెట్టింది.

ఇంతవరకూ జరిగిన కృషిలో నేకరించిన అనుభవాన్ని ఉద్యమములో పాల్గొన్న డాక్టరు తమ జిల్లాలకు వెళ్లిపోయిన తరువాత పశురక్షణకొరకు ఉపయోగపరుస్తారని ఆశిస్తున్నాను.

డాక్టరు బి. సాంబమూర్తిగారు, మానవుల ఆరోగ్యములను కాపాడుటకూ, వారికి చికిత్సాలయములు నెలకొల్పుటకూ, ధనాధికులు ఎలా అయితే ద్రవ్యసహాయము నేసి ప్రభుత్వముతో సహకారము చేసి తోడ్పడుతున్నారో-అలాగే పశుసంపదను కాపాడుకొనుటకూ-వృద్ధిచేసుకొనుటకూ అన్ని విధములా తోడ్పడవలెనన్నారు. డాక్టరు వి. వి కృష్ణారావుగారి అభివందనములతో సమావేశము ముగిసింది.

పొరుడువ్యాధి, ముసరా అనే పశువుల ప్లేగుకు ఇంగ్లీషులో "రెండర్ పెస్టు" అంటారు. ఈవ్యాధి సోకగానే పశువు పొరుకొంటుంది. జ్వరంవస్తుంది. వారము రోజులు తిరగకుండానే చచ్చిపోతుంది. ఈ వ్యాధికి తెలుగు వైద్యము లేదనుచున్నారు.

శివాలయంలో గంగోద్భవము

ధర్మవరం, జనవరి 15: నిన్న ఉత్తరాయణ పుణ్యకాల సందర్భమున, చెలువు దగ్గఱ నున్న శివాలయమున శివలింగమునకు శ్రీ చక్రముల నడుమగల తొట్టిలో కొంతి గంగోద్భవమైనట్లు తెలిసినది. పూర్వకాలమున నిచట గంగ నిండుగ వచ్చుచుండినట్లు చెప్పుదురు. తక్కిన కాలమున ఇందు తేము కూడ ఉండదట. (స్వ. వి.)

శ్రీకృష్ణ

"ఆంధ్రపత్రిక" విలేఖరి

రట. కాని 588 లక్షలు మాత్రమే ప్రత్యేకించడానికి వీలయిందట. ఆరు నెలల అనంతరం ఈ మొత్తంలో 153 లక్షలు తగ్గించబడిందట. ఈవిధంగా వెనుకడుపు వేసి, నూటికి 14 వంతులు అక్షరాస్యులు లేని 35 కోట్ల జనాభా గల దేశంలో విద్యకొరకు కేంద్రమునుంచి 4న్నర కోట కన్నలభించలేదు. బ్రిటిషువారి పరిపాలన కింద రక్షణ జాస్తిగా ఉన్నదని మనము విమర్శించినప్పటికీ మన ప్రయత్నాలన్నీ విఫలమై ఈ ఖర్చు పెంచవలిసి వచ్చినదనీ, బ్రిటను కూడా ఇదేస్థితిలో ఉన్నప్పటికీ విద్యాశాఖయొక్క వ్యయాలు తగ్గించబడలేదనీ మౌలానా ఆజాదు అన్నారు.

బ్రిటనుకూ ఇండియాకూ పోలికలేదు. బ్రిటనులో ఉన్నది ఏకప్రభుత్వం. ఇండియాలో ఉన్నది ఫెడరలు ప్రభుత్వం. బ్రిటనులో సాంఘిక బాధ్యతలన్నీ కేంద్ర ప్రభుత్వంపై ఉంటవి. ఇండియాలో 1921 నుండి విద్యాస్వయపరాలు రాష్ట్ర ప్రభుత్వాలపై ఉండినవి. అంతేగాక దేశీయ రాజ్యాలలో ఇండియా బ్రిటనులకు పోలికలేదు. పై పెచ్చు బ్రిటనులో ఉపన్యాసాలివ్వగు, పనులు చేస్తారు. బ్రిటనులో జాతీయ వికాసమున్నది. ఇండియాకు సంబంధించినంత వరకు యథార్థ పరిస్థితి చూతాం.

కేంద్ర సలహాబోర్డు వారి శిఫార్సులపై తీసుకోబడిన చర్యలను గురించి బీహారు, ఒరిస్సా, తూర్పు పంజాబు రాష్ట్రాలవారు మాత్రమే సమాధానాలు వ్రాసినట్టు కేంద్రవిద్యాశాఖ దుకున్నది. తూ. పంజాబురాష్ట్రం చెప్పినదల్లా ఏమంటే శిఫార్సులు పరిశీలించ బడుతున్నవని మాత్రమే. ఏడు శిఫార్సులు జరిగితే, బీహారు ప్రభుత్వం అందులో ఒక దానిని గమనించింది. మరొక దాని విషయం సమాధానం లేదు. రెంటిని గురించి ఆలోచన జరుగుతున్నది. మరి రెండు అమలు జరుగుతున్నవి.

బోర్డువారు కింద లేదు కేంద్ర ప్రభుత్వానికి మూడు శిఫార్సులు చేశారు. సెకండరీ విద్యాసంఘాన్ని నియమించడం గురించి ఆలోచన జరుగుతున్నది. మిగిలిన రెండు శిఫార్సులు అమలు చేయడానికి డబ్బులేదు.

రాష్ట్రాలు కేంద్రం నుండి ఉబ్బుపుచ్చుకొంటవిగాని, అనంతరం నిర్ణయాలు అమలు జరపడం గురించి ఏ చర్యలు తీసుకొన్నదీ కూడా తెలుపాలని లక్ష్యం ఉంచవు.

ఒక ఉదాహరణ. కొన్ని రాష్ట్రాలలో ఉపాధ్యాయుల వేతనాలు బోర్డువారు శిఫార్సు చేసినదాని కన్న తక్కువగా ఉన్న విషయం గమనించి శిఫార్సుల ప్రకారం ఆ రాష్ట్రాలలో జీతాలు పెంచడానికి కేంద్రం నుంచి ఎంత ప్రత్యేక సహాయం ఇవ్వవలసి ఉంటుందో కేంద్ర ప్రభుత్వాన్ని చూడ

క్రీడారంగం

ఆలిండియా హార్డ్‌కోర్ట్ టెన్నిస్ పోటీలు

సింహళీయుల విజయం

చెన్నపట్నం, జనవరి 17: ఆలిండియా హార్డ్‌కోర్టు టెన్నిస్ ఛాంపియన్‌షిప్ పోటీలలో నిన్న 5 మాచ్‌లు జరిగాయి.

ఎగ్మూరులోని కార్పొరేషన్ స్టేడియంలో బి. ఆర్. కపనీపతికి, బి. ప్రసాద్‌రావుకి జరిగిన సింగల్స్‌లో కపనీపతి వరుసగా రెండుసెట్లు (6-4; 6-4) గెలిచి రెండవ అతనిని ఓడించాడు.

ఎఫ్. జి. దల్వతాడోకి, ఎం. వి. జి. అప్పారావుకి జరిగిన సింగిల్స్‌లో దల్వతాడో రెండుసెట్లు (2-6; 10-8; 6-0) గెలిచి అప్పారావును ఓడించాడు.

ఎం. సి. సి. లో జరిగిన సింగిల్స్‌లో సి. ఐ గణశేఖర్ రెండుసెట్లు (4-6; 6-1; 6-0) గెలిచి బి. వి. రెడ్డిని ఓడించాడు. డబుల్స్‌లో ఎఫ్. జె. డి. శరమ్ గణశేఖర్ బి. వి. రెడ్డి, ఎం. వి. బాబాలను (4-6; 6-1; 6-0)తో ఓడించారు. మిక్స్‌డ్ డబుల్స్‌లో మిస్. ఎస్. రాబర్ట్స్ ఎఫ్. జె. డి. శరమ్ మిసెస్ మహదేవన్, సి. శ్రీనివాసన్‌లను (6-0; 6-2) లతో ఓడించారు.

ఈ పోటీలలో గెల్చినవారిలో కపనీపతి తప్ప మిగతా అందరూ సింహళీయులే.

ఎగ్మూరులో మరి రెండు మిక్స్‌డ్ డబుల్స్ మాచ్‌లు జరుగవలసివుండెనుగాని స్థానిక ఆటగాళ్ళు రాకపోవడం సింహళీయులు సెగ్గినట్లు ప్రకటితమయ్యెను.

ఈ ఆటలన్నిటిలో దల్వతాడో అప్పారావులనే ప్రేక్షకులను ఆకర్షించింది దల్వతాడో మొదటిసెట్టు ఓడిపోవడంతర్వాత నిలదొక్కుకొని జాగ్రత్తగా ఆడెను. అప్పారావులో స్థిమితము కనిపించలేదు. నిపుణతిచూపే లైన్‌బంతులు మాత్రము వేసెను.

కపనీపతితో ఆడి ఓడిపోయిన ప్రసాదరావు మంచి నేర్పుచే చూపెనుగాని, ప్రతికక్షి బౌద్ధత్వమునకు ఆగలేకపోయెను.

ఈ పోటీలలో పాల్గొనుటకు వస్తారనుకొన్నవారిలో దలీప్‌బోను, నరేంద్రనాథ్, మిసెస్, సింగ్, మిస్ ఖన్నా, మిటక్, పల్లాడా, బ్రానోవిక్, మిసెస్. ఆడమ్సన్ రారని తెలిసింది.

తొలిరోజు ఫలితాలు

చెన్నపట్నం, జనవరి 16: అఖిల భారత హార్డ్‌కోర్టు టెన్నిసు ఛాంపియన్‌షిప్ పందెములు నిన్న సాయంత్రం ఎగ్మూరు స్టేడియంలో ప్రారంభమయ్యెను. నిన్నటి పోటీల ఫలితములు నిర్ణయమైనవి పి. యస్ శేషాద్రి వరుసగ రెండు సెట్లలో వి. మాధవన్‌నాయరును ఓడించెను (7-5; 6-1) యల్. పి. అర్నెను (సింహళం) యస్. రాజన్‌ను ఓడించెను. 6-4; 6-2. యఫ్. జే. డి. సరాం సులువుగా జి. సిద్దగాజ్‌ను గెలిచెను. 6-2; 6-3.

స్త్రీల సింగిల్సులో మిస్ డి. ఫాన్సెకా మిస్ కృష్ణమ్మను 6-2; 6-2 తో ఓడించగల్గెను.

మిస్ సి. ఫాన్సెకా (డబ్లూ. ఓ.) మిస్ శారదా అంబికా.

పందెములు గడువులోగా ముగించుటకు కొన్ని పోటీలు యం. సి. సి. క్లబ్బు ఆవరణలో సయితం యీదినంనుండి జరుగుచున్నవి.

మూన్ డస్టుకు గిండీకప్

చెన్నపట్నం, జనవరి 16: మదరాసు గుఱ్ఱపుపందెములలో నిన్న జనవరి 4 వ సమావేశమున జరిగిన 7 పోటీలలో అయిదింటియందు చాలా తక్కువ గుఱ్ఱాలు పాల్గొన్నవి. అందువల్ల పందెముల అభిమానులకు అంతగా లాభము చేకూరలేదు.

అన్నిటిలో (బి) తరగతి గుఱ్ఱాలకు జరిగిన 1 మైలు పందెము ఆకర్షణీయముగా నుండెను. ఇందులో మొత్తం మీద 12 గుఱ్ఱములు పోటీ చేసినవి. మూన్ డస్టు (మిల్‌సింగ్) తలపని తలంపుగా ఈ పోటీ గెలిచి గిండీ కప్ బడయగల్గెను. తతిమ పందెములను అభిమానులు సామాన్యముగా ప్రోత్సహించిరి.

ట్రిబిల్ టోటోలో 13 టిక్కెట్లకు చెరి రూ 2881 డబిల్ టోట్‌లో 175 టిక్కెట్లకు చెరి రూ 105 లభించెను.

రాయలసీమ టెన్నిసు పోటీ పందెములు

ప్రొద్దుటూరు, జనవరి 13: రాయలసీమ టెన్నిసు పోటీపందెములు మొన్న సాయంకాలంతో సమాప్తమైనవి. వంకటగిరి వాస్తవ్యుడు జి. వంకటాచలంగారు సింగిల్సు పైనల్సులో గెలిచారు డబుల్సులో వంకటగిరి వాస్తవ్యులు జి వంకటాచలం, సుబ్రహ్మణ్యంగారు గెలిచారు. బళ్ళారి వాస్తవ్యులు శ్రీ గోజీ, వంకట్రామయ్యగార్లు సెమిఫైనల్సు వరకూ నిలిచిరి.

ఎం. వంకటప్పగారు గెలిచిన వారికి బహుమతులు సంగారు. అనంతపురం వాస్తవ్యుడు ప్రభాకర్‌గారు ఆటను చక్కగా ప్రదర్శించినందుకు ప్రత్యేక బహుమానం ఇవ్వబడింది 65 వ ఏట నిదానంగా చమత్కారమైన ఆటను ప్రదర్శించి నందుకు సి. ఎస్. నరసింహాచార్యులగారికి ఒక ప్రత్యేక బహుమానము ఇవ్వబడింది.

గుంటూరు నేతాజీ సమితి ఆటల పోటీలు

గుంటూరు, జనవరి 16: స్థానిక నేతాజీ సేవాసమితి ఆధ్వర్యాన జనవరి 11 వ తేదీ నుండి 15 వ తేదీవరకు జరిగిన ఆటల పోటీలు నిన్న సాయంత్రం సమాప్తమయినవి. కుస్తీ, చెడుగుడు, హాకీ, వాలీబాల్ పోటీలు జరిగెను.

బాలప్రాంతములనుండి ఆటగాండ్రు వచ్చి పోటీలలో పాల్గొనిరి. కుస్తీకి 62 మంది పహిల్వానులు, 11 హాకీ టీములు, 32 చెడుగుడు టీములు వచ్చెను.

పోటీల అనంతరం నిన్న సాయంత్రము జరిగినబహిరంగసభకు గుంటూరు రెవిన్యూ డివిజన్ ఆఫీసరు డి రామచంద్రనాయుడుగారు అధ్యక్షతవహించి గెలిచినవారికి బహుమతులు పంచిపెట్టిరి.

శ్రీహరిగారు, పందెములలో పాల్గొన్నవారిలో స్పోర్ట్స్‌మెన్ స్పిరిటుతక్కువగా కన్పిస్తున్నదనియు, దానిని అలవరచుకోవలెననియు ఉద్బోధించిరి. ప్రతియువకుడు వ్యాయామము బాగాచేసి శరీర దార్ఢ్యమును కలిగియుండవలెననియు దేశబలము అంటే దేశములోని యువకుల బలమేననియు యువకులంతా ఉత్సాహముతో పోటీలలో పాల్గొనవలెననియు నుడివిరి. కార్యదర్శి బి నారాయణసింగుగారు నివేదికను సమర్పించినమీదట ఈ క్రిందివారికి బహుమతులు యివ్వడమయ్యెను.

కుస్తీ: మొదటిసెట్టు: విన్నర్ ఎన్. శాంతారావు (సెల్లూరు), రన్నర్ అప్ షేక్ ఇబ్రహీం (చాగలమర్రి). రెండవ సెట్టు: విన్నర్: అబ్దుల్ రహీమ్ (చాగలమర్రి), రన్నర్ అప్: కన్నంబాబు (గుంటూరు). మూడవసెట్టు: విన్నర్: పాకశాలీ (ప్రొద్దుటూరు). రన్నర్ అప్: షేక్ జానీ (తెనాలి). 4-వ సెట్టు: విన్నర్: నిశేంకర వెంకటేశ్వరు (ఏటుకూరు), రన్నర్: ఏ హనుమంతరావు (గుంటూరు), ఛాంపియన్ మహబూబ్ హుసేన్‌సాహెబ్ (ప్రొద్దుటూరు), స్పెషల్ మెడలు సన్నబాబు (గుంటూరు).

హాకీ: నిన్నగు భారత్ మాతా స్పోర్ట్స్ క్లబ్ (మద్రాసు), రన్నర్ అప్ కర్నూల్ కంబైండు బి టీమ్ (కర్నూలు), ఛాంపియన్ జి. లక్ష్మయ్య లెఫ్ట్ అవుట్.

చెడుగుడు విన్నరు హనుమాన్ ఎ టీము (గుంటూరు), రన్నరు సూరుతీ టీము (కొరిటెపాడు), ఛాంపియన్ యస్. యస్. కృష్ణమూర్తి.

వాలీబాల్: విన్నరు బాపిరాజు మెమోరియల్ బి టీము (గుంటూరు), రన్నరు ఆంధ్ర ఎ మెయ్యార్ ఎథెల్ టెక్సు (గుంటూరు), ఛాంపియన్ పి. ఆదినిష్ణు. స్పెషల్ కప్పు; టి. వెంకటేశ్వరు, స్పెషల్ మెడలు యం. వెంకటేశ్వరు.

కుస్తీ మొదటిసెట్టులో గెలుపొందినవారికి కాంతారావుగారికి రోలింగు వెండి గదను, ప్రత్యేకముగా ఒక వెండి గదను బహూకరించిరి. కుస్తీలో గెలుపొందినవారికి వెండి గదలును, రన్నరు అప్‌లుగా వచ్చినవారికి వెండి కప్పులును బహూకరించిరి. గెలిచిన ఆటగాండ్లకు వెండి కప్పులు బహూకరించిరి.

సమితి అధ్యక్షుడు కన్నాకృష్ణయ్యగారి మరణమునకు సంతాపము తెలుపుతూ తీర్మానించుటతో కార్యక్రమము ముగిసెను. (స్వ. వి.)

విదేశీయ టెన్నిస్ యోధుల రాక

అఖిల భారత "హార్డ్‌కోర్టు" టెన్నిసు పందెములో పోటీచేయు యీ క్రింది విదేశీయ టెన్నిసు యోధులు ఢిల్లీనుండి విమానంలో నిన్న చెన్నపురికి విచ్చేసిరి.

ఆంపన్, కార్నోనా, డెరో (ఫిలిప్పీన్సు) సెర్మిక్ (జెకోస్లావాకియా) స్పిచాలా (పోలెండు) ఓర్జె, పెయిన్ మిస్ హోయింగ్, మిస్ జెట్టే హిల్టన్, మిస్ టకే మిస్ కుర్టియర్ (బ్రిటన్) మిస్ మోరన్, మిసెస్ పాట్రిషియా టాడ్ (అమెరికా) ఆడ్రెసిలాంబేమి (ఫ్రాన్సు) జేన్ వాండర్ డైన్ (బెల్జియం.)

ఈ యోధులతో అఖిలభారత టెన్నిసు సంఘ విదేశీయ కార్యదర్శి శ్రీ చిన్నదురైగారు కూడా విచ్చేసిరి.

పందెము కమిటీ తరపున శ్రీ యం. రామారావుగారు తదితరులు విమానాశ్రయంలో యోధులకు స్వాగత మొసగిరి.

రామమూర్తి & యాత్రీకుల స్పెషల్ పార్టీ

తిరుపతి, రామేశ్వరం, కన్యాకుమారి వగైరా దక్షిణదేశ యాత్ర

35 క్షేత్రములు 38 రోజులు

మహాశివరాత్రికి రామేశ్వరములో బ్రహ్మోత్సవములు చూపెచ్చునా.

4-2-50 తేది రాత్రి రాజమండ్రినుంచి రైలు బోగి బయలుదేరును. 3-వ క్లాసు రైలు టికెట్టు, భోజనం, తిరువన తపురం నుంచి కన్యాకుమారి క్ష